ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 59 పేజీలు : 10+4 వెల : 6.50

ఫిలిప్పీన్స్ నౌకలో అగ్ని ప్రమాదం, 31 మంది మృతి

రాహుల్ గాంధీపై దావా వేస్తా: లలిత్ మోడీ

5లో



గురువారం భద్రాచలంలో కన్నుల పండువగా జరిగిన సీతారాముల కళ్యాణోత్సవం దృశ్యం

## కన్నుల పండువగా భద్రాద్రి సీతారాముల కల్యాణం

ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్

తండోపతండాలుగా హాజరైన భక్తులు

3లో

నేటి పుష్కర పట్టాభిషేకానికి హాజరు కానున్న గవర్నర్ తమిళిసై



గురువారం హైదరాబాద్‌లో ఘనంగా సాగిన శ్రీరామ శోభయాత్ర

ఆలయంలో 'నవమి' విషాదం

## కూలిన మెట్లబావి పైకప్పు

10 మంది మహిళలు సహా 14మంది మృతి

పలువురికి తీవ్రగాయాలు

ఇండోర్‌లో దుర్ఘటన



ఇండోర్‌లో కూలిన మెట్ల బావి నుంచి క్షతగాత్రులను తరలిస్తున్న సహాయక సిబ్బంది

**ఇండోర్, మార్చి 30:** మధ్యప్రదేశ్‌లో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. ఇండోర్‌లోని ఓ ఆలయంలో మెట్లబావి పైకప్పు కూలి అందులోకి భక్తులు పడిపోయారు. ఈ ఘటనలో 14మంది మృతి చెందారు. మృతుల్లో 10మంది మహిళలున్నారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

≫2

## జెపి నడ్డా పర్యటన రద్దు

ఢిల్లీ నుంచి వర్చువల్‌గా బిజెపి కార్యాలయం నేడు ప్రారంభం



**హైదరాబాద్, మార్చి 30ప్రభాతవార్త:** బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా పర్యటనలో మార్పు చోటు చేసుకుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీ నుంచి నేరుగా వర్చువల్ ద్వారా సంగారెడ్డి కార్యాలయం ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి

≫2

# భారీగా కరెంటు వాడకం



రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి 15,497 మె.వా డిమాండ్

విద్యుత్ వినియోగంలో దక్షిణాదిన తెలంగాణ రెండో స్థానం

సాగు, పారిశ్రామిక అవసరాలు పెరగడమే ప్రధాన కారణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి30:** తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. రాష్ట్ర చరిత్రలో మరోమారు గురువారం రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరిగినట్లుగా విద్యుత్ శాఖ ప్రకటించింది. ఉదయం 11.01 గంటలకు 15,497 మెగావాట్ల మేర అత్యధిక పీక్ డిమాండ్ నమోదైందని వెల్లడించారు. ఇదే రాష్ట్ర చరిత్రలో అత్యధిక వినియోగంగా విద్యుత్ శాఖ తెలిపింది. మార్చ్ నెల ప్రారంభం నుంచే 13 వేల నుండి 15 వేల మెగావాట్ల వరకూ ఒకరోజు ఎక్కువ, మరో రోజు తక్కువగా విద్యుత్ వినియోగం రికార్డవుతోంది. అయితే విద్యుత్ వినియోగంలో దక్షిణాదిన తెలంగాణ రెండోవ స్థానంలో ఉంది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడం, పారిశ్రామిక అవసరాలు పెరగడం, వేసవి కాలం కావడంతో ఇళ్లలో కూడా కరెంటన వినియోగం భారీగా పెరుగుతోంది. మొత్తం వినియోగంలో వ్యవసాయ రంగానికి 37శాతం వాడుతుండగా, మిగిలిన కరెంట్‌ను పారిశ్రామిక ఇంకా తగ్గిన రంగాలకు వినియోగిస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారవర్గాల లెక్కల ప్రకారం రాష్ట్రంలో పది రోజులుగా విద్యుత్ వినియోగాన్ని పరిశీలిస్తే ఈ నెల 21వ తేదీన 12,204 మెగావాట్లు, 22న 13,539 మెగావాట్లు, 23న 13,465 మెగావాట్లు, 24న 14,165 మెగావాట్లు, 25న 14,192 మెగావాట్లు, 26న 13,748 మెగావాట్లు, 27న 13,938 మెగావాట్లు, 28న 14,694 మెగావాట్లు, 29వ తేదీన 15,017 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరిగినట్లు పేర్కొంది. గత ఏడాది మార్చి నెలలో14,160 మెగావాట్ల మేర అత్యధిక విద్యుత్ వినియోగం జరగ్గా ఈసారి డిసెంబర్ నెలాఖరులోనే దాన్ని అధికమించింది. రాష్ట్రంలో పారిశ్రామిక, గృహ అవసరాలు నిమిత్తం భారీగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. మొత్తం విద్యుత్‌లో వినియోగంలో వ్యవసాయ రంగానికి 32 నుండి 35 శాతం ఉంటోంది.

మొత్తం విద్యుత్ వినియోగంలో దక్షిణ భారతదేశంలో తమిళనాడు మొదటి స్థానంలో ఉంటే... రెండోవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మార్చ్ 13న 14,138 మెగావాట్లు కాగా, మార్చ్ 14వ తేదీన 15,062 మెగావాట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధిక విద్యుత్ డిమాండ్ 15,497 మెగావాట్లు రికార్డు స్థాయిలోనమోదు కావడం ఈ నెలలో ఇది రెండోసారి. గత సంవత్సరం

≫2

## 8న ప్రధాని రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వేస్ శుభవార్త తెలిపింది. తిరుపతికి వెళ్లే వేలాది మంది భక్తుల అవసరాలను తీర్చడానికి... సికింద్రాబాద్ టు తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. దీనికోసం ప్రధానిమోడీ ఏప్రిల్ 8న సికింద్రాబాద్ రానున్నారు. అంతేకాకుండా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అధునీకరణ పనులను వచ్చే ఏప్రిల్ 8న ప్రారంభించనున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. ఈ పనులను శంకుస్థాపన చేసేందుకు ప్రధాని మోడీ రానున్నట్లు వెల్లడించారు. ఈ పనులకు ప్రధాని మోడీజెండా ఊపి ప్రారంభించను న్నారు. దీని కోసం ఏర్పాట్లు చేస్తున్నామని రైల్వే అధికారులు వివరించారు.



దగ్ధమవుతున్న ఆర్‌టిసి బస్సు

## బస్సు ఢీ: ఒకరు మృతి

అగ్నికి ఆహుతైన బస్సు

ప్రయాణీకులు సురక్షితం

సూర్యాపేట జిల్లాలో దుర్ఘటన

**మునగాల, మార్చి 30 ప్రభాతవార్త:** బస్సు ద్విచక్రవాహాన్ని ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందడతో పాటు ఒక్కసారిగా బస్సులో మంటలు వ్యాపించగా ప్రయాణీకులు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడిన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని

≫2

## ముంబయిలో రాజాసింగ్‌పై కేసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ముంబాయిలో కేసు నమోదైంది. విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు ఈకేసునమోదైంది. జనవరి 29న ముంబాయిలోని ముంబై

≫2

# కేంద్రం 'పెట్రో' దోపిడి



ధరలు విపరీతంగా పెంచి సామాన్యులను దోచుకుంటున్న మోడీ సర్కార్

దేశ ప్రజలకు వెంటనే క్షమపణ చెప్పాలి

కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కెటిఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని మంత్రి కె.తారకరామారావు మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను అమాంతం పెంచేసి బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలను నిలువునా దోచుకుంటుందన్నారు. ఈ దోపిడి అంతర్జాతీయ ముడిచమురు ధరలను బూచిగా చూపించి కేంద్రం ఇంతకాలం చెప్పిన మాటలన్ని కల్లబొల్లి కబుర్లేలని తేలిపోయిందన్నారు. 2013లో ఒక బ్యారెల్ ముడి చమురు ధర 110 డాలర్లు ఉన్ననప్పుడు దేశంలో లీటర్ పెట్రోలు కేవలం రూ.76 రూపాయలు, కానీ నేడు బ్యారెల్ ముడిచమురు రేటు దాదాపు సగం పడిపోయినా అంటే 66 డాలర్లకు తగ్గినా, ప్రభుత్వం పెట్రోల్ ధర లీటరు రూ.110 రూపాయలు ఉండటం ఇందుకు నిదర్శనం అన్నారు. అందుకే దేశంలో పెట్రోలు ధర పెంపునకు కారణం ముడిచమురు కాదనీ, మోడి నిర్ణయించిన చమురు ధరలేనని మనం గతంలో చెప్పిన మాటలు అక్షర సత్యమని మరోసారి రుజువైందన్నారు. కేవలం ముడిచమురును ఒక బూచిగా చూపించి తన కార్పోరేట్ మిత్రుల ఖజానాను లాభాలతో నింపేందుకు మోడి ప్రభుత్వం అంతర్జాతీయ ముడి చమురును ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా దేశంలో పెట్రోలు ధరను అమాంతం పెంచుకుంటూ పోతుందన్నారు. పెట్రోల్, డీజిల్ దరలను విపరీతంగా పెంచడం వల్ల దేశంలోని పేద, సామాన్య మద్యతరగతి ప్రజానీకం ధరల భారంతో తీవ్రంగా ఇబ్బంది పడుతుందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు దాదాపు 45 శాతం పెట్రో ధరల పెంపు వల్ల సరుకు రావాణా భారమై, సామాన్యుడు కొనుగోలు ప్రతి సరుకు ధర భారీగా పెరిగింది. నిత్యావసర వస్తువులు, కూరగాయాల నుంచి మొదలుకుని పప్పు, ఉప్పు వప్పు వరకు అన్ని రకాల ప్రాథమిక అవసరాల ధరలు అకాశాన్ని ఉంటాయి. భారీగా పెరిగిన డీజిల్ ధర వలన ప్రజా రవాణా వ్యవస్థ సంక్షోభం అచున చేరుతుందన్నారు. దీంతో అన్ని రాష్ట్రాల్లో ప్రజా రవాణా చార్జీలను పెంచాల్సిన అనివార్య పరిస్థితి కేంద్ర ప్రభుత్వం సృష్టించిందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల గత 45 సంవత్సరాలలో ఎప్పుడు లేనంత ద్రవ్యోల్బనం దేశాన్ని పట్టి పీడిస్తుందన్నారు. ఇన్నాళ్లు అంతర్జాతీయ ముడి చమురు ధరల ప్రస్తావన, ఉక్రెయిన్, రష్యా యుద్ధం పేరు చెప్పి చెప్పి దేశ ప్రజలలను మభ్యపెట్టే ప్రయత్నాన్ని మోడి ప్రభుత్వం చేసిందన్నారు. కానీ ఒకవైపు రష్యా నుంచి అత్యంత తక్కువ ధరకు చమురు దేవానికి భారీగా దిగుమతి చేసుకుంటున్నామని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వ చెబుతున్న 35వేల కోట్ల రూపాయల ముడిచమురు పొదుపు ప్రయోజనమంతా కేవలం ఒకటి రెండుఆయిల్ కంపెనీలకే దక్కిందని వాస్తవం

≫2



గురువారం న్యూఢిల్లీలో పార్లమెంటు కొత్త భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## అదిగో! కొత్త పార్లమెంటు

నూతన భవన నిర్మాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని నరేంద్రమోడీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తుదిదశలో ఉన్న నిర్మాణ పనుల్ని పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నడక మార్గాల్లో కలియతిరుగుతూ భవనంలోని సెంట్రల్ హాల్‌లో టేబుళ్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న కార్మికులు, పర్యవేక్షిస్తున్న అధికారులతో చర్చించారు. దాదాపు గంటసేపు అక్కడే గడిపినట్లు తెలుస్తోంది. ప్రధాని వెంట లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కూడా అక్కడికి వెళ్లారు. గతేడాది నవంబర్‌నాటికే పూర్తి చేయాలని భావించినప్పటికీ కొవిడ్ కారణంగా ఆలస్యమైంది. అత్యాధునిక వసతులతో రూపొందుతున్న పార్లమెంట్ నూతన భవనాన్ని త్వరలోనే ప్రారంభించే అవకాశముంది. 2020 డిసెంబర్‌లో దీనికి శంకుస్థాపన చేశారు. దాదాపు 13 ఎకరాల విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేపట్టారు. డిజిటల్ హంగులతో కానిస్టిట్యూషన్ హాల్, ఎంపీల లాంజ్, లైబ్రరీ, కమిటీ రూమ్‌లు, డైనింగ్ హాళ్లునిర్మిస్తున్నారు. విశాలమైన పార్కింగ్‌తో నిర్మాణాలను పూర్తి చేయనున్నారు.

## మే 2న ఇంటర్ ఫలితాలు!

నేటి నుంచి మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం

4 విడతల్లో పూర్తి.. ఏప్రిల్ 20తో ముగియనున్న ప్రక్రియ

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 28 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను మే 2న విడుదల చేయనున్నారు. ఏప్రిల్ 20 వరకు మూల్యాంకనంను పూర్తి చేసి.. ఆ తరువాత వారం, 10 రోజుల్లో ఫలితాల విడుదలకు సంబంధించిన డీకోడింగ్, అప్‌లోడింగ్, క్రాస్ చెకింగ్ పనులను పూర్తి చేసుకొని మే 2న ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. ఇంటర్ వార్షిక పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1473 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 614 ప్రభుత్వ జూనియర్ కాలేజీలుండగా.. 859 ప్రైవేటు కాలేజీలున్నాయి. పరీక్షలకు9,47,699మంది పరీక్షఫీజును చెల్లించారు. వారిలో 4,82,677మంది మొదటి సంవత్సరం విద్యార్థులు.. 4,65,022మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు. పరీక్షలు రాష్ట్రంలో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలకు 95 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని ఇంటర్ బోర్డు అధికారులు ఈనెల 24 నుంచే ప్రారంభించారు. సబ్జెక్టులు.. మిగిలిన లాంగ్వేజెస్‌కు సంబంధించి నేటి(శుక్రవారం మార్చి 31) నుంచి మొదటి విడత మూల్యాకంనం ప్రక్రియను ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనంను కొనసాగించనున్నారు. నేటి(శుక్రవారం)నుంచి మొదటి స్పెల్ మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఏప్రిల్ 4నుంచి సెకండ్ స్పెల్, ఏప్రిల్ 6నుంచి థర్డ్‌స్పెల్, ఏప్రిల్ 9 నుంచి 4వ స్పెల్‌ను ప్రారంభించనున్నారు. మొత్తం 4 స్పెల్స్‌లో మూల్యాంకనం కొనసాగనుంది. ఏప్రిల్ 20తో మొత్తం మూల్యాంకనంప్రక్రియ ముగించేలా చూడాలని ఇంటర్ బోర్డు అధికారులు భావిస్తున్నారు.

≫2



## రేపటి నుంచి టోల్ బాదుడు

జాతీయ రహదారులపై 5 % పెరిగిన చార్జీలు

ఒఆర్ఆర్‌పై కూడా భారీగా పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి 30:** రేపటి (ఏప్రిల్ 1) నుంచి జాతీయ రహదారులపై టోల్ టాక్స్‌లు(చార్జీలు) పెరుగనున్నాయి. ఈ మేరకు జాతీయ రహదారుల అథారిటీ రంగం సిద్ధం చేసింది. సగటున 5 శాతం వరకు టోల్‌టాక్స్‌లు పెరుగనున్నాయి. టోకు ధరల సూచీ(డబ్ల్యూపీఏ),స్థూల జాతీయ ఉత్పత్తి(జిడిపి) గణాంకాల ఆధారంగా ఏటా ఏప్రిల్ 1న టోల్ చార్జీలను కేంద్ర రవాణా,జాతీయ రహదారులమంత్రిత్వశాఖ పెంచుతోంది. ఈ మేరకు హైవేలపై ఉన్న టోల్‌గేట్లతో పాటు ఓఆర్ఆర్‌పై కూడా ఈ టోల్ చార్జీలు పెరగనున్నాయి. ఇప్పటికే పెట్రోల్,డీజల్ ధరలతో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. తాజాగా టోల్ చార్జీలను పెంచడంతో కూరగాయలు,నిత్యవసరాల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం జాతీయ రహదారులపై ప్రతి కిలోమీటర్‌కు రూ.2.19గా ఉండగా తాజాగా పెంపుతో అది 3 రూపాయలకు పెరుగుతుంది. తెలంగాణలో జాతీయ రహదారులపై 32 టోల్‌గేట్లు ఉన్నాయి. వాటి ద్వారా రూ.1800 కోట్లకు పైగా టోల్‌ట్యాక్స్ వసూలు అవుతుంది. 9 ఏళ్లలో కేంద్రం టోల్ చార్జీలను 300 శాతం పెంచగా, ఏటా 5 నుంచి 10శాతం వరకు కేంద్రం టోల్ టాక్స్‌లను పెంచుతోంది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఏటేటా పెరుగుతున్నాయి. జాతీయ రహదారులపై తిరిగే అన్ని రకాల వాహనాల(బైక్ మినహా) టారిఫ్ ధరలను రూ.10 నుంచి రూ.60ల వరకు ఎన్‌హెచ్ఏఐ పెంచింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ 65 మీదుగా హైదరాబాద్ టు విజయవాడ వెళ్లి రావడానికి వాహనదారులు భారీ మొత్తంలో టోల్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ హైవేపై రూ.465 చెల్లిస్తున్నారు. అయితే, ఏప్రిల్ 1వ తేదీ నుంచి రూ.490 చెల్లించాల్సి ఉంటుంది. అంటే, ఈ లెక్కన రూ.25 టోల్ చార్జీని అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రూట్‌లో పంతంగి,కొర్లపహాడ్,చిల్లకల్లు వద్దటోల్‌ప్లాజాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ హైవేపై ఒకవైపు ప్రయాణానికి రూ.310 చెల్లిస్తుండగా, ఇకపై రూ.325లు చెల్లించాలి. మినీ

≫2

# మళ్లీ అధికంగా పెరుగుతున్న కరోనా

## దేశంలో ఒక్కరోజులోనే 3016 కేసులు నమోదు

**న్యూఢిల్లీ, మార్చి 30:** దేశంలో పెరుగుతున్న కరోనా కొత్తకేసులు ఆందోళనను పెంచుతున్నాయి. గడచిన వారం రోజులుగా వెయ్యికి పైబడి కొత్తకేసులు నమోదవుతుండటంతో ఆరోగ్యశాఖ మళ్లీ కొవిడ్‌ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని మార్గదర్శకాలు జారీచేసింది. దేశరాజధాని ఢిల్లీలోనే పాజిటివిటీరేటు 10శాతానికి పెరిగింది. ఇక కొత్తకేసులపరంగాచూస్తే గడచిన 24 గంటల్లో భారత్‌లో 3016 కొత్తకేసులునమోదు అయ్యాయి. గడచిన ఆరునెలల్లో ఇవే అత్యధిక కేసులుగా తెలుస్తోంది. ముందురరోజు 2151 కేసులునమోదుకాగా రానురాను కొత్తకేసులు పెరిగిపోతున్నాయి. కేసులు పెరుగుతుండటంతో దేశంలోక్రియాశీలకేసులు కూడా 13,509కి పెరిగినట్లు తేలింది. గత ఏడాది అక్టోబరు రెండోతేదీ 3375 కేసులు నమోదయ్యాయి. తిరిగి మళ్లీ గురువారం మాత్రమే ఆ సంఖ్యలోకేసులు నమోదయ్యాయి. దేశంలో కరోనా మృతులు 14 మందివరకూ ఉన్నారు. ముగ్గురు మహారాష్ట్రలోను, ఇద్దరుఢిల్లీలోను, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకరు చొప్పున చనిపోయారు. మరో ఎనిమిది కేసులు కేరళలో ఉన్నాయి. రోజువారి పాజిటీవిటీరేటు కూడాపెరుగుతోంది. 2.73శాతంగా ఉంది. అదే వారం ప్రాతిపదికన చూస్తే 1.71శాతంగా ఉందని ఆరోగ్య శాఖ బులిటెన్‌లో పొందుపరిచింది. కాగా ప్రస్తుతం దేశం మొత్తంగా కరోనా కేసులు 4.47 కోట్లకుపెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.03శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.78శాతంగా ఉంది. కరోనా నుంచి 4,41,68,321 మంది రికవరీ అయ్యారు. కరోనా మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటివరకూ దేశంలో 220.65 కోట్ల డోసుల కరోనాటీకాలు వేసినట్లు సార్వత్రిక వ్యాక్సిన్ కార్యాచరణలోభాగంగా లక్ష్యాలు అధిగమించినట్లు ఆరోగ్యశాఖ నివేదికలు వెలువరించింది. దేశరాజధాని న్యూఢిల్లీలో కరోనా పాజిటివిటీరేటు 10శాతానికిపెరిగింది. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ వెల్లడించారు. ఇన్‌ఫ్లుయేంజా,లేదా ఫ్లూతరహా లక్షణాలున్న కేసులు పెరుగుతున్నాయని, వీరంతా కూడా మాస్కులుధరించి బయటికి రావాలని ఆయన అన్నారు.అలాగే దేశ ఆర్థికరాజధాని ముంబయి పరిసరాల్లోనేకాకుండా మహారాష్ట్ర మొత్తంగా కూడా కేసులుపెరుగుతున్నాయి. రోజువారి కొత్తకేసులు 63శాతంపెరిగి 694 కొత్తకేసులు గడచిన 24 గంటల్లో నమోదయినట్లుప్రకటించింది.

రాష్ట్రంలో ఇపుడు 3016 క్రియాశీలకేసులు ఉన్నాయని వెల్లడించింది. గత ఏడాది అక్టోబరునెలతర్వాత మళ్లీ తాజాగా కొత్తకేసులునమోదయ్యాయి. నాలుగు వారాలక్రితం రాష్ట్ర పాజిటీవిటీరేటు 1.05శాతంగా ఉంది. మార్చి 22నుంచి 28 మధ్యలో 6.15శాతానికిపెరిగిందని రాష్ట్రంప్రకటించింది. ప్రతి వంద కేసుల పరీక్షల్లోను పాజిటీవిటీ రేటు పెరుగుతూ వస్తోంది.ముంబయి, పూణె, థాణె, రాయ్‌గడ్, నాశిక్, సంగ్లి ప్రాంతాల్లోనే కేసులు ఎక్కువగాపెరుగుతున్నాయి.



గురువారం భద్రాచలంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న చినజీయర్‌స్వామి



శ్రీరామనవమి సందర్భంగా గురువారం అయోధ్యలో పోటెత్తిన భక్తజనం

# రేపటి నుంచి టోల్ బాదుడు

≫ బస్సులు,లైట్ మోటార్ వాణిజ్య,సరకు రవాణా వాహనాలు,భారీ,అతి భారీ వాహనాలపై ప్రస్తుతం వసూలు చేస్తున్న మొత్తానికి అదనంగా 5శాతం కట్టాలి. తెలంగాణలో హైదరాబాద్ నుంచి విజయవాడ,బెంగుళూరు,డిండి, యాదాద్రి,వరంగల్, భూపాలపట్నం,నాగ్‌పూర్,పుణె తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు జాతీయ రహదారులు ఉన్నాయి. తెలంగాణ మీదుగా ఇతర రాష్ట్రాలకు పది జాతీయ రహదారులు ఉన్నాయి. ఆయా రహదారులపై తెలంగాణ పరిధిలో 32 టోల్‌ప్లాజాలు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-విజయవాడ,హైదరాబాద్- బెంగుళూరు,హైదరాబద్-వరంగల్ మార్గాల్లో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది.

**ఓఆర్ఆర్‌పై కొత్త టోల్ చార్జీల అమలు**

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 29 టోల్‌ప్లాజా చార్జీలను పెంచింది. జాతీయ రహదారుల రుసుము(రేట్లు,వసూళ్ల నిర్ణయం) రూల్స్,2008 ప్రకారం,ఫీజు రేట్లు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. గ్రేటర్ చుట్టూ ఉన్న ఔటరన రింగ్ రోడ్డుపై టోల్ చార్జీలు ఏప్రిల్ 1 నుంచి 31,2024 వరకు అమల్లో ఉండేలా ధరలను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అధికారులు నిర్ణయించారు. నేషనల్ హైవే అథారిటీ ఆప్ ఇండియా ప్రతియేటా పెంచే టోల్ చార్జీల నిబంధనల మేరకు ఓఆర్ఆర్‌పై కొత్త టోల్ చార్జీలను అమలు చేయనున్నారు. నగరం చుట్టూ 158 కి.మీ. పొడవునా ఉన్న ఓఆర్ఆర్‌పై 19 చోట్ల ఇంటర్ ఛేంజ్‌లు ఉన్నాయి. కొత్తగా మరో మూడు ఇంటర్ ఛేంజ్‌లను నిర్మిస్తున్నారు.

**టోల్ టాక్స్ రేట్ల పెంపుదల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి: ప్రశాంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ**

ఏప్రిల్ 1వ తేదీ నుంచి జాతీయ రహదారులపై టోల్ టాక్స్ రేట్ల పెంపుదల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కేంద్ర రోడ్డు,రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి బహిరంగ లేఖ రాశారు. ఇప్పటికే వసూలు చేస్తున్న టోల్‌టాక్స్ తెలంగాణ ప్రజలకు పెనుభారంగా మారిందని తెలిపారు. మళ్లీ చార్జీలు పెంచితే మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు' అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిధిలోని 32 టోల్‌గేట్ల వద్ద కేంద్రం ప్రభుత్వం టోల్ టాక్స్ వసూలును పెంచుతున్నట్లు తెలిసిందని మంత్రి ప్రశాంత్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. 2014లో తెలంగాణ నుంచి రూ.600 కోట్ల టోల్‌టాక్స్‌ను కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిందని తెలిపారు. ప్రతి ఏడాది ఈ చార్జీలను పెంచుకుంటూ పోవడం వల్ల... 2023 నాటికి రూ.1824 కోట్లకు చేరుకుందని అన్నారు. తొమ్మిదేళ్లలో టోల్ టాక్స్‌ను 300 శాతం పెంచారని మండిపడ్డారు. ఈ టాక్స్‌ల వల్ల ట్రక్కుల ద్వారా సరఫరా చేసే నిత్యావసర ధరలు,సామాన్యులు ప్రయాణించే బస్సు చార్జీలు పెరిగాయని, ఫలితంగా సమాన్యులపై భారం పడుతోందని చెప్పారు.

# మే 2న ఇంటర్ ఫలితాలు!

≫ ఏప్రిల్ 20తో మూల్యాంకనం ప్రక్రియ ముగించి.. ఆ తరువాత వారం, 10 రోజుల్లో మార్కుల డీకోడింగ్ ప్రక్రియను, అలాగే మార్కుల అప్‌లోడింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో విద్యార్థులకు వచ్చిన మార్కులను ఒకటికి రెండు సార్లు క్రాస్ చెక్ చేసుకొన్న తరువాత విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు ప్రభుత్వ అనుమతి తీసుకొని మే 2న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ప్రకటించాలని బోర్డు అధికారులు భావిస్తున్నారు. ఇంటర్ ఫలితాలను ప్రకటించిన అనంతరం మే 2వ వారం లేదా 3వ వారంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. తిరిగి జూన్ 2 నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం క్లాసులను ప్రారంభించేలా ఇంటర్ బోర్డు అధికారులు ప్రణాళికలను రూపొందించుకున్నట్లు తెలిసింది.

# భారీగా కరెంటు వాడకం

≫ మార్చి నెలలో 14,160 మెగావాట్ల అత్యధిక విద్యుత్ వినయోగం కాగా, ఈసారి డిసెంబర్ నెలాఖరులోనే గత సంవత్సరం రికార్డ్‌ను అధిగమించింది. ఈనెలలోనే 15,062 మెగావాట్ల పీక్ విద్యుత్ డిమాండ్ నమోదైంది. ఈ సంవత్సరం వేసవిలో 16వేల మెగావాట్ల డిమాండ్ వచ్చే అవకాశం ఉన్నట్లు విద్యుత్ శాఖ అభిప్రాయ పడుతుంది.

**విద్యుత్ సరఫరాకు పూర్తి ఏర్పాటు చేశాం:**

విద్యుత్ వినియోగం ఎంత డిమాండ్ వచ్చినా సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తామని ట్రాన్స్‌కో జెన్కో సిఎండి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. మార్చి నెలలో 15వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదు అవుతుందని ముందే ఊహించామని వారు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరాకు పూర్తి ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అన్నదాతలకు,అన్ని రకాల వినియోగదారులకు ఎలాంటి అంతరాయం తలెత్తకుండా నిరంతరం నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తామని సిఎండి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు.

# జెపి నడ్డా పర్యటన రద్దు

≫ కార్యకర్తలను ఉద్దేశించి జెపి నడ్డా ప్రసంగించనున్నారు. సంగారెడ్డి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి లక్ష్మణ్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌లు తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్‌లు పాల్గొనున్నట్లు తెలిపారు. తెలంగాణలో (ఐదు జిల్లాల బిజెపి కార్యాలయాలు)సంగారెడ్డితో పాటు భూపాలపల్లి, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో(రెండు జిల్లాల బిజెపి కార్యాలయాలు) అనంతపూర్, చిత్తూర్ జిల్లాలో సైతం నిర్మించిన పార్టీ కార్యాలయాలను సైతం జెపి నడ్డా వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.

# కేంద్రం 'పెట్రో' దోపిడి

≫ అన్నారు. దేశీయ వినియోగం పేరు చెప్పి భారీగా రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ముడిచమురును, శుద్ధి చేసి తిరిగి విదేశాలకు అమ్ముకుంటున్న కీలకమైన విషయాన్ని కేంద్ర ప్రభుత్వంప్రజలకు చెప్పకుండా దాచి ఉంచుతున్నది. తక్కువ ధరకు ముడి చమురును కొన్నితిరిగి విదేశాలకే పెట్రోలు అమ్ముతున్న కంపెనీలకు వచ్చిన అడ్డగోలు లాభాలను దృష్టిలో పెట్టుకుని, దానిపై ప్రభుత్వానికి వచ్చే విండ్ పాల్ పన్నును కేంద్ర ప్రభుత్వం తగ్గించిన విషయాన్ని గమనించాలన్నారు. కార్పోరేట్ కంపెనీలకు పన్నులు తగ్గించినప్పటికీ, దేశ ప్రజల పట్ల మాత్రం పెట్రోల్ పేరుతో దోపిడిని కొనసాగిస్తున్న కఠినాత్ముడు ప్రధానమంత్రి నరేంద్రమోడి అన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర 2013 సంవత్సరంలో ఉన్న స్థాయికి పడిపోయిన నేపథ్యంలో భారీగా పెంచిన పెట్రోల్ రేటును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి మోడి సారథ్యంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ ప్రజల నుంచి పెట్రోల్ ధరల రూపంలో చేస్తున్న దోపిడిని ఆపాలని డిమాండ్ చేశారు. మరోవైపు తెలంగాణ లాంటి రాష్ట్రాలు 2014 నుంచి ఒక్క రూపాయి వ్యాట్‌ను పెంచకున్నా, కేంద్ర ప్రభుత్వం మా త్రం సెస్సుల పేరుతో 30లక్షల కోట్లకు పైగా ప్రజల నుంచి కొల్లగొట్టిందన్నారు. కానీ ఈ నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వంపైకి నెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తుందన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురును ధర 70డాలర్లలోపు చేరిన నేపథ్యంలో ఈ మేరకు పెట్రోల్ రేటను తగ్గించేందుకు కేంద్రం విధించిన సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలన్నారు.పెట్రోలు ధరలు తగ్గాలంటే దాన్ని జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వంలోని బాధ్యత కలిగిన మంత్రులు చెప్పడం గురువింజ సామెతను తలపిస్తుందన్నారు. జిఎస్‌పి పరిధిలో ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ.400 రూపాయల నుంచి రూ.1200 రూపాయల పెంచిన అసమర్థ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలోఉందన్నారు.ప్రపంచంలోనే అత్యధిక గ్యాస్ సిలిండర్ ధరను పెంచిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలకు కల్లబొల్లి కబర్లు చెప్పడం అర్థరహిం అన్నారు. ఇప్పటికే జిఎస్‌టిపరిధిలో ఉన్న సిలిండర్ ధరనుకేంద్రం ఎందుకు తగ్గించలేకపోయిందో ముందు సమాధానం చెప్పాలన్నారు.

ఈ ధరల పెరుగుదల అంశం పార్లమెంటులో చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. అయితే దేశ ప్రజలు మోడి ప్రభుత్వం చేస్తున్న ఈ పెట్రో దోపిడిని గమనిస్తున్నారన్నారు. పెరిగిన పెట్రోలు ధరలకు సంబందించి దుష్పరిమాణాలను అనుభవిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వమే ఒక దోపిడిదారుగా మారి ప్రజల జేబులో నుంచి దోచుకుంటుందన్నారు. పెట్రో భారం తగ్గాలంటే బిజెపిని వదిలించుకోవడమే ఏకైక మార్గం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ దోపిడిని ఆపాలని, లేకపోతే ప్రజల చేతిలో కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు.

# బస్సు ఢీ: ఒకరు మృతి

≫ ఇందిరానగర్ వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మియాపూర్ డిపోకు చెందిన ఆర్‌టిసి రాజధాని బస్సు హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న క్రమంలో గురువారం ఇందిరానగర్ వద్ద ముందుగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో మురుగేష్ రాజన్(45)ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం బస్సును బలంగా ఢీకొట్టడ ంతో మృతుడు పక్కకు పడి బైక్ బస్సు కిందకు చేరడంతో రోడ్డు రాపిడికి పెట్రోల్ ట్యాంకర్ నుండి మంటలు చెలరేగడంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. ఇది గమనించిన బస్సులోని ప్రయాణీకులు ఒక్కసారిగా కేకలు వేస్తూ బస్సు డ్రైవర్‌ను అదుపు చేయడంతో బస్సు డ్రైవర్ బస్సును నిలిపారు. ఈ ప్రమాదం నుండి ప్రయాణీకులు హుటాహుటిన లగేజితో సహా బస్సు నుండి బయటకు దిగారు. ఈ ప్రమాదంలో ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

బస్సులో డ్రైవర్‌తో సహా 28 మంది ప్రయాణీకులు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలను మల్లించి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. బస్సు మంటలను ఆర్పేందుకు చర్యలు తీసుకున్నారు. మురుగేష్ రాజన్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య శ్రీదేవి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లోకేష్ యాదవ్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐతో పాటు సీఐ ఆంజనేయులు కూడా చేరుకుని పరిశీలించారు.

# ముంబయిలో రాజాసింగ్‌పై కేసు

≫ మంఘళ్‌హాటలో జరిగిన కార్యక్రమంలో రాజాసింగ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినందుకు ఐపిసి సెక్షన్ 153 ఏ1(ఎ) కింద ముంబై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ సభలో మాట్లాడిన వీడియో ఆధారంగా కేసు నమోదు చేశారు. ముంబైలో చేసిన వ్యాఖ్యలకు గాను హైదరాబాద్ పోలీసులు కూడా రాజాసింగ్‌కు నోటీసులు ఇచ్చారు. పీడీ యాక్ట్ కేసులో జైలుకు వెళ్లిన రాజాసింగ్.. బెయిల్ మీద విడుదలైన లైంలో తెలంగాణ హైకోర్టు... విద్వేష పూరిత మాటలు మాట్లాడొద్దంటూ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ముంబై కార్యక్రమంలో ఆ నిబంధనలను ఉల్లంఘించినందుకు హైదరాబాద్ పోలీసులు రాజాసింగ్‌కు నోటీసులు ఇచ్చి, ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరారు.

## వారం - వర్జ్యం

**31-3-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
దశమి రా.01-45; పుష్యమి రా.01-55
వర్జ్యం ఉ.08-11 ల 09-57
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వారాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**వృషభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. మానసిక శ్రమకు లోనవుతారు.

**సింహం:** ఉద్యోగులకు శుభ యోగం. ప్రశాంతంగా గడుస్తుంది.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. ముఖ్యమైన నిర్ణయం అమలు.


**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** ధన ప్రాప్తి. ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన యోగం.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది.ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. వృథా ఖర్చులుంటాయి.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# పోప్ ఫ్రాన్సిస్‌కు అస్వస్థత

## ఆస్పత్రిలో చేరిక

**రోమ్, మార్చి 30:** పోప్ ఫ్రాన్సిస్ అస్వస్థతో బుధవారం ఆస్పత్రిలో చేరారు.86 యేళ్ల పోప్ శ్వాస సంబంధిత ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు వాటికన్‌సిటీ వర్గాలు తెలిపాయి. ఆయన్ని రోమ్‌లోని జెమెల్లీ ఆస్పత్రిలో చేర్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్నిరోజులపాటు ఆస్పత్రిలోనే ఉంటారని తెలిపారు.షెడ్యూల్ ప్రకారం గురువారం పోప్ నిర్వహించాల్సిన కార్యక్రమా లను రద్దు చేసినట్లు వాటికన్‌వర్గాలుతెలిపాయి. ఆయన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతు న్నప్పటికీ, కొవిడ్ 19 లక్షణాలులేవని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు సందేశాలు పంపారని ఆ వర్గాలు తెలిపాయి.పోప్‌ఫ్రాన్సిస్ రోమ్‌లోని కేథలిక్ చర్చి బాధ్యతలుచేపట్టిఇప్పటికి పదేళ్లు పూర్తయ్యాయి.

## కూలిన మెట్లబావి పైకప్పు

≫ పటేల్‌నగర్ ప్రాంతంలోని మహదేవ్ జులేలాల్ ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తగినంత స్థలం లేకపోవడంతో కొందరు భక్తులు ఆలయ ప్రాంగణంలోని మెట్ల బావి పైనున్న ఫ్లోరింగ్‌పై కూర్చున్నారు. అయితే, బరువు అధికం కావడంతో ఫ్లోరింగ్ కుంగి ఒక్కసారిగా కూలిపోయింది. దాంతో,32 మంది భక్తులు బావిలోకి పడిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బావిలోకి నిచ్చెనవేసి 19మంది భక్తులను బయటకు తీశారు. గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్పించారు. ఘటన జరిగిన బావి లోతు 50 అడుగులపైనే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఫోన్ చేసి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని కోరారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆ రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్‌మిశ్రా ఆదేశించారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 554523
2nd Prize Rs.7000/- 64819
3rd Prize Rs.3500/-
13836 17190 24838 29523 38632
51539 53205 67457 75511 79609
4th Prize Rs.200/-
0260 0456 5067 5349 6248 6962 7703
8606 8770 9996
5th Prize Rs.100/-
0719 1701 2209 2791 3041 3474 6360
6774 8306 9433
6th Prize Rs.50/-
0132 1669 3260 4264 5986 7472 8787
0185 1733 3275 4286 6062 7671 9085
0261 1774 3417 4343 6195 7820 9097
0516 1868 3473 4370 6212 7838 9449
0574 2063 3603 4413 6226 7878 9499
0588 2085 3616 4450 6334 7939 9648
0629 2158 3637 4557 6528 8037 9721
0943 2163 3650 4988 6561 8044 9889
1164 2330 3700 5167 6624 8142 9906
1239 2780 3766 5320 6663 8148 9972
1240 2807 3803 5369 6814 8184
1430 2880 3880 5500 6856 8191
1443 2950 4012 5682 7078 8296
1542 3035 4075 5728 7168 8600
1645 3056 4092 5943 7437 8647

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 237174
2nd Prize Rs.7000/- 14715
3rd Prize Rs.3500/-
02974 08394 11586 17463 17859
22074 22151 52295 71226 91108
4th Prize Rs.200/-
2148 2197 3103 3965 5624 6254 7656
8246 8508 9295
5th Prize Rs.100/-
2581 3496 3842 6369 7512 8225 8400
9110 9150 9707
6th Prize Rs.50/-
0130 1903 3109 4393 5542 7493 9191
0222 2018 3111 4489 5596 7563 9454
0380 2204 3168 4596 5856 7712 9480
0486 2245 3244 4641 6021 7719 9524
0608 2254 3353 4690 6059 7838 9618
0697 2370 3376 4723 6067 7856 9677
0829 2416 3555 4730 6103 8017 9713
0843 2489 3565 4843 6739 8054 9894
0936 2542 3644 4920 6937 8105 9954
0971 2665 3752 4994 6957 8206 9963
1014 2760 3926 5079 7051 8396
1049 2818 4173 5119 7079 8445
1403 2869 4234 5356 7244 8488
1744 2985 4336 5384 7403 8795
1779 3080 4349 5408 7421 9032

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 894957
2nd Prize Rs.7000/- 48046
3rd Prize Rs.3500/-
12645 37934 47641 74627 76060
76598 84644 86046 89034 93780
4th Prize Rs.200/-
1073 4175 4333 5878 6197 6360 7847
7983 9667 9905
5th Prize Rs.100/-
0235 1551 1680 2355 2567 3404 4855
5827 6187 9486
6th Prize Rs.50/-
0076 1727 4213 5230 6482 7922 8958
0090 1831 4252 5251 6627 7941 9315
0561 1920 4254 5374 6707 8002 9328
0644 1956 4306 5587 6942 8148 9397
0706 2008 4396 5632 7063 8276 9409
0713 2394 4438 5659 7107 8281 9490
0821 2461 4592 5852 7161 8341 9572
0837 2558 4622 6035 7211 8431 9573
0989 2840 4673 6083 7229 8590 9589
1067 2897 4697 6127 7313 8696 9723
1134 3071 4714 6135 7314 8699
1169 3213 4765 6248 7380 8761
1259 3512 4802 6282 7573 8834
1313 3557 4859 6335 7577 8842
1357 4209 4958 6458 7908 8931

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 542363
2nd Prize Rs.7000/- 34674
3rd Prize Rs.3500/-
15576 18341 38412 39949 42970
43681 49981 56268 59351 93771
4th Prize Rs.200/-
3321 3959 4020 4155 5722 5747 7070
7633 7987 9705
5th Prize Rs.100/-
0461 1071 3063 4386 4507 6170 6306
6565 8440 8808
6th Prize Rs.50/-
0081 1163 2685 4189 6380 8426 9294
0157 1200 2853 4208 6439 8488 9407
0191 1294 2917 4530 7141 8491 9495
0215 1345 2972 4576 7340 8546 9576
0385 1450 3023 4607 7441 8554 9594
0387 1576 3065 4633 7461 8585 9597
0412 1743 3074 4803 7464 8722 9702
0546 1953 3309 4866 7507 8751 9751
0561 2168 3371 4972 7543 8773 9921
0599 2327 3449 5409 7735 8804 9964
0633 2385 3544 5502 8016 8865
0737 2414 3823 5550 8056 8998
0904 2519 3882 5820 8253 9102
1041 2620 4071 6039 8317 9136
1138 2641 4145 6266 8360 9233

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 155782
2nd Prize Rs.7000/- 32142
3rd Prize Rs.3500/-
10394 10795 15717 39854 48674
62530 78886 79580 80718 93655
4th Prize Rs.200/-
0824 1575 2113 3604 4312 4328 7079
8845 9175 9220
5th Prize Rs.100/-
2965 3259 4113 4192 4220 6092 7089
7262 7461 9985
6th Prize Rs.50/-
0110 1698 2745 4772 6388 7556 8890
0261 1771 2762 4912 6636 7974 8923
0344 1811 2881 5063 6693 8060 9184
0362 1868 3228 5202 6821 8102 9185
0756 1912 3229 5337 6983 8140 9186
0776 2120 3406 5395 7045 8202 9560
0777 2147 3543 5428 7108 8234 9593
1028 2197 3872 5483 7173 8249 9639
1035 2220 3955 5793 7244 8291 9921
1087 2302 3967 5924 7264 8402 9992
1099 2499 4334 6033 7298 8427
1455 2601 4501 6257 7392 8450
1546 2654 4526 6289 7432 8583
1610 2678 4650 6311 7452 8770
1662 2689 4657 6346 7476 8852

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 712946
2nd Prize Rs.7000/- 66418
3rd Prize Rs.3500/-
02346 03637 12300 38719 43961
49947 83278 92076 98188 98597
4th Prize Rs.200/-
0009 0263 1942 2458 4054 6613 7094
7853 7880 9325
5th Prize Rs.100/-
0698 1047 1801 2157 3361 5297 5942
6218 7298 9969
6th Prize Rs.50/-
0077 1558 3427 4686 6023 7611 9227
0222 1570 3428 4762 6227 7614 9233
0247 1640 3501 4774 6279 7695 9267
0336 1690 3517 4889 6356 7889 9460
0337 1789 3653 5008 6558 8100 9542
0613 1963 3763 5114 6767 8162 9554
0787 2018 3786 5123 6960 8238 9585
1069 2080 3806 5460 7110 8256 9769
1075 2184 3952 5566 7205 8409 9787
1101 2596 4032 5598 7217 8615 9844
1171 2658 4109 5692 7403 8873
1196 2798 4141 5803 7431 8964
1277 2870 4290 5829 7471 9044
1283 3149 4564 5877 7575 9163
1307 3194 4671 5924 7589 9174

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 854764
2nd Prize Rs.7000/- 11370
3rd Prize Rs.3500/-
06511 31724 35631 50243 55085
58926 59788 78989 80702 98467
4th Prize Rs.200/-
1275 4529 4879 5242 5254 6179 6603
6854 7499 9074
5th Prize Rs.100/-
0628 0765 0806 1215 2758 4634 5319
5482 6539 7970
6th Prize Rs.50/-
0041 1592 3377 5043 6643 7911 9366
0066 1740 3388 5185 6750 7913 9434
0256 1974 3466 5434 6752 7936 9494
0344 2058 3701 5441 6765 7948 9563
0470 2118 3770 5584 6831 8217 9565
0489 2201 4057 5609 6839 8218 9683
0501 2281 4069 5673 6848 8223 9786
0505 2331 4290 5721 6981 8315 9809
0521 2388 4581 5731 6999 8393 9822
0855 2815 4597 5908 7152 8909 9833
1002 2856 4607 5943 7261 9014
1226 2882 4834 6076 7302 9015
1341 3251 4843 6155 7407 9208
1350 3291 4896 6323 7744 9338
1573 3312 5040 6480 7886 9364

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 442434
2nd Prize Rs.7000/- 11158
3rd Prize Rs.3500/-
17792 18814 41340 47497 62140
63412 79192 90786 94026 98687
4th Prize Rs.200/-
0325 0714 1761 3331 3543 4190 5847
7352 8475 9622
5th Prize Rs.100/-
0908 2778 4032 4906 5283 5480 5974
6952 7717 9661
6th Prize Rs.50/-
0037 1632 3411 4974 6211 7132 8920
0153 1935 3446 5028 6254 7344 9283
0159 2376 3492 5131 6319 7582 9322
0317 2390 3717 5170 6347 7588 9379
0425 2394 3783 5194 6390 7632 9468
0461 2607 3792 5220 6437 7831 9566
0622 2639 3818 5337 6517 7862 9576
0666 2660 4156 5390 6619 7978 9644
0889 2691 4393 5394 6676 8097 9719
0913 2748 4447 5419 6756 8318 9814
1068 2854 4567 5543 6768 8424
1069 2985 4765 5918 6975 8470
1396 2996 4814 6051 7015 8489
1553 3156 4860 6093 7091 8772
1566 3306 4873 6153 7116 8905

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 249628
2nd Prize Rs.7000/- 52349
3rd Prize Rs.3500/-
08560 14789 45939 61151 63426
80585 88671 90785 90979 95943
4th Prize Rs.200/-
1461 1950 5183 5325 6247 6643 8280
8782 9436 9495
5th Prize Rs.100/-
0411 0498 0733 1619 1687 4734 6449
7838 8551 9506
6th Prize Rs.50/-
0006 1381 2727 4246 5563 7877 9483
0046 1389 2812 4287 5605 8058 9488
0060 1424 3084 4304 5965 8227 9629
0063 1428 3314 4358 6043 8334 9694
0296 1431 3412 4387 6393 8453 9695
0415 1433 3436 4413 6488 8537 9727
0470 1476 3736 4573 6715 8545 9845
0653 1621 3850 4612 6772 8718 9866
0777 1913 3924 4780 6848 8829 9892
0818 1921 3932 4813 6955 8838 9930
0925 1965 3945 4829 7327 8973
1049 2025 4005 4884 7548 8989
1130 2187 4013 5370 7692 9004
1228 2440 4068 5439 7792 9353
1327 2516 4139 5528 7865 9370

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 132923
2nd Prize Rs.7000/- 48384
3rd Prize Rs.3500/-
01941 02441 25112 35589 36898
44179 47410 69267 74107 93668
4th Prize Rs.200/-
1589 2683 3285 6128 6446 7583 7937
7999 8665 9973
5th Prize Rs.100/-
2472 2971 3032 3039 3474 4566 6747
6899 7579 8766
6th Prize Rs.50/-
0272 2176 3530 4510 6285 7278 9340
0495 2219 3542 4584 6340 7569 9419
0541 2235 3579 4611 6357 7789 9535
0544 2340 3602 4885 6427 7860 9641
0732 2438 3754 5041 6506 8106 9642
1098 2490 3771 5306 6656 8193 9696
1200 2500 3917 5317 6681 8236 9739
1313 2536 3956 5408 6725 8611 9795
1433 2600 4079 5645 6787 8916 9859
1789 2803 4164 5700 6830 8956 9942
2052 2838 4197 5844 6839 9010
2122 3292 4209 5993 6869 9025
2144 3316 4338 6051 6916 9026
2157 3321 4455 6203 6926 9045
2175 3326 4505 6269 7253 9245

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 564867
2nd Prize Rs.7000/- 24785
3rd Prize Rs.3500/-
14756 23498 35872 46931 53706
68974 74564 84368 84714 96432
4th Prize Rs.200/-
0476 1732 3031 4378 5401 5518 5922
6440 8341 9222
5th Prize Rs.100/-
0267 0847 1290 2303 3075 3138 3720
6411 7371 8153
6th Prize Rs.50/-
0112 1312 2723 3820 5161 6927 8976
0157 1369 2796 3826 5296 6970 8979
0290 1576 2838 3860 5671 7088 8997
0391 1595 2848 3924 5873 7100 9207
0430 1607 2948 4137 5925 7255 9279
0496 1938 3107 4233 6215 7269 9582
0658 2114 3147 4249 6247 7808 9704
0678 2118 3207 4345 6280 7831 9747
0697 2225 3278 4484 6295 8150 9800
0762 2371 3532 4565 6460 8286 9917
0815 2399 3556 4717 6508 8324
0867 2521 3612 4921 6672 8454
1000 2543 3719 4955 6811 8459
1017 2702 3762 4999 6826 8706
1166 2707 3765 5142 6862 8835

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 396485
2nd Prize Rs.7000/- 94635
3rd Prize Rs.3500/-
13666 18894 22575 27570 34671
47234 57843 62347 78456 96342
4th Prize Rs.200/-
0027 0740 1451 1492 1643 3260 3562
4361 8970 9667
5th Prize Rs.100/-
0073 0572 2374 4468 4470 6882 7977
8168 8263 8871
6th Prize Rs.50/-
0004 0966 2560 4201 5250 6393 8214
0043 1093 2624 4256 5409 6517 8355
0065 1113 2842 4303 5482 6856 8805
0098 1346 2968 4344 5512 7152 8897
0141 1424 3167 4356 5563 7153 8929
0165 1762 3193 4373 5659 7230 9558
0202 2081 3344 4557 5772 7348 9711
0215 2135 3541 4622 5818 7358 9851
0401 2179 3638 4766 5966 7540 9868
0417 2195 3876 4914 5991 7553 9903
0433 2230 3877 4936 6001 7625
0440 2333 3890 4983 6147 7677
0784 2382 3913 5005 6229 8110
0798 2502 4082 5161 6250 8152
0877 2515 4105 5186 6273 8195

# కన్నుల పండువగా భద్రాద్రి సీతారాముల కల్యాణం

**ప్రభుత్వం తరఫున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రసాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

**తండోపతండాలుగా హాజరైన భక్తులు**

**నేడు పుష్కర పట్టాభిషేకానికి హాజరుకానున్న గవర్నర్ తమిళిసై**





కళ్యాణ మండపానికి విచ్చేస్తున్న శ్రీరామచంద్రస్వామివారు, పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**భద్రాచలం, మార్చి 30, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో దక్షిణఅయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి శ్రీరామనవమి సందర్భంగా గురువారం జరిగిన శ్రీసీతారాముల కల్యాణం వైకుంఠాన్ని తలపించింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య మిథిలా స్టేడియం నందు ఏకశిల్పకళాశోభిత మండపంలో జగదాభిరాముని కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఉదయం 6 గంటలకు స్వామివారికి తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు, హవనములు, 8.30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, భక్తుల కోలాహలం నడుమ ఊరేగింపుగా ఆలయం నుండి ప్రత్యేక పల్లకీలో ఆశీనులై బయలుదేరి 10 గంటలకు శ్రీస్వామివారి వివాహ వేదికైన మిథిలా స్టేడియంలోని ఏకశిల్పకల శోభిత మండపానికి వేంచేసారు. శ్రీసీతారాముల వివాహ మహోత్సవం ఆద్యంతం భక్తులు కనురెప్ప వాల్చకుండా వీక్షించి తరించారు. పునర్వసు నక్షత్రం అభిజిత్‌లగ్నంలో జానకీరాముల కల్యాణ క్రతువు కమనీయంగా జరిగింది.

పెండ్లికూతురుగా ముస్తాబైన సీతమ్మ తల్లి మేడలో రాములోరు మంగళసూత్రధారణ చేశారు. ఆ దివ్య క్షణాలను కన్నులారా వీక్షించి భక్తులు తన్మయనంతో మునిగిపోయారు. అఖండ కోటి బ్రహ్మాండనాయకుడి కళ్యాణ వైభవాన్ని కన్నులారా చూసేందుకు భద్రాద్రికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కనివిని ఎరుగని భక్తజనంతో భద్రాద్రి భక్తజనసంద్రంగా మారింది. అదేవిధంగా వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, త్రిదండి చినజీయర్‌స్వామి వారి శ్రీరామభక్తి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ .. ఈ రోజు నిర్వహించిన మహోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని, ఈ మహోత్సవం 12 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చేదని, అందుకే ఈ మహోత్స వాన్ని వసంతపక్ష పుష్కరో త్సవములుగా పిలువబడు తుందని, అంతేకాకుండా సీతమ్మ తల్లి కూడా త్రేతాయుగంలో ఇదే రోజు జన్మించారని భక్తజనులకు వివరించారు.

**పట్టువస్త్రసాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

ప్రభుత్వం తరఫున శ్రీసీతారామస్వామి కల్యాణమహోత్సవానికి దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అదేవిధంగా కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తరామదాసు 10వ తరానికి చెందిన వంశస్తులు, తూము నర్సింహదాసు వంశస్తులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో భద్రగిరి మారుమోగింది.

భద్రాద్రి శ్రీసీతారాముల ఆలయ ప్రాంగణంలో పాటు భద్రాచల పురవీధులు అన్ని భక్తులకు కిక్కిరిసిపోయింది. భక్తులకు పంపిణీ చేసేందుకు 2 లక్షల ప్యాకెట్ల శ్రీస్వామి వారి తలంబ్రాలను సిద్ధం చేసి 70 ప్రత్యేక కౌంటర్‌లలో పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి శ్రీరామనవమి వేడుకను కన్నులారా వీక్షించడానికి వచ్చిన భక్తులకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపార సంఘాలు,మహిళా సంఘాలు భద్రాచలం ప్రధాన కూడళ్లలో ఉచిత భోజన వసతి, మజ్జిగ ప్యాకెట్లు, పానకం, పులిహోర, దద్దోజనం, మంచినీళ్ల బాటిళ్లలను పంపిణీ చేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసి భక్తులకుసేవలు అందజేశారు. పోలీసు శాఖ తిరు కళ్యాణ మహోత్సవం జరిగే విధంగా పటిష్టబందోబస్తును ఏర్పాటు చేశారు. భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, హైకోర్టు, జిల్లా న్యాయమూర్తులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, జిల్లా ఎస్పీ వినీత్ .జీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ, భద్రాద్రి ఇంచార్జ్ సబ్‌కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**మరోసారి భద్రాద్రి కల్యాణానికి ముఖం చాటేసిన సిఎం కెసిఆర్**

తొమ్మిది సంవత్సరాల తరువాత శ్రీసీతారాముల కల్యాణానికి సీఎం కేసిఆర్ వస్తున్నారనే వార్తలతో దేవాదాయ శాఖ, జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు. భద్రాద్రి అభివృద్ధికి గతంలో ప్రకటించిన రూ.100 కోట్ల నిధులు సీఎం పర్యటనతో విడుదల అవుతాయని, భద్రాద్రి అభివృద్ధి చెందుతుందని భద్రాద్రి వాసులు వెయ్యి కళ్లతో ఎదురుచూశారు. వారి ఆశలను నిరాశలు చేస్తూ సిఎం శ్రీస్వామి వారి కల్యాణానికి రాకపోవడంతో అంతా తీవ్ర నిరాశకు, నిస్పృహకు లోనయ్యారు.

భద్రాద్రి కలిగి ఉన్న రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు భద్రాద్రిపై వివక్షత చూపించడం తగదని రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నేడు సామ్రాజ్యమహాపుష్కరపట్టాభిషేకం.. హాజరుకానున్న గవర్నర్ తమిళిసై**

నేడు శ్రీరామచంద్రుని సామ్రాజ్య పుష్కర మహాపట్టాభిషేకం అంగరంగవైభవంగా జరగనుంది. ప్రతి యేటా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం జరిగిన మరుసటిరోజు శ్రీస్వామి వారి పట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కానీ 12 సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే పుష్కర పట్టాభిషేకం ఈ సంవత్సరం జరగడం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఈ పుష్కర మహాపట్టాభిషేక మహోత్సవానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరుకానున్నారు. పుష్కర మహాపట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వ హించడానికి అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మహోత్సవం అనంతరం గవర్నర్ తమిళిసై దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని సందర్శించనున్నారు.






# ఐఎఎస్, ఐపిఎస్‌ల లావాదేవీలపై కీలక నిర్ణయం

**కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు**

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్), ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారుల ఆర్థిక లావాదేవీలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఏదైనా ఒక కేలండర్ ఏడాదిలో ఆరు నెలల బేసిక్ పే కంటే ఎక్కువ విలువైన డిపాజిట్లు, స్టాక్స్, షేర్లు, ఇతర పెట్టుబడుల లావాదేవీలకు సంబంధించిన సమాచారాన్ని సమర్పించాలని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అచల భారత సర్వీస్ నిబంధనలు 1968, రూల్ 16(4) ప్రకారం ప్రతీ ఏడాది ఇచ్చే వివరాలకు అదనంగా ఈ వివరాలను సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సాధారణంగా రూల్ 14(1) ప్రకారం, భారత సర్వీసుల్లో ఉన్న ఏ వ్యక్తి అయినా స్టాక్స్, షేర్లు, ఇతర సాధనాల్లో పెట్టుబడులు పెట్టడం ఊహాజనిత పెట్టుబడిగాన పరిగణించబడుతుంది. అయితే స్టాక్ బ్రోకర్లు లేదా అనుమతి పొందిన ఇతర వ్యక్తుల ద్వారా అప్పుడప్పుడు చేసే పెట్టుబడికి వీలుంటుంది. అలాగే షేర్లు, డిబెంచర్లు, సెక్యూరిటీలు చరాస్తుల పరిధిలోకి వస్తాయి కాబట్టి వాటిలో వ్యక్తిగత లావాదేవీల విలువ రెండు నెలల బేసిక్ పే కంటే ఎక్కువగా ఉంటే వాటి వివరాలను తెలియచేయాల్సి ఉంటుంది. లావాదేవీలు పూర్తయిన నెల రోజుల్లో సమాచారం అందించాలని, వీటికి అదనంగా మరిన్ని వివరాలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# తైవాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీచేసిన చైనా



**బీజింగ్, మార్చి 30:** తైవాన్‌కు చైనా తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. తైవాన్ అధ్యక్షురాలు సాయ్ ఇంగ్-వెన్ ప్రస్తుతం దౌత్యపరమైన ఒప్పందాల కోసం మధ్య అమెరికాలో పర్యటిస్తున్నారు. అయితే దేశ అంతర్గత వ్యవహారాలను ఈ పర్యటనలో అగ్రరాజ్యంతో చర్చిస్తే, చూస్తూ ఊరుకోబోమని చైనా హెచ్చరించింది. అంతేకాకుండా పర్యటనకు ముందు సాయ్ చేసిన వ్యాఖ్యలను ధిక్కార స్వరంగా భావిస్తున్నామని స్పష్టం చేసింది. సాయ్ ఇంగ్- వెన్ పర్యటకు ముందు మాట్లాడుతూ, తైవాన్‌కు ప్రపంచంతో సంబంధాలు కొనసాగించే హక్కు ఉందని, బయటి శక్తులు ఈ మేరకు ఎలాంటి ప్రభావం తమపై చూపలేదంటూ వ్యాఖ్యానించారు.

మరోవైపు ఆమె మధ్యలో కాలిఫోర్నియాను సందర్శించాల్సి ఉండగా, యుఎస్ హౌజ్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్థీతో భేటీ అవుతారనే సమాచారం అందుతోంది. అయితే ఈ భేటీ పరిణామంపై డ్రాగన్ కంట్రీ తీవ్రంగా స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ ఒకవేళ తైవాన్ అధ్యక్షురాలు గనుక అమెరికా చట్టసభ స్పీకర్‌ను కలిస్తే మాత్రం పరినామాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని, ఇది చైనా సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే అంశంగా భావించక తప్పదని పేర్కొంది. మరోవైపు సాయ్ ఇంగ్-వెన్ వ్యాఖ్యపైనా చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలను, చర్యలను బీజింగ్ వర్గాలను రెచ్చగొట్టడం కిందే చూడాల్సి వస్తుందని, ప్రతీకార చర్యలు తప్పవని, తర్వాతి పరిణామాలకు తైవాన్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.


इंडियन बैंक Indian Bank

इलाहाबाद ALLAHABAD

SAM బ్రాంచి ఢిల్లీ
మొదటి అంతస్తు, 17, పార్లమెంట్ స్ట్రీట్, న్యూ ఢిల్లీ

**ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులపై బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **M/s Bee Pee పవర్ లిమిటెడ్**, ఖాతా నెం.**50041668434** కు చెందిన దిగువ తెలుపబడిన ట్రస్టీలు మరియు ట్రస్టు హామీదారులు (రుణగ్రహీత)లు ఇండియన్ బ్యాంకు, SAM లార్జ్ బ్రాంచి, న్యూఢిల్లీ నుండి వారు తీసుకొన్న రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం వహించి విఫలం చెందినారు. కావున, మేము దిగువ వ్యక్తులను బ్యాంకు / ఆర్‌బిఐ నియమ నిబంధనల ప్రకారంగా పాటించాల్సిన ప్రక్రియ మేరకు **"ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు"**గా ప్రకటించుచున్నాము.

"ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు"గా ప్రకటింపబడిన వ్యక్తుల వివరములు:

**M/s Bee Pee పవర్ లిమిటెడ్**
B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజరాహిల్స్, హైదరాబాద్-34 మరియు ఫ్లాట్ నెం.115 & 116, 5వ అంతస్తు, మందిని కాంప్లెక్స్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-38

1. **Mr. మద్దిపోడి వెంకట సత్య రాము (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్)** 4-62, బొమ్మూరు, రాజమండ్రి, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124
2. **Mr. గుబ్బాల సురేంద్ర నాథ్ (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్)**, ఇ.నం.4-58-3, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్
3. **Mr. భళ్లముడి రవికిషన్ (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్)**, ఇ.నం.56-10, విద్యా నగర్, రాజమండ్రి, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124
4. **Mr. ఉండవల్లి శేషువర్ధన్ (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్)**, ఇ.నం.4-62, బొమ్మూరు, రాజమండ్రి, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124
5. **Mrs. సరస్వతి గాలి (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్)**, B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
6. **Mr. భానుప్రకాష్ గాలి (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్)**, B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
7. **M. సత్యనారాయణ చౌదరి (ప్రధాన లబ్ధిదారుడైన యజమాని)**, ఇ.నం.4-62, పంచాయతీ వీధి, బొమ్మూరు, రాజమండ్రి రూరల్, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124

**రుణ మొత్తం: రూ.5,30,66,371.00**
**30.03.2023 నాటికి మొత్తం మరియు తదుపరి కాలానికి వడ్డీ**

కావున, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా **M/s Bee Pee పవర్ లిమిటెడ్**కు చెందిన పైన తెలుపబడిన రుణగ్రహీతల నుండి మొత్తంలో డబ్బు వసూలు కావాల్సిన దృష్ట్యా పైన పేర్కొనబడిన ట్రస్టీలు మరియు హామీదారులతో ఎవరునూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని హెచ్చరింపబడుచున్నారు.

ప్రదేశము: న్యూ ఢిల్లీ
తేది: 30.03.2023
బ్రాంచి మేనేజరు
ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల స్క్రీనింగ్ కమిటీ తరఫున


# అన్ని సీట్లకూ పోటీ చేయనున్న కాంగ్రెస్

**కర్ణాటకలో తప్పని ముక్కోణపు పోటీ**

**బెంగళూర్, మార్చి 30:** మే నెల 10న ఎన్నికలు జరగనున్న కర్నాటక అసెంబ్లీలోని అన్ని సీట్లకూ పోటీ చేస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని స్పష్టం చేసింది. దాంతో, కాంగ్రెస్, బిజెపి, జెడిఎస్ మధ్య ముక్కోణపు పోటీ జరగనున్నది. కర్నాటక అసెంబ్లీలో మొత్తం 224 స్థానాలుండగా, ఇప్పటికే 124 స్థానాలకు కాంగ్రెస్ తమ అభ్యర్థులను ప్రకటించింది. మరో 100 సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఆ పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. త్వరలోనే మరో జాబితాను ప్రకటించే అవకాశముంది. ఇటీవల సి..ఓటర్ వెల్లడించిన ఎన్నికల సర్వేలో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ రానున్నట్లు తేలింది. కాంగ్రెస్‌కు 115 నుంచి 127 సీట్లు, బిజెపికి 68 నుంచి 80 సీట్లు, జెడిఎస్‌కు 23 నుంచి 25 సీట్లు రానున్నట్లు ఆ సర్వేలో వెల్లడైంది. ఓటర్లలో 57 శాతం మంది బిజెపి ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేశారు. బసవరాజ్ బొమ్మై పాలన పట్ల కేవలం 26.8 శాతం మంది మాత్రమే సానుకూలంగా స్పందించారు. ఒపీనియన్ పోల్స్ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నప్పటికీ..ముఖ్యమంత్రి పదవి కోసం ఇప్పటినుంచే ఆ పార్టీలోని అగ్ర నేతల మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. సిఎం ఆశావహుల్లో తానూ ఒకడినని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించడం ఆ పార్టీ కార్యకర్తల్ని అయోమయానికి గురి చేసేలా ఉంది. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ముందుగా ప్రకటించే సంప్రదాయం కాంగ్రెస్‌కు లేదని సిద్ధరామయ్య అన్నారు. ఇతర నేతలు కూడా సిఎం పదవికి ఆశపడటంలో తప్పు లేదన్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌తోపాటు మరో సీనియర్ నేత జి.పరమేశ్వర కూడా సిఎం పదవి కోసం పోటీ పడుతున్నట్లుగా భావిస్తున్నారు.

# గాంధీ కుటుంబం కోసం ప్రత్యేక చట్టం చేయాలా?

**అప్పీలుకు వెళ్లకుండా ఈ నిరసనలు, నల్ల దుస్తులు దేనికి?**

**ఇదెక్కడి సాంప్రదాయం.. దేశ ప్రజలు తెలుసుకోవాలి**

**రైజింగ్ ఇండియా సదస్సులో హోంమంత్రి అమిత్‌షా**



**న్యూఢిల్లీ, మార్చి 30:** కాంగ్రెస్ హయాంలోని యుపిఎ ప్రభుత్వంలో ప్రస్తుత ప్రధాని.. ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోడీని బూటకపు ఎన్‌కౌంటర్ కేసులో ఇరికించేందుకు సిబిఐ మోడీ పేరు చెప్పాలని ఎంతో ఒత్తిడి తెచ్చిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సంచలన వ్యాఖ్యలు చేసారు. బుధవారం న్యూఢిల్లీలో రైజింగ్ ఇండియా సదస్సులో అమిత్‌షా మాట్లా డుతూ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎన్‌డిఎ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్న విపక్షాల ఆరోపణలపై మీడియా ప్రశ్నలకు ఆయన స్పందించారు. యుపిఎ హయాంలో బూటకపు ఎన్‌కౌంటర్ కేసులో గుజరాత్ సిఎంగా ఉన్న మోడీజీని ఇరికించాలని సిబిఐ నాపై ఎంతో ఒత్తిడి తెచ్చింది. ఇంత కుట్ర చేసినా బిజెపి ఏరోజూ దీనిపై నిరసనలు, ఆందోళనలు చేపట్టలేదని అమిత్‌షా అన్నారు. పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీని సూరత్ కోర్టు దోషిగా నిర్ధారించడంపైనా అమిత్‌షా స్పందించారు. కాంగ్రెస్ నాయకుడు దోషిగా న్యాయస్థానం నిర్ధారించిన నేత మాత్రమేకాదు లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయిన రాజకీయ నాయకుడు కూడా అని అన్నారు. తీర్పు పరంగా పైకోర్టుకు వెళ్లకుండా మోడీపై రాహుల్‌గాంధీ నిందలు వేసేందుకు యత్నిస్తున్నారని అమిత్‌షా ధ్వజమెత్తారు.

ప్రధానిపై నిందలు వేసే బదులు తన కేసుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లాలని షా సూచించారు. కాంగ్రెస్ అపోహలు ప్రచారం చేస్తోందని, కోర్టు నిర్ణయిస్తే శిక్షపై స్టే విధించవచ్చని అమిత్‌షా పేర్కొన్నారు. తన నేరారోపణపై స్టే తీసుకోడానికి ఆయన అప్పీలు చేయలేదని, ఇది ఎంత అహంకారం అని ప్రశ్నించారు. మీకు అనుకూలంగా కావాలి. మీరు ఎంపిగా కొనసాగాలి. కోర్టుకు కూడా వెళ్లరు. ఇలాంటి దురహంకారం దేనికని అమిత్‌షా ప్రశ్నలు సంధించారు. యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 2013 సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా లాలూ ప్రసాద్‌యాదవ్, జయలలిత, రషీద్ ఆల్వీ వంటి 17 మంది ప్రముఖ నాయకులు అనర్హులయ్యారని, దోషిగా నిర్ధారణ అయిన, రెండేళ్ల జైలుశిక్ష పడిన ప్రజాప్రతినిధి అనర్హుడవుతాడని తీర్పు చెప్పిందని, అయినా వారెవరూ కూడా నల్ల దుస్తులు ధరించి నిరసన తెలపలేదని, ఎందుకంటే అది చట్టం, తీర్పు అని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీ ప్రసంగం పూర్తిగా వింటే ఆయన కేవలం మోడీని మాత్రమే కాదని, మొత్తం ఒబిసి సామాజిక వర్గాన్నే కించపరిచారని అమిత్‌షా ఆరోపించారు. చట్టం స్పష్టంగా ఉందని, ప్రతీకార రాజకీయాల ప్రశ్నేలేదని, ఇది తమ ప్రభుత్వ హయాంలో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అని షా అన్నారు. బంగ్లాను ఖాళీ చేయమని రాహుల్‌గాంధీకి ఇచ్చిన నోటీసుపై స్పందిస్తూ శిక్ష అమలులోకి వచ్చిన వెంటనే చర్య తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పినపుడు ప్రత్యేక అనుకూలత ఎందుకుండాలని షా ఎదురుప్రశ్నించారు. రాహుల్ గాంధీది ఉద్దేశపూర్వక ప్రకటన అని రాహుల్ క్షమాపణ చెప్పకూడదనుకుంటే ఆతను బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, క్షమాపణ చెప్పనివ్వాలని షా సూచించారు.

ఈ పెద్దమనిషి మొదటి వ్యక్తి గాదు.. ఈ నిబంధన వల్ల చాలా పెద్ద పద వులు, అనుభవం ఉన్న రాజకీయ నాయకులు సైతం సభ్యత్వం కోల్పో యారన్నారు. లాలూజీని అనర్హులుగా ప్రకటిస్తే భారత ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లలేదని, గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి అనర్హుడైతే ప్రమా దంలో పడుతుందా? ఇపుడు ఆయన మీదకి రావడంతో గాంధీ కుటుంబానికి ప్రత్యేక చట్టం చేయాలంటున్నారని, ఒక్క కుటుంబానికి ప్రత్యేక చట్టం ఉండాలా? అని ఈ దేశ ప్రజలే జవాబు చెప్పాలని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందుకు బదులు వారు ప్రధాని మోడీజీని, లోక్‌సభ స్పీకర్‌ను నిందించడం మొదలుపెడతారని అమిత్‌షా అన్నారు.


**తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి**
**ప్రాంతీయ కార్యాలయము- I, సంగారెడ్డి**
**5-1-28, శాంతినగర్, సంగారెడ్డి-502 001**
**ఫోన్ నెం.08455-297799. ఇ-మెయిల్:ee-mdk1-tspcb@telangana.gov.in**

**పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన**

భారత ప్రభుత్వపు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ వారి EIA నోటిఫికేషన్ నెం.S.O.1533, తేదీ: 14వ సెప్టెంబరు, 2006 ప్రకారముగా, ఇందుమూలముగా ప్రకటింపబడునది ఏమనగా M/s. ధర్మ ఎర్త్‌కేర్ ప్రైవేటు లిమిటెడ్, తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం, మద్దికుంట గ్రామములోని సర్వే నెం. 381 (పార్ట్) యందలి 6981 చ.మీ. విస్తీర్ణంలో జీవ వైద్య వ్యర్థాల ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ (CBMWTF) ఏర్పాటుకు ప్రతిపాదించియున్నారు మరియు ఇట్టి ప్రతిపాదన EIA నోటిఫికేషన్, 2006 షెడ్యూలు 7 (da) ప్రకారముగా పర్యావరణ అనుమతిని పొందాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా పర్యావరణ బహిరంగ విచారణ/ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రతిపాదించబడినది. దీని వివరములు క్రింది విధంగా గలవు:

| | | | |
|---|---|---|---|
| 1. | కంపెనీ పేరు, నమోదిత కార్యాలయం, ఫోన్ నెం.తో సహా చిరునామా: | : | M/s. ధర్మ ఎర్త్‌కేర్ ప్రై. లిమిటెడ్, ఫ్లాట్ నెం.101,శ్రీ రాజరాజేశ్వర అపార్ట్‌మెంట్స్,రవీంద్రకాలనీ, హబ్సిగూడ, వీధి నెం.8, హైదరాబాద్-500007, తెలంగాణ రాష్ట్రం- ఫోన్ నెం.9160022777.ఇ-మెయిల్: dharmaearthcare@yahoo.com. |
| 2. | ప్రాజెక్టు ప్రదేశము | : | సర్వే నెం.381 (పార్ట్), మద్దికుంట గ్రామము, సదాశివపేట మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502291, తెలంగాణ రాష్ట్రం. |
| 3. | చిరునామా, ఫోన్ నెం.తో సహా సంప్రదించాల్సిన : అధీకృత వ్యక్తి పేరు: | | శ్రీ రామకృష్ణ, ఫ్లాట్ నెం.101, శ్రీ రాజరాజేశ్వర అపార్ట్‌మెంట్స్, రవీంద్రకాలనీ, హబ్సిగూడ, వీధి నెం.8, హైదరాబాద్- 500007. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం. 9160022777, ఇ-మెయిల్: dharmaearthcare@yahoo.com. |
| 4. | ప్రాజెక్టు కన్సల్టెంటు పేరు/ పర్యావరణ కన్సల్టెంటు | : | M/s. ENPRO ఎన్విరోటెక్ అండ్ ఇంజనీర్స్ ప్రై.లిమిటెడ్, ఫ్లాట్ నెం.D/29/16, హోజీవాలా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గేట్ నెం.3, సచిన్ పల్సానా రోడ్, సచిన్, గుజరాత్. ఫోన్ నెం.91+81604-83760. ఇ-మెయిల్:enpro.eia@gmail.com, enpro.co.in. |
| 5. | ప్రాజెక్టు మూలధన విలువ | : | రూ.3.0 కోట్లు |
| 6. | కార్యకలాపాల తరహా/ప్రాజెక్టు సామర్థ్యము | : | జీవ వైద్య వ్యర్థాల ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ (CBMWTF) 5.0 TPD సామర్థ్యంతో 6981 చ.మీ విస్తీర్ణం గలది. |
| 7. | తేది/సమయం/బహిరంగ విచారము ప్రదేశము | : | 02.05.2023 (మంగళవారం) 11.00 గం.లకు, ప్రదేశం: M/s. ధర్మ ఎర్త్ కేర్ ప్రై. లిమిటెడ్ యొక్క ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం సర్వే నెం.381 (పార్ట్), మద్దికుంట గ్రామము, సదాశివపేట మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502291. |
| 8. | ప్రజల కోసం ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క ముసాయిదా EIA/EMP మరియు ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీషు) నివేదికలు లభ్యమగు ప్రదేశాలు | | |

1. సభ్య కార్యదర్శి వారి కార్యాలయము, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ్ భవన్, A-3, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్-500018,
2. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు వారి కార్యాలయము, సంగారెడ్డి జిల్లా.
3. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయము, జిల్లా పరిషత్, సంగారెడ్డి జిల్లా.
4. జనరల్ మేనేజరు వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, సంగారెడ్డి జిల్లా.
5. సంయుక్త ముఖ్య పర్యావరణ ఇంజనీరు వారి కార్యాలయము, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయం, ఇం.నెం.25-35/11, 2వ అంతస్తు, తులసీరెడ్డి కాంప్లెక్స్, ఆర్.సి.పురం, సంగారెడ్డి జిల్లా.
6. పర్యావరణ ఇంజనీరు వారి కార్యాలయము, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం-1. ఇం.నెం. 5-1-28, శాంతినగర్, సంగారెడ్డి- 502 001, సంగారెడ్డి జిల్లా.
7. కేంద్ర పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ప్రాంతీయ కార్యాలయం, అరణ్యభవన్, NH 44, RBI ఎదుట, సైఫాబాద్, ఖైరతాబాద్.
8. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం, సదాశివపేట (మం), సంగారెడ్డి జిల్లా.
9. తహశీల్దారు వారి కార్యాలయం, సదాశివపేట (మం), సంగారెడ్డి జిల్లా
10. పంచాయతీ కార్యదర్శి వారి కార్యాలయము, గ్రామ పంచాయతీ, మద్దికుంట (గ్రా), సదాశివపేట (మం), సంగారెడ్డి జిల్లా.
11. ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీషు) & ముసాయిదా EIA/EMP నివేదిక TSPCB వెబ్‌సైట్ @tspcb.cgg.gov.in లో కూడా అందుబాటులో గలవు.

ఒకవేళ పై ప్రాజెక్టుకు సంబంధించి ప్రాజెక్టు ప్రదేశం/ప్రదేశాల వద్ద నివాసితులై యుండి స్థానభ్రంశం చెందే ప్రజలు, ప్రభావిత ప్రజలు పర్యావరణ బృందాల వారికి ఏవేని సలహాలు, అభ్యంతరాలు, అభిప్రాయాలు, సూచనలు ఉన్నట్లయితే, వాటిని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి 30 రోజులలోగా ఆహ్వానింపబడుచున్నవి. అట్టి వ్యక్తులందరూ తమ సలహాలను వ్రాతపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి యొక్క దిగువ సంతకందారునకు సమర్పించుకొనవచ్చును లేదా బోర్డు యొక్క ఇ-మెయిల్ ee-mdk1-tspcb@telangana.gov.in కి పంపవచ్చును. ఆసక్తి గల వ్యక్తులు బహిరంగ విచారణ ప్రక్రియలో పైన తెలుపబడిన తేది మరియు ప్రదేశాలలో పాల్గొనవచ్చును.

గమనిక: బహిరంగ విచారణ యొక్క ప్రకటన EIA నోటిఫికేషను, 2006 యొక్క అనుబంధం-IV క్రింద జారీ చేయబడినది మరియు ఇట్టి వ్యయము ప్రాజెక్టు ప్రతిపాదకుల ద్వారా భరించబడును.

ప్రదేశము: సంగారెడ్డి
తేది: 29.03.2023
సం/- పర్యావరణ ఇంజనీరు,
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,ప్రాంతీయ కార్యాలయం-1, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా

DIPR.No.13992-PP/CL/Advt/1/2022-23 తేదీ: 29.03.2023

వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలు నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# పక్కదారి పడుతున్న పేదల బియ్యం!


దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలోకొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతోప్రవేశపెట్టిన ప్రజాపంపిణీవ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకొని దశాబ్దాల తరబడి కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదలకంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోననిపిస్తున్నది. అర్థాకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాదికోట్ల రూపాయలు సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. వ్యవస్థ రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓట్లను ఆకర్షించేందుకు ఉపయోగించుకోవడం రోజురోజుకు పెరుగుతున్నది. అసలు వాస్తవంగా ఎంతమంది పేదలున్నారో అంతుబట్టకుండాపోయింది. ఆపార్టీ, ఈపార్టీ అని తేడాలేదు. అధికారంలో ఉన్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డుల పంపిణీ చేసి మొత్తం పౌరసరఫరాల వ్యవస్థనే అస్తవ్యస్తం చేశారు. ఒకపక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వారిని దారిద్ర్యరేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్నట్లు అంకెలతోసహా వివరిస్తున్నా పెరుగుతున్న తెల్లకార్డులు, పుట్టుకొస్తున్న కుటుంబాల సంఖ్యచూస్తే ఈ నిధులు ఏమైపోతున్నాయోనన్న ఆందోళన కలగకతప్పదు. ప్రభుత్వ విధానాల్లోనే కాదు అమలులోకూడా లోపాలు ఉండడంతో ఈ పరిస్థితి దాపురిస్తుందనే ఆరోపణలు కొట్టివేయలేం. తెలుగు రాష్ట్రాల్లో పండుతున్న సన్నబియ్యాన్ని నిరుపేదలకు సబ్సిడీ మీద అందించగలిగితే చాలావరకు ఈ పథకం సార్థకమవుతుందని చెప్పొచ్చు. కనీసం సన్నబియ్యం ఇవ్వలేకపోయినా ఈ ప్రాంతాల్లో పండే దొడ్డు బియ్యాన్ని అయినా సరఫరా చేయగలిగితే కొంతలో కొంతవరకు ఉపయోగపడే అవకాశాలున్నాయి. కానీ ఎక్కడో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతున్న బియ్యాన్ని యేళ్ల కొద్ది నిల్వ చేసి ఇక్కడికి సరఫరా చేయడంతో ఆ బియ్యాన్ని తినేందుకు పేదలు అంతగా ఇష్టపడడం లేదు. ఫలితంగా కిలో ఐదు రూపాయలకు, పదిరూపాయలకు అమ్ముకుంటున్నారు. ఇలా ఎన్నోసార్లు పట్టుబడింది కూడా. తాజాగా బుధవారం తెలంగాణలోని పెద్దపల్లిజిల్లాలో గోదాము నుంచి బయలుదేరి రేషన్ షాపులకు అందించాల్సిన సబ్సిడీ బియ్యం లోడుతో ఉన్న ఐదు లారీలలో మూడు లారీలు మాత్రమే గమ్యస్థానానికి చేరాయి. మరో రెండు లారీలను దారిమళ్లించి నల్లబజారు లోకి చేర్చినట్లు విజిలెన్స్ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు కనుగొన్నారు. ఇప్పుడే కాదు ప్రతినెలా వేలాది క్వింటాళ్ల సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతున్నాయి. అయితే వీటిని రీసైకిలింగ్ చేసి మళ్లీ ప్రభుత్వానికి చేరుస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉన్న పౌరసరఫరాలశాఖ రాజకీయ సుడిగుండంలోపడి కొట్టుమిట్టాడుతున్నది. మన పెద్దలు ఎంతోముందుచూపుతో ఏర్పాటు చేసిన ఈ పౌరసరఫరాల విభాగం 1946 నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పనిచేస్తుండేది. 1952లో పౌరసరఫరాలశాఖ ఏర్పాటు అయినా 1958జులై ఒకటిన ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖగా ఆవిర్భవించింది. ఈ శాఖ రెవెన్యూబోర్డు విభాగంలోఉండేది. 1977లో రెవెన్యూబోర్డు రద్దుకావడంతో పౌరసరఫరాలశాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రారంభదశలో ఈ శాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా ఉన్నాక్రమేపీ విస్తరించి కనీసమద్దతు ధరకింద ఆహారధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యంపథకాల పంపిణీ, ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈశాఖ ప్రాముఖ్యతపెరిగింది. 1983లో రెండురూపాయలకు కిలోబియ్యం పథకంప్రవేశపెట్టిన తర్వాత ఈశాఖకు ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. కానీ కార్డుపంపిణీ, డీలర్ల నియామకం, పంపిణీలో రాజకీయజోక్యం పెరిగిపోవడంతో అవకతవకలకు, దుర్వినియోగానికి అంతులేకుండాపోతున్నది. ఇన్నేళ్లు జరిగినా కార్డుల వ్యవహారం ఇప్పటికీ గందరగోళంగానే ఉన్నది. లక్షలాది బోగస్ కార్డులున్నాయని, అప్పుడప్పుడు ఈబోగస్ కార్డులఏరివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా రాజకీయ కారణాలతో ముందుకు అడుగువేయలేకపోతున్నారు. కళ్లముందు జరుగుతున్న దోపిడీకి నిస్సహాయ సాక్షులుగా నేతలుంటున్నారు. అంతేకాదు కొందరు రాజకీయ నాయకులు, వారి అనుచరులు ఇందులో భాగస్వాములు కావడం కూడా మరొక కారణం కూడా చెప్పొచ్చు. ఇప్పటికైనా నేతలు మనస్సుపెట్టి ఆలోచించాలి. రాజకీయ అవసరాలకోసం ఎంతో పవిత్ర ఆశయంతో పేదలకు ఇంత అన్నం పెట్టే పథకాన్ని, ఈవ్యవస్థను అస్తవ్యస్తం చేయడం సమంజసంకాదు. ఇష్టాను సారంగా కార్డులు పంపిణీ చేయడంవల్ల ప్రజాభిమానం ఓట్లరూపంలో మారుతుందనుకోవడం కూడా పొరపాటే. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంతోపాటు అనేకజనాకర్షణ పథకాలుఅమలు చేస్తున్న తరుణంలోనే ఆనాటి ముఖ్య మంత్రి తెలుగుదేశం అధ్యక్షుడు ఎన్టీరామారావు పరాజయం పాలయ్యారు. నిజమైన అర్హులను నిర్ణయించిపేదలకు తెల్లకార్డులు ఇవ్వాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. కానీ నిరుపేదల పేర్లతో పెద్దలు, అనర్హులు, దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఒకపక్క కోట్లాది రూపాయలు అప్పుతెచ్చుకొని దానికి వేలాది కోట్ల రూపాయల వడ్డీచెల్లించుకుంటూ మరోకపక్క ఇంతపెద్దఎత్తున దుర్వినియోగానికి అనుమతించడం ఎంతవరకు సమంజసమో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

పేదరికం, అసమానతల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువకాలం మనజాలదు.



నెహ్రూ

ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం.అది ఓట్లను లెక్కించ గలదే కానీ దాని బరువును చూడ లేకపోవడం దాని దౌర్బల్యం.



విలియం రాల్ఫ్ ఇంగే

## ప్రజావాక్కు



### న్యాయానికి బలమిచ్చిన ప్రజా ఉద్యమం

ఇజ్రాయెల్ ప్రధాని నెతనాహ్యు దిగివచ్చి తన ప్రభుత్వం తలపెట్టిన న్యాయసంస్కరణల్ని తాత్కాలికంగానిలుపుదల చేయడం అక్కడిప్రజాఉద్యమ విజయం. న్యాయ సంస్కరణల పేరుతో ఆయన న్యాయ పాలికను గుప్పెట్లో పెట్టుకునే ప్రయత్నం చేశారు. న్యాయమూర్తుల నియామకం, కార్యనిర్వాహక వ్యవస్థ పైచేయిగా ఉండేలా మార్పులు, ప్రధానిని అవినీతి కేసుల్లో విచారించే అవకాశం లేకుండా చేయడం లాంటి నిర్ణయాలతో శాసనాన్ని అమలు చేయాలని భావించారు. వీటిపై సొంత కేబినెట్‌లోనే విమర్శలు రాగా, ఒక మంత్రిని ఉద్వాసన పలికారు. అయితే వేలాదిమంది పౌరులు ఉద్యమాన్ని వీధుల్లోకి తీసుకువచ్చి, ఉధృతం చేశారు. కార్మిక సంఘాలు, పౌరులు ఈ ప్రతిపాదనల్నిప్రభుత్వం విరమించకపోతే ఉద్యమ తీవ్రత పెంచనున్నట్లుస్పష్టంచేశారు. ప్రధాని వెనుకడుగువేసి తాత్కాలికంగా సంస్కరణల ప్రయత్నాలను ఆపివేస్తున్నట్లు ప్రకటించారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దగాపడిన దళితులు!

రాష్ట్రంలో గతనాలుగు సంవత్సరాలుగా దళితులపై హత్యలు, అఘాయిత్యాలు, దౌర్జన్యాలుపెరిగిపోతున్నాయి. సంవత్సరాల తరబడి సాగుచేసుకుంటున్న కొద్దిపాటి భూములను సైతంవారికి హక్కులు లేవని లాగేసుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడం వలన ఎక్కువగా నష్టపోతున్నది దళితులే. వాస్తవానికి గత ప్రభుత్వంలోవారికి ఎటువంటి అన్యాయం జరగకపోయినా అత్యాశకుపోయి, ప్రలోభాలకు లొంగివైకాపాకు బాహాటంగా మద్దతు పలికారు. చివరికి వారి మీదే ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారంటే ఇంకా వారికి రక్షణ ఎక్కడిది. ఒక దళిత ఎమ్మెల్యే ప్రాణహాని ఉంది, రాష్ట్రానికి రావడానికి భయపడుతున్నానంటుంటే రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

### గురుకుల నోటిఫికేషన్లపై నిర్లక్ష్యం!

ఎనభైవేల ఉద్యోగాలను భర్తీచేస్తామని గత సంవత్సరం మార్చి 9న అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడించి వాటిలో గురుకుల ఉపాధ్యాయులు 12వేలు టిఆర్టీద్వారా 12వేలు భర్తీ చేస్తామని వెల్లడించారు. కానీటీచర్ల బదిలీలు, ప్రమోషన్స్ పేరిట కాలయాపనచేస్తూ టిఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వల్ల నాలుగు లక్షలమంది ఉద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇప్పటికైనా టిఆర్టీ ప్రకటనలు విడుదల చేయాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### ఏది తప్పు? ఏది ఒప్పు?

రాష్ట్ర శాసనమండలికి జరిగినఎన్నికల్లో ఘోరపరాజయం తర్వాత వైకాపానేతలు ఎవరికి తోచిన ప్రకటనలు వాళ్లు చేస్తున్నారు. తాజాగా శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తాము తప్పులుచేశామని, ప్రజావిశ్వాసంకోల్పోయామని, తప్పులు సరిదిద్దుకుంటామని సెలవిచ్చారు. సరిదిద్దుకోవడానికి ఏది తప్పు, ఏదితప్పు కాదో వీరభద్రస్వామి ఎలా నిర్ధారించగలరు? ఉదాహరణకు శాసనమండలి రద్దు, ఆ తర్వాత రద్దు ఉపసంహరణ!అలాగే రాజధాని అమరావతేఅని ఎన్నికల సందర్భంలో చెప్పారు. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులన్నారు. శాసనసభలో తీర్మానంచేశారు. మరల ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. ఆపైన అదేఅంశంపై కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. న్యాయస్థానాల నుంచి గ్రామాల్లో నిరక్షరాస్యుల వరకు రాష్ట్రపాలనపై తీవ్రఅసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. దురహంకార పాలకులుతప్పులుదిద్దుకోకపోగా, మరిన్ని తప్పులు చేస్తున్నారు. ఇక రోజులు లెక్కపెట్టుకోవడం తప్ప వేరే మార్గం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మినీ ట్యాంక్‌బండ్‌లు

తెలంగాణ రాష్ట్రంలో కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన చెరువులు నేడు మిషన్ కాకతీయ పథకం ద్వారా అభివృద్ధి పరచడం జరిగింది. చెరువు కట్టలను వెడల్పు చేసి రవాణాపరంగా అభివృద్ధిపరచడం జరిగింది. పెద్దపెద్ద చెరువులను మినీ ట్యాంక్ బండ్‌ల తరహాలో అభివృద్ధిపరచవలసిన అవసరం ఉంది. చెరువు నీటిద్వారా వ్యవసాయరంగంలో పంటపొలాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. చేపల పెంపకం చేపట్టడం జరుగుతుంది. ఇంకాకొన్నిఅభివృద్ధికార్యక్రమాలకుమార్గంగా ఉంటాయి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### బిజెపి ఎత్తుగడలు

రాష్ట్రశాసనసభకు ఎన్నికలు జరగబోయే ముందుకవితపై ఇడిని ప్రయోగించి నోటీసులు పంపారు. ఢిల్లీకి పిలిపించి విచారణ కూడా జరిపారు. ఈపరిణామంతో కవిత, కెసిఆర్, కెటిఆర్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులందరూ ఉక్కిరిబిక్కిరి అవుతారని, వారిపై ప్రజలకు దురాభిప్రాయం ఏర్పడుతుందని ప్రచారం జరుగుతుంది. కెసిఆర్, కెటిఆర్‌లు మానసికంగా బలహీనమై ప్రచారంలో వెనుకబడిపోతారని తద్వారా ఎన్నికలలో లబ్ధిపొందవచ్చుననే దుష్టపన్నాగానికి వ్యూహ రచన చేసింది. బిజెపి. బిజెపి ఎత్తుగడ లను తిప్పికొట్టాలి. సంకల్పబలంతో ధైర్యంగా అడుగులు వేయాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసి రిజర్వేషన్ల అమలులో లొసుగులు!

*ఒక నాయకుడికి పదవి వస్తే ఆ నాయకుడి కులం మొత్తం ఉన్నతస్థాయికి వచ్చినట్లు లెక్కలు వేయడం పరిపాటి అయింది. ప్రగతి అనేది ప్రతిఇంట్లో జరగాలి. బిసిహక్కుల కోసం పోరాడుతున్నాం అని చెప్పుకునేవారు పదవులకోసం ఉద్యమాలను నీరుగార్చవద్దు. హక్కులను పరిరక్షించుకుంటూ మరిన్నిహక్కుల సాధనకై శ్రమించాలి. ప్రభుత్వాలు ఇస్తున్న ప్రయోజనాలు వినియోగించుకుని యువత ఉన్నత విద్యను అభ్యసించాలి. రాబోవుతరాలు మరింత ఉన్నతంగా ఉండేలా ప్రణాళికలు రచించుకోవాలి. అధికారపార్టీలు రాజకీయ ప్రయోజ నాలు పక్కనపెట్టి బిసిల దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలి.*

**జి.వి.సాయికుమార్ గుంత**

ఇటీవల పార్లమెంట్‌లో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సంబంధితశాఖ ఇచ్చిన సమాధానం చూశాక ఐఎఎస్, ఐపిఎస్ లాంటి ఆల్ ఇండియా సర్వీసెస్‌లో ఓబిసి, ఎస్సీ, ఎస్టీ వారి ప్రాతినిధ్యం ఎంత కింది స్థాయిలో ఉందో ఆ గణాంకాలు అద్దంపట్టాయి. గత ఐదేళ్లలో జరిగిన ఆల్ ఇండియా సర్వీసెస్ నియామకాల్లో ఓబిసి వారు కేవలం 15.92 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనదేశంలో ఓబిసిల సంఖ్య దాదాపు సగం ఉన్నప్పటికీ రాజకీయాల్లో, ప్రభుత్వ కొలువుల్లో వారి ప్రాతినిధ్యం నామమాత్రమే. జనాభాపరంగా ప్రజాస్వామ్య దేశంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న బిసిలు పదవుల అలంకరణలో మాత్రం నామమాత్రంగానే మిగిలిపోయారు. పదవులు దక్కాలి అంటే అగ్రవర్ణకులస్తుల వెనుక నిలబడి, వారి భజనచేస్తూ వారి ప్రాపకం పొందితేగాని సగటు బిసి నాయకుడికి పదవులు దక్కే పరిస్థితి లేదు. అదృష్టం కలిసొచ్చి మంత్రి పదవులు దక్కినప్పటికీ ప్రాధాన్యం లేని శాఖలను మోయాల్సిందే. ఇక ప్రభుత్వంలోని పరిపాలన విభాగంలో కూడా ఇదే తంతు. కీలక పదవులైన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, డిజిపి మొదలుగు స్థానాలు దాదాపు అందని ద్రాక్షనే. తోటి ఎస్సీ, ఎస్టీ వారు స్వాతంత్ర భారత తొలినాళ్లలోనే రిజర్వేషన్లు పొందినప్పటికీ ఓబిసిలు అవి పొందడానికి చాలా యేళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఓబిసిల రిజర్వేషన్ కల సాకారం చేసింది. దీనికొరకు అటు క్షేత్రస్థాయిలోను, ఇటు న్యాయపరంగాను పోరాడాల్సి వచ్చింది. 1990ల్లో మండల్ వ్యతిరేక ఉద్యమం, 2006లో రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం మొదలగునవి ఒబిసిల రిజర్వేషన్‌కి వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన ఉద్యమాలు. ఈ రిజర్వేషన్ల వలన మెరిట్ దెబ్బతింటుంది అంటూ ఆరోపణలు చేశారు. కానీ నాడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన వారే ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ డబ్ల్యూయస్ రిజర్వేషన్ వచ్చాక వాటిపై ఎటువంటి ఆందోళనలు, వ్యతిరేకత వ్యక్తం చేయకపోవడం గమనార్హం. ఇప్పటికీ ఇందిరాసహాని తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు అనే నిబంధన బిసిలు కోరుతున్న రిజర్వేషన్ శాతం పెంపునకు గుదిబండలాగా మారింది. జనాభాకి తగినట్లుగా రిజర్వేషన్ శాతం లేకపోవడం వలన ఈ రిజర్వేషన్ల ఉద్దేశం నెరవేరట్లేదు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన తరగతులు అయినప్పటికీ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వివిధ కొలువుల భర్తీ కొరకు నిర్వహించే పరీక్షల రుసుములు మాత్రం జనరల్ కేటగిరి వారితో సమానంగా ఉంటున్నాయి. బ్యాంక్ తదితర పరీక్షలు రాయాలి అంటే పరీక్ష రుసుములు వందల్లో చెల్లించాల్సిందే. మరోవైపు కట్‌ఆఫ్ మార్కులు పరిశీలిస్తే ఒబిసి వారికి, జనరల్ వారికి పెద్ద తేడా ఏముండదు. ఇంతకుముందు వరకు జనరల్ కేటగిరిలో భాగంగా ఉన్న ఈడబ్ల్యుయస్ వారి కట్‌ఆఫ్ మార్కులు ఒబిసి వారికంటే తక్కువ ఉండటం ఒబిసిలకు జరుగుతున్న అన్యాయానికి అద్దంపడుతుంది. ఇటీవల యస్.యస్.సి (స్టాఫ్ ఎలక్షన్ కమిషన్) నిర్వహించిన కీలకమైన సి.జి.యల్ పరీక్షలో కట్ ఆఫ్ సరళి పరిశీలిస్తే జనరల్ వారితో సమానంగా ఉన్నాయి. దీంతో కార్యాలయాల చుట్టూ తిరిగి ఓబిసి సర్టిఫికేట్ తీసుకుని పరీక్ష రాస్తే లాభం ఏమిటని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.





బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం బిసిల కులగణనతోనే మొదలు అవుతుంది. దీనిపై ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చ జరగడం శుభపరిణామం. 1931 తర్వాత బిసిల జనాభా గణాంకాలు అధికారికంగా సేకరించింది లేదు. మండల్ కమిషన్ ప్రకారం దాదాపు 52 శాతం ఉన్నారు. తొమ్మిది దశాబ్దాల క్రితం సేకరించిన బిసి జనాభా లెక్కలతో బిసిల ప్రాధికారత, సంక్షేమం రూపొందించే ప్రభుత్వ విధానాలు, పథకాలు పేపర్ల మీద అద్భుతంగా అనిపించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం విఫలమవుతున్నాయి. సరైన పథకాలు, విధానాలు రూపకల్పన జరగాలి అంటే వాస్తవ గణాంకాలు అత్యవసరం. అంతటి కీలక సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం గర్హనీయం. రాజకీయ ప్రయోజనాల కోసం బిసిల ప్రయోజనాలు తాకట్టు పెట్టకుండా తక్షణమే ఈ విషయమై చర్యలు చేపట్టాలి. మండల్ కమిషన్ ద్వారా బిసిలకు రిజర్వేషన్లు దక్కినప్పటికీ అవి విద్య, ఉపాధికే పరిమితం. రాజకీయాల్లో వీరు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత వర్గాలవారితో పోటీపడాల్సిందే. దీంతో రాజకీయంగా నిలదొక్కుకున్న బిసినేతలను వేళ్లపై లెక్కించవచ్చు. స్థానిక సంస్థలు ఎన్నికల రూపంలో ఈ కోరిక పాక్షికంగా నెరవేరినప్పటికీ రాష్ట్ర, జాతీయ స్థాయి చట్టసభల్లో ప్రవేశానికి మాత్రం బిఫామ్ పొందటం నుంచి ఎన్నికల్లో గెలిచేవరకు చెమటోడ్చాల్సిందే. దేశ జనాభాలో సగం ఉన్నప్పటికీ పార్లమెంట్‌లో వీరి ప్రాతినిధ్యం ఇరవై శాతానికి మించట్లేదు. ఈ పరిస్థితి మారాలి. అంటే రాజకీయాల్లో కూడా బిసిలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే సామాజిక న్యాయం వికసిస్తుంది. కేంద్ర బిసి జాబితాలో దాదాపు 2,500 కులాలు ఉన్నాయి. కాని కేవలం 13 కులాలు మాత్రమే ఈ ఓబిసి రిజర్వేషన్ల ఫలాలు అందుకుంటున్నాయి. ఈ పరిస్థితి మారాలి అంటే బిసి ఉపకులాల వర్గీకరణకు ఉద్దేశించిన జస్టిస్ రోహిణి కమిషన్ త్వరితగతిన నివేదిక ఇచ్చి, దాన్ని ప్రభుత్వం జాప్యం లేకుండా అమలు చేయాలి. బిసిలలో మేము ఎక్కువ, మీరు తక్కువ అనే భావనను తొలగిపోవాలి. బిసి కులాల మధ్య ఐక్యత లోపించడం వారి ప్రయోజనాల సాధనలో అడ్డంకిగా మారింది. అందరూ సోదరాభావంతో ఒకే గొడుగు కిందకి వచ్చి బిసిల హక్కులకై పోరాడాలి. ఇటీవల నారా లోకేష్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వలె బిసిలకు సైతం వేధింపుల నుంచి సంరక్షణ కొరకు ఒక బిసి అట్రాసిటీ చట్టం తెస్తామని హామీ ఇవ్వడం ఆహ్వానించదగినది. తాజా గణాంకాల ప్రకారం బిసిల సంపద కలిగి ఉండటంలో కూడా వెనుకబడే ఉన్నారు. వారి చేతుల్లోఉన్న సంపద కేవలం 20శాతం లోపే. స్వతహాగా కుల వృత్తులను జీవనాధారంగా కలిగి ఉండటంతో సంపాదన కేవలం ఇళ్లు గడవడానికే సరిపోతుంది. ఇక పెద్ద చదువులు చదివించడానికి ఆర్థిక కారణాలు అడ్డుకాగా, చదువుకుంటే ఉన్నతస్థితికి చేరుకోవచ్చు అని చాటిచెప్పిన వారు తమ ఇళ్లల్లో లేకపోవడం కూడా మరొక కారణమే. ఈ కారణం చేతనే బిసిలు పారిశ్రామికంగాను పెద్దగా ఎదగలేకపోయారు. 1991 ఆర్థిక సంస్కరణలు కూడా చేతివృత్తులను, కులవృత్తులను కోలుకోలేని దెబ్బతీశాయి. చౌక విదేశీ ఉత్పత్తులు ఇస్తున్న పోటీకి నిల్వలేకపోయాయి. దరిమిలా బిసిల పరిస్థితి పెనంనుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది. ఒక నాయకుడికి పదవి వస్తే ఆ నాయకుడి కులం మొత్తం ఉన్నత స్థాయికి వచ్చినట్లు లెక్కలు వేయడం పరిపాటి అయింది. ప్రగతి అనేది ప్రతి ఇంట్లో జరగాలి. బిసి హక్కుల కోసం పోరాడుతున్నాం అని చెప్పుకునే వారు పదవుల కోసం ఉద్యమాలను నీరుగార్చవద్దు. హక్కులను పరిరక్షించుకుంటూ మరిన్ని హక్కుల సాధనకై శ్రమించాలి. ప్రభుత్వాలు ఇస్తున్న ప్రయోజనాలు వినియోగించుకుని యువత ఉన్నత విద్యను అభ్యసించాలి. రాబోవు తరాలు మరింత ఉన్నతంగా ఉండేలా ప్రణాళికలు రచించుకోవాలి. అధికార పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి బిసిల దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలి. ●

# చుక్కల్ని అంటుతున్న మందుల ధరలు

**ఎం. సురేష్‌బాబు**

ఆకలేస్తే ఏం తినేటట్టు లేదు. అవసరం వస్తే ఏం కొనేటట్టు లేదు. చివరకు రోగమొస్తే మింగేందుకు ఏదీ దొరికేటట్టు కూడా లేదు. ఇది కేంద్రంలోని ప్రభుత్వపాలన తీరు. గడిచిన తొమ్మిదేళ్లలో దేన్నీ వదలకుండా ధరల్ని పెంచుతూపోయిన కేంద్రం ఇప్పుడు ఔషధాల ధరలకూ రెక్కల్ని తొడుగుతున్నది. నిత్యావసర మందుల ధరలు ఒక్కసారిగా 12.12 శాతం పెరగనున్నాయి. ఏప్రిల్ ఒకటి నుంచే ఈ పెంపు అమలులోకి రానుంది. ధరలు పెరిగే వాటిలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండెజబ్బులు, బిపి, చర్మ వ్యాధులు, అనీమియా, తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్, యాంటీఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి. తాజా పెంపు ప్రభావం జాతీయ నిత్యావసర మందుల జాబితాలోని 800కుపైగా మందులపై పడనుంది. 27 చికిత్సలకు సంబంధించి సుమారు 900 మిశ్రమాలలో వినియోగించే 384 పదార్థాల ధరలు 12 శాతం పెరిగినట్టు జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి (ఎన్‌పిపిఎ) వెల్లడించింది. కాగా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని బిలాయ్‌కి చెందిన కెమిస్ట్ పేర్కొన్నారు. ఔషధాల్లో వినియోగించే ముడిపదార్థాలు, ఏపిఐ(యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రెడియంట్స్) ధరలు బాగా పెరిగాయని, దీంతోపాటు సరుకు రవాణా, ప్యాకింగ్ ధరలు కూడా పెరిగాయని చెప్పారు. ఫలితంగా మందుల గరిష్ఠ అమ్మకం ధర (ఎంఆర్‌పి) 12 శాతం పెరగనున్నట్టు తెలిపారు. వచ్చే నెల మొదలు పెయిన్‌కిల్లర్ దగ్గర్నుంచి షుగర్, బిపి, గుండె ఇలా అత్యంత ప్రధానమైన ఆరోగ్యసమస్యలకు ప్రతి ఒక్కరిలో సర్వసాధారణంగా కనిపించే రుగ్మతలకు వాడే ప్రతిమందు గోళీ రేటు మండిపోతున్నది మరి. అసలే కరోనా దెబ్బకు కుదేలైన సగటు మనిషి బతుకుకు భరోసా లేకుండా ఏకంగా ఔషధాల ధరలను ఏప్రిల్ ఒకటి నుంచి 12 శాతానికిపైగా పెంచుతున్నది. డ్రగ్స్(ప్రైస్ కంట్రోల్) ఆర్డర్ 2013 ప్రకారం హోల్‌సేల్ ప్రైస్



ఇండెక్స్ సరళిని బట్టి ఈ ధరలు నిర్ణయించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మందుల ధరలు దాదాపు 60శాతం వరకు పెరిగాయి. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్, ఇతరత్రా కారణాలపేరిట కేంద్రం మందులధరలను యేటేటాపెంచుకుంటూ వస్తుంది. కరోనా సంక్షోభంలో మందులకు డిమాండ్ పెరిగిందని, ఉచిత వ్యాక్సినేషన్ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చయ్యాయన్న సాకుచెప్పి కిందటేడాది మందుల ధరలను 10.76శాతం పెంచిన కేంద్రం ఈసారి ఏకంగా 12.12 శాతం వడ్డించింది. జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి చరిత్రలో ఔషధ ధరలపై ఈ స్థాయిలో పెంపుదల ఇదే మొదటిసారి. జ్వరం మందులు, యాంటిబయోటిక్స్, అంటువ్యాధులు, గుండె సంబంధితవ్యాధులు, రక్తపోటు, డయాబెటిస్, చర్మవ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు, రక్తహీనత, రక్తప్రసరణ సంబంధిత జబ్బులు, క్షయ, వివిధ రకాల కేన్సర్లు, మినరల్, విటమిన్ తదితర గోళీలు మరో 800రకాలఅత్యవసర ఔషధాలు, మెడికల్ డివైజ్‌లున్నాయి. దేశ జనాభా 140కోట్లలో ఏదోవిధంగా మందులు వాడుతున్నవారు 126కోట్లు కుటుంబానికి ఐదుగురు చొప్పున లెక్కేసుకొంటే మొత్తం ఫ్యామిలీలు 25 కోట్లు. ఒక్కోకుటుంబం సగటున నెలకు మందులకోసంవెచ్చిస్తున్న మొత్తం 4000. దేశంలోని మొత్తం కుటుంబాలు మందుల కోసం నెలకు సగటు చేస్తున్న ఖర్చు రూ.లక్షకోట్లు. మందుల ధర12.12శాతం పెరగడంతో కుటుంబాలపై అదనంగాపడనున్న భారం12,120 కోట్లు. కార్పొరేట్ రుణాలనుఎడాపెడారద్దుచేస్తారు. ప్రజల సొమ్మును దోచుకునే వారికి అండగా ఉంటారు. సామాన్యుడి జీవితాన్ని ప్రభావితం చేసే దైనందిన అవసరాలైన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసరాలు, మందుల ధరలను ఎడాపెడాపెంచుతారు. అసలు సామాన్యుడు బతుకు ఈ దేశంలో దుర్భరంగా తయారయింది. మెడికల్ షాప్ నిర్వాహకులకు పెనుభారమే. ఆన్‌లైన్ లో మెడిసిన్ లభ్యమవుతుండటంతో ఇప్పటికే మెడికల్ షాపులగిరాకీ దెబ్బతిన్నది. ఆన్‌లైన్‌లోని మర్చంట్స్ షాప్ కిరాయి, సిబ్బంది ఖర్చు ఉండదు. అందుకే వాళ్లు డిస్కౌంట్లు ఇస్తారు. షాపులకు అలా కుదరదు. అయినప్పటికీ కస్టమర్లను ఆకట్టుకొనేందుకుకొంత మొత్తంలో డిస్కౌంట్ ఇస్తుంటారు. ఇప్పుడు ప్రభుత్వం మందులధరలను ఎడాపెడా పెంచితే కస్టమర్లతో పాటు మెడికల్ షాపులకు కూడా ఇబ్బందే. ఎందుకంటేవాళ్లు ఎక్కువ మొత్తంలో డిస్కౌంట్ అడిగే అవకాశమున్నది. ●

# నీటి సంరక్షణతోనే మానవజాతి మనుగడ

**డాక్టర్ పి.ఎస్.చారి**

మానవ మనుగడకు ఆర్థికాభివృద్ధికి, పర్యావరణానికి నీరు కీలకం. నీరు ఎండిపోయినప్పుడు, ప్రజలు తాగడానికి, కడగడానికి, లేదా పంటలకు ఆహారం ఇవ్వడానికి తగినంతగా పొందలేరు. ఆర్థిక క్షీణత సంభవించవచ్చు. సురక్షితం కాని నీరు ప్రాణాంతకం కావచ్చు. ముఖ్యంగా పేదలకు తగినంత నీరు పారిశుధ్యం సరఫరా చేయడంలో తగినంత పురోగతి లేదు. రెండు బిలియన్లకుపైగా ప్రజలు నీటిఒత్తిడి ఉన్నదేశాలలో నివసిస్తున్నారు. ఇది వాతావరణ మార్పు, జనాభా పెరుగుదల ఫలితంగా కొన్ని ప్రాంతాలలో తీవ్రతరం అవుతుందని భావిస్తున్నారు. 2050 నాటికి ఐదు బిలియన్ల ప్రజలులేదా ప్రపంచ జనాభాలో మూడింట రెండువంతుల మంది కనీసం ఒకనెల నీటి కొరతను ఎదుర్కొంటారు. సముద్రాలు, సరస్సులు, నదులు, ప్రవాహాలు, రిజర్వాయర్‌లు, హిమానీనదాలు, పోలార్‌ఐస్‌క్యాప్స్, భూగర్భజలాలు వంటివి అన్నిరకాల నీటి వనరులను కలిగి ఉంటాయి. మహాసముద్రాలు భూమి మొత్తం ఉపరితలంలో దాదాపు 70.8 శాతాన్ని ఆక్రమించాయని, హైడ్రోస్పియర్‌లో 97 శాతం ఉంటుందని అంచనా వేయబడింది. సముద్రపు నీటిలో లవణీయత ఉంది. కాబట్టి ఇది మానవ వినియోగానికి చాలా తక్కువ. దాదాపు రెండు శాతం నీటి వనరులు పోలార్ ఐస్ క్యాప్స్, హిమానీనదాల రూపంలో మిగిలి ఉన్నాయి. అందువల్ల మొత్తం నీటి వనరులలో ఒక శాతం మాత్రమే మానవ వినియోగానికి, ఇతర అవసరాలకు మంచినీరుగా అందుబాటులో ఉంది. భౌతిక రూపంలో ఇది నీటి ద్రవ (సాధారణ నీరు), నీరు ఘన (మంచు) నీటి వాయువు( నీటి ఆవిరి) అనే మూడు వేర్వేరు రూపాల్లో ఉంటుంది. మూడు భౌతిక స్థితులు ఇంటర్ కన్వర్టిబుల్, ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటాయి. భారతదేశం ప్రపంచ జనాభాలో 18 శాతం మందిని కలిగి ఉంది. కానీ నీటి వనరులలో కేవలం నాలుగుశాతం మాత్రమే ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత నీటి ఒత్తిడికి లోనవుతోంది. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి కేవలం 34 కోట్లుగా ఉన్న దేశ జనాభా నేడు 140 కోట్లకు చేరుకొని ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా మారింది. దేశ జనాభా పెరుగుదలతో నీటి వినియోగం కూడా అనూహ్యంగా పెరిగింది. ఒకపక్క అధిక జనాభా, మారుతున్న జీవనశైలి, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి, పట్టణీకరణ, పారిశ్రామికాభివృద్ధి వలన భారీ పరిణామంలో నీటి వినియోగం అవుతుండగా, యథేచ్ఛగా అడవుల నరికివేత, అంతరిస్తున్న జీవ వైవిధ్యం, పర్యావరణ అసమౌతుల్యం, వాహన కాలుష్యం, మరోపక్క నటి ఎద్దడి కారణమవుతున్నాయి. 2020 నాటికి 700 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2050 నాటికి 900 కోట్లకు పెరుగుతుందన్న అంచనానే తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. భారతదేశం వ్యవసాయా ధారిత అయినందున దేశ నీటి నిల్వలో అత్యధికంగా వినియోగిస్తు న్నది. ఒక అంచనా ప్రకారం



గృహ అవసరాలకు 4.9, పరిశ్రమలకు ఐదు శాతం, నీటిపారుదలకు 78 శాతం, విద్యుత్ ఉత్పత్తికి 4.1 శాతం ఇతరాలకు 8 శాతం నీటి వినియోగం కలదు. ప్రపంచ వర్షపాతంలో భారతదేశం దాదాపు నాలుగు శాతాన్ని అందుకుంటుంది. ప్రతి వ్యక్తికి సంవత్సరానికి నీటి లభ్యతపరంగా ప్రపంచంలో 133వస్థానంలో ఉంది. భారతదేశం మొత్తం పునరుత్పాదక నీటి వనరులు సంవత్సరానికి 1,897 చ.కి.మీలుగా అంచనా వేయబడ్డాయి. 1961లో వార్షిక తలసరి మంచినీటి లభ్యత 5,177 క్యూబిక్ మీటర్లు. ఇది 2001లో 1,869 క్యూబిక్ మీటర్లకు తగ్గింది. ఇది 2025లో 1,341 క్యూబిక్ మీటర్లకు మరింత పడిపోయే అవకాశం ఉంది. అది 1,140 క్యూబిక్ మీటర్లు. తలసరి స్థాయి వెయ్యి క్యూబిక్ మీటర్లకు మరింత పడిపోయే అవకాశం ఉంది. అది మొత్తం దేశం ఆరోగ్యం, ఆర్థిక కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని సాధారణంగా ఊహించబడింది. ఈ స్థాయిలో భారతదేశం 25 శాతం భౌగోళిక ప్రాంతంలో నీటి సంక్షోభం కనిపిస్తుంది. ఇది మొత్తం జనాభాలో 21 శాతం మందిని ప్రభావితం చేస్తుంది. ఇప్పటికే దేశం భౌగోళిక ప్రాంతంలో 5.5 శాతం, జనాభాలో 7.6శాతం మంది నీటి నిల్వలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. లభ్యత 500 క్యూబిక్ మీటర్ల కంటే తక్కువ ఉంది. భారతదేశంలో వ్యవసాయంపై జాతీయ కమిషన్ ప్రకారం సగటు వర్షపాతం 400 మిలియన్ హెక్టార్ మీటర్లు. అందులో 70 శాతం ఆవిరైపోతుంది. గృహ, పారిశ్రామిక అవసరాలకు నీటిపారుదల, నీటిని సద్వినియోగం చేసుకోవాలంటే ప్రాజెక్టులు నిర్మించాలి. 1951 నుండి 65 ప్రాజెక్టులు మాత్రమే పూర్తయ్యాయి. 181 ప్రాజెక్టుల నిర్మాణాలు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఇదికాకుండా నీటి వనరులు మరింత లభ్యత కోసం భారతదేశంలో ప్రాజెక్టుల ఆధునీకరణ కూడా అవసరం. నీటి చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం, నీటి కాలుష్యాన్ని నియంత్రించడానికి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి. చెట్ల పెంపకం నీటి వనరు లను నిల్వ చేయడానికి ఉపయోగపడుతుంది. వాటర్‌షెడ్ నిర్వ హణ కార్యక్రమాన్ని క్రమపద్ధతిలో నిర్వహించాలి. నీటి వినియో గంపై రైతుల్లో చైతన్యం తీసుకురావడం ప్రభుత్వ కర్తవ్యం. నీటి వనరులను శుద్ధి చేసే వినియోగం కోసం తిరిగి వినియోగించాలి. పర్యావరణ సమస్యలను సృష్టించకుండా ఆనకట్టల నిర్మాణం, తగిన నీటి విధానాన్ని అమలు చేయాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా అనువైన మార్పులు చేయాలి. నీటి వనరులను కాపాడేందుకు నదుల అనుసంధానం అవసరం. నీటి వనరుల కార్యక్రమం అమలుఓ స్వచ్ఛంద సంస్థలు ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రాలు, దేశాల మధ్య నీటి వనరుల వివాదాలు నీటి వనరుల సమాన సక్రమ వినియోగం కోసం సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్ తరాలకు నీటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి భారీ ప్రకటనలు ఇవ్వాలి. ఈ భూమిపై నీరు అనివార్యమైన సహజ వనరు. కాబట్టి నీటి వనరులను నిలబెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. జనాభా పెరుగుదల కారణంగా నీటి వనరుల వినియోగం కూడా పెరుగుతుంది. నీటి డిమాండ్‌ను తీర్చడానికి అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను క్రమపద్ధతిలో ఉపయోగించుకోవాలి. పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వాలు సరైన చట్టాలను రూపొందించాలి. తగిన నీటి విధానాన్ని అనుసరించడం ద్వారా సుస్థిరత నీరు సాధ్యమవుతుంది. ●

# పాకిస్థాన్‌లో దారుణ పరిస్థితులు 'ఫ్రీ' పిండి కోసం తొక్కిసలాట

## పండుగ పూట 11 మంది మృత్యువాత

**ఇస్లామాబాద్, మార్చి 30:** దాయాది దేశం పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మునిగిపోయింది. తినడానికి తిండి లేక పాకిస్థాన్ ప్రజలు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇక ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పిండిని తీసుకోవడానికి జనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట జరిగి ఓ మహిళ సహా 11 మంది మృత్యువాతపడ్డారు. దీనికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో



చక్కర్లు కొడుతోంది. వివరాల ప్రకారం, ఆర్థిక సంక్షోభం కారణంగా ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోవడంతో పాకిస్థాన్ ప్రజల పరిస్థితి దారుణంగా తయారైంది. సామాన్యులు తమ కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పిండిని తీసుకోవడానికి జనం ఒక్కసారిగా ఎగబడ్డారు. ఉచితంగా గోధుమ పిండిని సరఫరా చేసేందుకు వస్తున్న ఓ ట్రక్కుపైకి జనాలు ఎగబడ్డారు. రన్నింగ్‌లో ఉన్న ట్రక్కుపైకి ఎక్కి బస్తాల కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తొకిసలాట జరిగింది. ఈ కారణంగా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పంజాబ్‌లోని సహివాల్, బహవాల్‌పూర్, ముజఫర్‌గఢ్, ఒఖారా ప్రాంతాల పోటు, ఫైసలాబాద్, జెహానియాన్, ముల్తాన్ జిల్లాల్లో తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 60 మందికిపైగా గాయపడ్డారని వెల్లడించారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం 50 యేళ్ల రికార్డుస్థాయికి చేరింది. దీంతో నిత్యావసరాల ధరలు చుక్కలను అంటుతున్నాయి. అయితే పవిత్ర రంజాన్ మాసం కావడంతో ప్రజలు తమకు కావాల్సిన వస్తువులను కొనకుండా ఉండలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ధరాభావం నుంచి కొద్దిగానైనా ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా గోధుమ పిండిని సరఫరా చేస్తున్నది. దీంతో ఇలా తొక్కిసలాట జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

# అంతర్గత వ్యవహారాల్లో విదేశీ శక్తులను ఆహ్వానిస్తున్న కాంగ్రెస్



## అదానీ అంశం పక్కదారిపట్టించేందుకే బిజెపి తప్పుడు ఆరోపణలు

## జర్మనీ విదేశాంగప్రతినిధి వ్యాఖ్యలపై కాంగ్రెస్, బిజెపి ట్వీట్ల వార్

**న్యూఢిల్లీ, మార్చి 30:** క్రిమినల్‌పరువునష్టంకేసులో రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు,వెనువెంటనే లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు అంశాలపై జర్మనీ విదేశాంగ చేసిన వ్యాఖ్యలపై ఇపుడు బిజెపి, కాంగ్రెస్‌లలో పోరాటంనడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ విదేశీ శక్తులను భారత్‌లోజోక్యంకోసం ఆహ్వానిస్తోందంటూ అధికార పార్టీనేతలు ఆరోపిస్తే ప్రధాన అంశాలను పక్కదోవ పట్టించేందుకు అర్థరహితమైన ఆరోపణలుచేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ ఘాటుగా కౌంటర్ ఇస్తోంది. సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ తన ట్విట్టర్‌లో జర్మనీ విదేశాంగశాఖకు, డచ్ విల్లే పత్రిక ప్రధాన అంతర్జాతీయవ్యవహారాల సంపాదకునికి ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్‌చేసారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు విషయంలో భారత్‌లోప్రజాస్వామ్యం రాజీపడుతోందన్న సందేహాలు ఉత్పన్నం అవుతున్నాయని, వాకర్ అందులో ట్వీట్‌చేసారు. అలాగే జర్మనీ విదేశాంగశాఖప్రతినిది కూడా గాంధీ అనర్హతవేటుపై స్పందించిన విడియోను తన ట్వీట్‌కు జతచేసారు. ఈ ట్వీట్‌ను దిగ్విజయ్ రీట్వీట్‌చేసి స్పందించారు. భారత ప్రతిపక్ష రాజకీయ నాయకుడు రాహుల్‌గాంధీపై మొదటిసారి విధించిన తీర్పును పరిశీలించామని, అలాగే ఆయన పార్లమెంటు సభ్యత్వంపై వేసిన అనర్హత వేటును కూడా పరిగణనలోనికి తీసుకున్నట్లు వ్యాఖ్యలుచేసారు. మాపరిజ్ఞానం మేరకు గాంధీకి అప్పీలుచేసే అవకాశం ఉంది. తీర్పుపై అప్పీలుచేస్తున్నట్లు కూడా వెల్లడి అయింది. ఈ తీర్పు నిలబడుతుందా లేదా అన్నది అప్పీలులోనే తెలుస్తుంది. ఆ తర్వాత ఈ సస్పెన్షన్ ఉత్తర్వులకు ఎలాంటి ఆధారాలు ఉండవని ఆయన చెపుతున్న ట్వీట్‌ను కూడా పొందుపరిచారు. భారత్‌లో రాహుల్ గాంధీపై చర్యలకు న్యాయవ్యవస్థ స్వతంత్రత, ప్రాథమిక ప్రజాస్వామ్యా మౌలిక సూత్రలు సమానంగా వర్తిస్తాయని ఈ విదేశాంగప్రతినిధి పేర్కొన్నారు. ఈ ట్వీట్లపై బిజెపి నేతలు కాంగ్రెస్‌పార్టీ, దిగ్విజయ్‌సింగ్‌లపై నిప్పులు చెరిగారు. పార్టీ విదేశీ జోక్యాన్ని ఆహ్వానిస్తోందని, అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం సహించేదిలేదని ప్రకటించారు. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్‌రిజిజు దిగ్విజయ్‌ట్వీట్‌ఖు స్క్రీన్‌షాట్‌పెడుతూ విదేశీ శక్తులను భారత్ అంతర్గత వ్యవహారాల్లోకి జోక్యంకోసం ఆహ్వానించినందుకు రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్‌చేసారు. విదేశీ శక్తు ప్రమేయంతో న్యాయవ్యవస్థ ప్రభావితం కాబోదని, విదేశీ ప్రమేయం ఎంతమాత్రం భారత్ సహించదంటూ ట్వీట్‌చేసారు. రిజిజు ట్వీట్‌పై కాంగ్రెస్ మీడియా అధినేత పవన్‌ఖేరా మరో ఘాటయిన కౌంటర్ ఇచ్చారు. ప్రధాన అంశంనుంచి పక్కదారిపట్టిస్తారెందుకని ప్రశ్నించారు. ప్రధాని మోడీజి రాహుల్‌గాంధీ ఆదానిపై వేసిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేకపోతున్నారని, పైగా ఈ అంశంనుంచి ప్రజలను తప్పుదారిపట్టించేందుకు అనవసర రాద్ధాంతంచేస్తున్నారని చెపుతూ ముందు ఆప్రశ్నలకు సమాధానం చెప్పండని ఖేరా పేర్కొన్నారు. బిజెపి ఐటి చీఫ్ అమిత్ మాలవీయ కూడా ఇదేవిధంగా స్పందించారు. అంతర్గత వ్యవహారాల్లో విదేశీ శక్తులను ఆహ్వానిస్తున్నారంటూ దుయ్యబట్టారు.

రాహుల్‌గాంధీ ఇటీవలేయూరోప్, అమెరికాల జోక్యం కోరారని, ఇపుడు దిగ్విజయ్‌సింగ్ జర్మనీని ఆహ్వానిస్తున్నారంటూ ఎద్దేవాచేసారు. బిజెపి ప్రతినిధి జైవీర్‌షెర్గిల్ కూడా కాంగ్రెస్‌నేతల వ్యాఖ్యలు, ట్వీట్లపై ధ్వజమెత్తారు. భారత ఓటర్లు తిరస్కరిస్తే ఇపుడు విదేశీ శక్తుల ప్రమేయం ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ వాస్తవ చిత్రం ఏమిటోప్రజలు గ్రహించారన్నారు. అంతకుముందు అమెరికా విదేశాంగప్రతినిది కూడా రాహుల్‌గాంధీ కోర్టు కేసును అమెరికా నిశితంగాపరిశీలిస్తున్నదని అన్నారు.



# పెరుగు ప్యాకెట్లపై హిందీ పేరు నిర్ణయంపై వెనక్కి తగ్గిన ఎఫ్ఎస్ఎస్ఎఐ

## తమిళనాట తీవ్ర ఆగ్రహంతో దారికొచ్చిన కేంద్ర సంస్థ

**చెన్నై, మార్చి 30:** పెరుగు ప్యాకెట్లపై హిందీ భాషను తప్పనిసరిగా వాడాలన్న నిర్ణయంపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) వెనక్కి తగ్గింది. తమిళనాడులో ఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో ఎఫ్ఎస్ఎస్ఎఐ తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఇటీవల తమిళనాడు మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్‌కు పెరుగు ప్యాకెట్ల విషయంలో కొన్ని ఆదేశాలు జారీ చేసింది. పెరుగు ప్యాకెట్లపై ఇంగ్లీష్‌లో ఉన్న కర్డ్, తమిళంలో ఉన్న 'తయిర్' పేర్లను తొలగించి, హిందీ పేరు 'దహీ' ఉపయోగించాలని ఆదేశించింది. ఒక్క పెరుగు విషయంలోనేగాక, నెయ్యి, చీజ్‌లాంటి డైరీ ఉత్పత్తుల పేర్లను కూడా ఇలాగే హిందీలోకి మార్చాలని ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆదేశించింది. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆదేశాలపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌సహా పలువురి నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. 'హిందీని బలవంతంగా మాపై రుద్దాలనే వారి పట్టుదల మరింత పెరుగుతోంది. చివరకు పెరుగు ప్యాకెట్‌పైనా మా సొంత భాషలో ఉన్న పేరును మార్చేసి హిందీలో రాయమని చెబుతున్నారు. మాతృభాషల పట్ల ఇలాంటి నిర్లక్ష్యం తగదు. దీనికి బాధ్యులైనవారిని దక్షిణాది శాశ్వతంగా బహిష్కరిస్తుంధ్ని అని స్టాలిన్ మండిపడ్డారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ప్రాంతీయ భాషలను ప్రోత్సహించాలన్న ప్రధాని మోడీ విధానాలకు ఇది విరుద్ధంగా ఉంది. ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాల్షి అని అన్నామలై డిమాండ్ చేశారు. మరోవైపు తాము 'దహీ అనే హిందీ పేరును వినియోగించమని తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సమాఖ్య స్పష్టం చేసింది.

# అబూదాబి యువరాజుగా షేక్ ఖాలేద్



**దుబాయి, మార్చి 30:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు తన వారసుడిని ప్రకటించారు. అబూదాబి క్రౌన్‌ప్రిన్స్‌గా తన కుమారుడు షేక్ ఖాలేద్‌ను అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్‌నహ్యాన్ ప్రకటించారు. ఎమిరేట్స్ రాజధాని అబూదాబిలో ఎమిరేట్స్ అధ్యక్షుడు పలు కీలక పదవుల్లో నియామకాలు కూడా వెల్లడించారు. ఎంబిజడ్‌గా పిలువబడే షేక్ మహ్మద్ అబూదాబి పాలకునిగా కూడా కొనసాగుతున్నారు. ఆయన సోదరుడు షేక్ మన్సూర్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌ను యుఎఇకి ఉపాధ్యక్షుడిగాప్రకటించారు. అలాగే దుబాయి పరిపాలనకుడు షేక్ మహ్మద్‌బిన్ రషీద్ ఆల్‌మఖ్తూమ్‌కు కూడా పదోన్నతి కల్పించారు. అధ్యక్షుడి ఇద్దరు సోదరులు షేక్ తనహూమ్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్, హాజ్జాబిన్ జాయాద్ అల్‌నహ్యాన్‌లను అబూదాబి డిప్యూటీ రూలర్లుగా ప్రకటించారు. అబూదాబి రూలర్‌గా ఉన్న ఎంబిజడ్ తర్వాత యుఎఇ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. యుఎఇ సమాఖ్యలోని ఏడుగురు పరిపాలకులు ఈగ్రూప్‌లో ఉంటారు. గత ఏడాదిమేనెలలోనే ఆయన సోదరుడు షేక్ ఖలీఫా బిన్ జాయేద్ మరణం తర్వాత ఎంబిజడ్ రూలర్, అధ్యక్షుడిగా వెలుగులోకి వచ్చారు. తెరవెనుక పాలన వ్యవహారాలన్నీ గతంలో ఆయనే చూసేవారు. మధ్యప్రాచ్యం పునఃసమన్వయానికి కీలకపాత్రపోషించారు. ఇజ్రాయిల్‌తో కొత్త యాంటి ఇరాన్ సమీకరణాలుకూడా అప్పుడే సృష్టించబడ్డాయి. అబూదాబి అనేక సావరిన్ వెల్త్‌ఫండ్స్ కూడా పర్యవేక్షిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నులైన ఇన్వెస్టర్లు ఇక్కడ ఉన్నారు. అంతేకాకుండా రెండు అతిపెద్ద ప్రభుత్వ ఫండ్స్‌ను ప్రక్షాళనచేసింది. యుఎఇ జాతీయ భద్రతా సలహాదారు షేక్ తనహూమ్ సెక్యూరిటీ వ్యవహారాలతోపాటు మొత్తం వాణిజ్యసామ్రాజ్యంకూడా పర్యవేక్షిస్తారు. అబూదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఆయన్ను అధ్యక్షుడు ఎంబిజడ్ నియమించారు. అంతేకాకుండా ఎమిరేట్స్‌లోని మూడో అతిపెద్ద ఫండ్‌కు ఆయన ఛైర్మన్‌గాకూడా కొనసాగుతారు. అలాగే మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్‌క్లబ్ యజమానిగా షేక్ మన్సూర్‌స్థానంలో ఇపుడు ఎంబిజడ్ వచ్చారు. అబూదాబి రెండో అతిపెద్ద ప్రభుత్వ ఫండ్ ముబాదాలాకు ఛైర్మన్‌గాకూడా కొనసాగుతారు.

# భారత్, పాక్ సరిహద్దుల్లో భారీ పేలుడు

## గాలింపుల్లో గ్రెనేడ్ స్వాధీనం

**కతువా(జమ్ము), మార్చి 30:** జమ్ముకాశ్మీర్‌లోని కతువాజిల్లాలో ఉన్న భారత్ పాకిస్థాన్ సరిహద్దువద్ద శక్తివంతమైన పేలుడు సంభవించడంతో సరిహద్దు అధికారులు అప్రమత్తం అయ్యారు. హీరానగర్‌లో జరిగిన ఈ పేలుడుతో చుట్టుపక్కల మొత్తం గాలించిన బల గాలకు ఒక గ్రేనేడును కూడా స్వాధీనంచే సున్నారు. కేవలం స్థానికులను భయకంపితులు చేసేందుకే ఈ భారీ పేలుడునుసృష్టించారని అధికారులు పేర్కొంటున్నారు. జమ్ము అదడపుడిజిపి ముఖేష్ సింగ్ మాట్లాడుతూ పేలుడు తరహా భారీ శబ్దం బిపిపి సన్యాల్‌ప్రాంతంలో వినిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారన్నారు. హీరానగర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్దనే ఈ పేలుడు జరిగిందన్నారు. సమాచారం అందిన వెంటనే ఎస్ఎస్‌పి శివదీప్ సింగ్ జామ్‌వాల్ ప్రాంతానికి వెళ్లారని, తనిఖీలుప్రారంభించారన్నారు. ఆప్రాంతంలోనే ఒక శక్తివంతమైన గ్రేనేడ్‌ను స్వాధీనం చేసుకున్నామని,గాలింపు కొనసాగుతోందన్నారు. రాత్రి వేళ 9.30 గంటలప్రాంతంలో భారీ పేలుడు వచ్చిందని, బాంబ్‌స్క్వాడ్ టీమ్ ఆప్రాంతంలో నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించిందని ఎస్ఎస్‌పి తెలిపారు. సెక్యూరిటీ దళాల ఉనికిని గుర్తించేందుకే ఈగ్రేనేడును ఈప్రాంతంలో వదిలి వెళ్లినట్లు భావిస్తున్నామని ఎస్ఎస్‌పి తెలిపారు. పోలీస్‌పోస్టుకు సమీపంలో ఈపేలుడు జరిగిందని, పోస్టు లక్ష్యంగా పేలుడు జరిగినట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. ముందురోజు మా బలగాలు ఈప్రాంతంలో గాలించాయని, అందువల్లనే ఒక గ్రేనేడ్‌ను వదిలి ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాతనే శక్తివంతమైన పేలుడు జరిగిందన్నారు. ఇప్పటివరకూ ఎలాంటిగాయాలు లేవని, గాలింపును మరింత ముమ్మరంచేసామన్నారు. సరిహద్దుల్లో చొరబాట్లకోసమే ఈ పేలుడు జరిగి



ఉంటుందన్న కోణంలోకూడా దర్యాప్తు చేస్తున్నామన్నారు. సనియాల్‌గ్రామ నివాసి, బిడిసి ఛైర్మన్ రామ్‌లాల్ కాలియా మాట్లాడుతూ బోర్డర్‌పోస్టుకు 300 మీటర్ల దూరంలోని వ్యవసాయ క్షేత్రంలో ఈపేలుడు సంభవించిందని సమాచారం పోలీస్‌పోస్టుకు తెలిపినట్లు చెప్పారు. గంటనర్నకే ఆప్రాంతానికి చేరుకుని దర్యాప్తుచేస్తే వ్యవసాయ క్షేత్రంలో పెద్ద గుంత పడినట్లు గుర్తించామని ఎస్ఎస్‌పి తెలిపారు.

# హెచ్‌వన్‌బి వీసాదారులకు గుడ్‌న్యూస్ జీవిత భాగస్వాములు ఉద్యోగం చేయొచ్చు!




**వాషింగ్టన్, మార్చి 30:** అమెరికాలో హెచ్‌వన్‌బి వీసాతో ఉద్యోగం చేస్తున్న వారికి గుడ్‌న్యూస్. ఈ వీసాదారుల భాగస్వాములు కూడా అమెరికాలో ఉద్యోగం చేయొచ్చని అక్కడి న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వేలాదిమంది భారతీయులకు ప్రయోజనం కలుగనుంది. భారతీయులతో పాటు అమెరికాలో పనిచేస్తున్న విదేశీయులు అందరికీ ఈ తీర్పు మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో పనిచేసే విదేశీ నిపుణులకు ఇచ్చే వీసానే హెచ్‌వన్‌బి ఈ వీసాతో అమెరికాలో అడుగుపెట్టే ఉద్యోగస్తులు తమ భాగస్వాములను కూడా తీసుకెళ్లొచ్చు. వారికి అమెరికా ప్రభుత్వం హెచ్ 4 వీసా ఇస్తుంది. ఈ హెచ్4 వీసాతో అమెరికాలో ఉంటున్నవారు నిబంధనల ప్రకారం, ఉద్యోగం చేయడానికి అవకాశం లేదు. అయితే బరాక్ ఒబామా హయాంలో ఈ రూల్స్‌కు సవరణలు చేశారు. దీంతో వేలాది మంది హెచ్‌ఓ వీసాదారులు ఉద్యోగం చేసే వీలు కలిగింది. ఒబామా సర్కారు నిర్ణయాన్ని 'సేవ్ జాబ్స్ యుఎస్ఎ' సంస్థ కోర్టులో సవాల్ చేసింది. హెచ్ 4 వీసాదారులకు ఉద్యోగం చేసే అవకాశం కల్పించడం వల్ల అమెరికా పౌరులు నష్టపోతున్నారని, వారి ఉద్యోగాలను ఈ హెచ్ 4 వీసాదారులు లాక్కుంటున్నారని వాదించింది. దీనిపై అమెజాన్, ఆపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్ తదితర అంతర్జాతీయ కంపెనీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. కోర్టులో ప్రతివాదులుగా తమ వాదనలు వినిపిస్తూ, హెచ్4 వీసాదారులకు

# ఒక్కరోజులో కరోనా కేసులు 3008, మృతి ఆరుగురు - దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,12,692

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3008 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,12,692కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,68,321 మంది కోలుకోగా 13,509 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,862కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,42,992కి చేరగా,79,92,045 మంది వరకు కోలుకున్నారు. 1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,35,264కి చేరింది. అందులో 67,60,258మంది కోలుకున్నారు. 71,617మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,815కి చేరింది. అందులో 40,35,586 మంది కోలుకున్నారు. 40,322మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,528కి చేరింది. అందులో 35,57,789 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# రాహుల్ గాంధీపై దావా వేస్తా: లలిత్ మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 30:** మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యల కారణంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఇలాంటి సమయంలో ఐపిఎల్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ రాహుల్‌పై తీవ్రంగా మండిపడ్డారు. మనీలాండరింగ్ వ్యవహారంలో తనపై అసత్య, నిరాధార ఆరోపణలు చేస్తున్నందుకు గానూ, కాంగ్రెస్ నేతపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ మేరకు వరుస ట్వీట్లలో రాహుల్, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. 'నేను న్యాయప్రక్రియ నుంచి పారిపోయానని గాంధీ మద్దతుదారులు, ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకు? ఎలా? రాహుల్ గాంధీ మాదిరిగా, ఇప్పటి వరకు నేను ఏ కేసులోనైనా దోషిగా తేలానా? ప్రతిపక్ష నేతలు ఏమీ చేయలేక ఇలా అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఇప్పుడు సామాన్య పౌరుడు కూడా అర్థం చేసుకోగలడు. ఈ తప్పుడు ఆరోపణలకుగానూ రాహుల్‌కు వ్యతిరేకంగా నేను యూకే కోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నా. అప్పుడైనా ఒక బలమైన ఆధారాలతో రావాల్సి ఉంటుంది. అవి దొరక్క ఆయన ఫూల్ అవడం నేను చూస్తాను. గాంధీ కుటుంబానికి సన్నిహితులైన చాలా మంది కాంగ్రెస్ నేతలకు విదేశాల్లో ఆస్తులున్నాయి. మీ అసత్య ఆరోపణలతో ప్రజలను తెలివితక్కువ వారిని చేయలేరు. తాము మాత్రమే ఈ దేశాన్ని పాలించేందుకు అర్హులమని గాంధీ కుటుంబం భావిస్తోంది" అని లలిత్ మోడీ ఘాటు విమర్శలు చేశారు. గత 15 యేళ్లలోనే నేను ఒక్క రూపాయి కూడా అక్రమంగా దోచుకున్నట్లు ఇప్పటి వరకు నిరూపణ కాలేదు. అయితే నిజమేంటంటే, దాదాపు 100 బిలియన్ డాలర్లను సంపాదించి పెట్టిన ప్రపంచంలోనే అత్యంత గొప్ప క్రీడా టోర్నీని నేను నిర్వహించాను. 1950 నుంచి కాంగ్రెస్ ఈ దేశం కోసం చేసిన దానికంటే ఎక్కువగా, వారి ఊహలకు మించి మోడీ కుటుంబం ఈ దేశానికి సేవ చేసింది. నేను కూడా ఎక్కువే చేశాను.

# నిర్మలాజీ.. మీరు గ్రేట్! - పాప కోసం రూ.7లక్షలు వదిలేశారు: శశిథరూర్



**న్యూఢిల్లీ, మార్చి 30:** కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ట్విట్టర్ వేదికగా ఒక గుడ్‌న్యూస్‌ను పంచుకున్నారు. అలాగే ఆ మంచికి కారణమైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. అరుదైన కేన్సర్‌తో బాధపడుతోన్న ఒక చిన్నారికి మంత్రి అందించిన తోడ్పాటే థరూర్ స్పందనకు కారణమైంది. అది ఏంటంటే.. కొద్దిరోజుల క్రితం నావద్దకు ఒక యువజంట వచ్చింది. వారి కుమార్తె నిహారిక అరుదైన కేన్సర్‌తో బాధపడుతున్నట్లు చెప్పారు. ఆమె చికిత్సకు వాడే ఒక ఇంజెక్షన్ ఖరీదు రూ.65 లక్షలు. ఆ మొత్తాన్ని క్రౌడ్ ఫండింగ్, దాతల సహాయంతో ఎలాగోలా సమకూర్చుకున్నారు. అయితే దిగుమతి చేసుకున్న ఆ ఇంజెక్షన్‌కు అదనంగా రూ.ఏడు లక్షల జీఎస్‌టి పడుతుందని చెప్పారు. అంతమొత్తాన్ని తాము భరించలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ నా సహాయం కోరారు. ఈ విషయంపై నేను వెంటనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశాను. మానవతా సాయం కింద మినహాయింపు ఇవ్వాలని అందులో కోరాను అని థరూర్ తెలిపారు. అయితే నాకు మంత్రి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దాంతో ఆమెకు ఫోన్ చేసి, ఆ ఔషధం కస్టమ్స్ కస్టడీ నుంచి త్వరగా విడిపించాల్సిన ఆవశ్యకతను, ఆలస్యమైతే ఆ మందు పాడవుతుందని చెప్పాలని నిర్ణయించుకున్నాను. ఈ క్రమంలో మరోసారి ఆ లేఖను పంపగా, అరగంటలో సమాధానం వచ్చింది. ఆమె సెక్రటరీ నాకు ఫోన్ చేశారు. మంత్రి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్‌తో మాట్లాడారని చెప్పారు. ఆ వెంటనే మార్చి 28 రాత్రి ఏడుగంటలకు వారికి జిఎస్‌టి మినహాయింపు లభించింది. ఈ చర్యతో ప్రజలకు ప్రభుత్వం, రాజకీయాలు, మానవత్వంపై ఉన్న నమ్మకాన్ని నిలిపిఉంచారు అంటూ మంత్రికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఇక చిన్నారి మోములో చిరునవ్వు కోసం కేంద్ర ఆర్థిక శాఖ రూ.7లక్షలు వదులుకుందని చెప్పారు. అలాగే గుడ్‌న్యూస్ స్టోరీ అంటూ ఈ వివరాలను వెల్లడించారు.

# ప్రపంచదేశాల్లో 63.36 కోట్లకుపెరిగిన కేసులు 68.29 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్ల వైరస్‌తోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా భారీ సంఖ్యలో నమోదవుతుండటంతోప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గురువారం నాటికి ప్రపంచంలో మొత్తం 63.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 68.29 లక్షలమంది చనిపోయారు. మరో 39,966 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6457 మందిపరిస్థిఇ ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.56 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 16.21 లక్షలమంది చనిపోయారు. మరో 7174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.11 కోట్లవరకూ కోలుకోగా మరో 28.30 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,568 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.52 లక్షల మంది చనిపోయారు. మరో 10,156 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,72,898 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,662 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,944 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఫోన్‌లో అశ్లీల దృశ్యాలు చూస్తున్న - బిజెపి ఎమ్మెల్యే వీడియో వైరల్

**అగర్తలా, మార్చి 30:** అసెంబ్లీలో కూర్చొని అశ్లీల దృశ్యాలను స్మార్ట్‌ఫోన్‌లో చూస్తూ బిజెపి ఎమ్మెల్యే ఒకరు దొరికిపోయారు. ఆయన వ్యవహారాన్ని చిత్రీకరించిన తోటి ఎమ్మెల్యే ఎవరో ఆ వీడియోను సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయింది. ప్రజా సమస్యలపై చర్చించాల్సినచోట ఆ ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న



తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిపురలోని బాగ్‌బస్సా నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఆ ఎమ్మెల్యే పేరు జాదవ్‌లాల్‌నాథ్. సభా కార్యకలాపాలు జరుగుతున్న సమయంలో ఆ ఎమ్మెల్యే అశ్లీల వీడియోలు చూడటం గమనార్హం. ఆయన వెనకాల కూర్చున్న ఎవరో ఆ దృశ్యాలను చిత్రీకరించినట్లు అర్థమవుతోంది. దీనిపై ఆ ఎమ్మెల్యే నుంచి వివరణ కోరినట్లు బిజెపి వర్గాలు తెలిపాయి. దీనిపై ఆ ఎమ్మెల్యే ఏం సమాధానం చెబుతారో చూడాలి. ఇలాంటివారు ఇతర రాష్ట్రాల్లోనూ గతంలో దొరికిపోయారు. 2012లో కర్నాటక అసెంబ్లీలో బిజెపికి చెందిన ఇద్దరు మంత్రులు అశ్లీల వీడియోలు చూస్తూ దొరికారు. దాంతో, వారిద్దరూ ఆ తర్వాత పదవులకు రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే, ఆ తర్వాత జరిగిన విచారణలో వారు ఎలాంటి తప్పూ చేయలేదని తేల్చారు.



# ఫిలిప్పైన్స్ నౌకలో అగ్నిప్రమాదం 31మంది మృతి

**మనీలా, మార్చి 30:** ఫిలిప్పైన్స్‌లో విషాదం చోటుచేసుకుంది. స్థానిక దీవుల మధ్య ప్రయాణించే ఓ నౌకలో అగ్ని ప్రమాదం జరగడంతో 31మంది మృతి చెందారు. మృతుల్లో ఆరు నెలల చిన్నారి కూడా ఉంది. దక్షిణ ఫిలిప్పైన్స్‌లోని బసిలాన్ ద్వీపం వద్ద బుధవారం రాత్రి ఎంవీ లేడీమేరీ జాయ్ 3 అనే ప్రయాణీకుల నౌకలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ప్రయాణీకుల్లో చాలామంది ఫెర్రీలోని కింది డెక్‌లో ఎసి క్యాబిన్స్‌లో నిద్రలో ఉన్నారు. అగ్ని ప్రమాదం జరిగిందని తెలియగానే..తప్పించుకునే క్రమంలో నీళ్లలోకి దూకారు. వారిలో 10మంది మృతి చెందారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని గురువారం తెల్లవారుజామువరకెల్లా మంటల్ని అదుపులోకి తెచ్చారు. నౌకలో పరిశీలించగా కాలిపోయినస్థితిలో 21 మృతదేహాలు లభించాయని కోస్ట్‌గార్డ్ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం నుంచి 35మంది సిబ్బందిసహా మొత్తం 230మంది ప్రాణాలతో బయటపడ్డారు.

# డికె శివకుమార్‌తో విభేదాలు లేవు సిఎం రేసులో నేనే ఉన్నా :సిద్ధరామయ్య



**బెంగళూరు, మార్చి 30:** కర్ణాటక అసెంబ్లీకి షెడ్యూల్ విడులయింది. మే 10న ఎన్నికలు జరుగనుండగా మే 13న ఫలితాలు వెలువడనున్నాయి. అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ సిఎం రేసులో ఉన్నారు. తాజాగా మీడియాతో సిద్ధరామయ్య మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవి కోసం తనతోపోటీ పడుతున్న డికె శివకుమార్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. తాను వందశాతం సిఎం అభ్యర్థినేనని అయితే ముఖ్యమంత్రి పదవి కోసం శివకుమార్ పోటీ పడుతున్నారని అన్నారు. సిఎం పదవికోసం తనతో పోటీ పడే వారితో తనకు ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. డికెతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని కాంగ్రెస్ ఎప్పుడూ ముందుగా ప్రకటించలేదన్నారు.



రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఎంపికైన హరిదాస్‌పూర్ గ్రామ ముఖచిత్రం

## ఫ్రెండ్లీ చైల్డ్ హరిదాస్‌పూర్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం

### అభినందించిన మంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి, మార్చి 30, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలంలోని హరిదాస్‌పూర్ ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు తెచ్చుకొని ఆదర్శంగా నిలిచింది. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ పాలక మండలి చిన్న పిల్లల సంరక్షణ, ఆడపిల్లల కొరకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేస్తున్నందుకు ఫ్రెండ్లీ చైల్డ్ పంచాయతీగా రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఈ సందర్భంగా హరిదాస్‌పూర్ గ్రామ ఐక్యత ఎన్నో గ్రామా లకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. పిల్లల సంరక్షణలో తోడ్పాటు నందిస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గం చొరవ అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని నిత్యం కొనసాగించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇందులో భాగస్వామ్యం అయిన గ్రామ ప్రజలకు, విశేషకృషి అందించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు మంత్రి హరీశ్‌రావు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## టిఎస్ ఆర్‌జెసి సెట్ దరఖాస్తు గడువు పెంపు

### ఏప్రిల్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల(రెసిడెన్షియల్) జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్-2023 పరీక్షకు దరఖాస్తు గడువును మరోసారి పెంచారు. టీఎస్ఆర్‌జేసీ సెట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 15 వరకు అవకాశం కల్పించినట్టు సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నట్టు గతంలో ప్రకటించినప్పటికీ .. దరఖాస్తు గడువును కాస్త ఏప్రిల్ 15 వరకు పొడిగించినట్టు తెలిపారు. ఏప్రిల్‌లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పరీక్షలను మే 6న నిర్వహించనున్నట్టు రమణ కుమార్ తెలిపారు. పెంచిన దరఖాస్తు గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

### టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను బర్తరఫ్ చేశాకే

## కమిషన్ పరీక్షలను నిర్వహించాలి

### పిడిఎస్‌యు విజృంభణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని బర్తరఫ్ చేసిన తరువాతనే కమిషన్ నుంచి పరీక్షల నిర్వహణ ప్రక్రియను ప్రారంభించాలని పీడీఎస్‌యూ విజృంభణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిషన్ చైర్మన్‌గా జనార్ధన్‌రెడ్డిని పదవి నుంచి తొలగించకుండా మళ్లీ యధావిధిగా పోటీ పరీక్షల తేదీలను ప్రకటిస్తుంటే లీకేజీ అంశాన్ని పక్కదారి పట్టించడానికే అని నిరుద్యో గులు భావించాల్సి వస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ బాబురావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ విమర్శించారు. ఎన్నో కలలతో ఉద్యోగాల కోసం, పస్తులుంటూ సన్నద్ధం అవుతున్న విద్యార్థుల మానసిక ధైర్యం దెబ్బతిని ఆత్మహత్యలకు దారితీసే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రశ్నపత్రాలను భద్రపరిచే అంశంలో నిర్లక్ష్యం వహించి 38 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన వారిపై చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని స్పష్టంగా అర్థం అవు తుందన్నారు. ప్రస్తుతం చిన్నాచితక ఉద్యోగులను అరెస్టు చేసి కేసును పక్క దారి పట్టించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మండిపడ్డారు. టీఎస్ పీఎస్‌సీ చైర్మన్‌ను బర్తరఫ్ చేసి ఆయనపై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను ఆదుకునే ప్రయత్నాలు చేయా లన్నారు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్‌తోపాటు కమిటీ సభ్యులను పూర్తిస్థాయిలో రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని బాబురావు, విజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎంసెట్‌కు 1.80 లక్షల దరఖాస్తులు

### ఇంజినీరింగ్‌కు 1.14 లక్షల మంది

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి దరఖాస్తులు లక్ష 80వేలు దాటాయి. ఇప్పటి వరకు 1,80,240 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్‌కు లక్ష 14వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 3 నుంచి ఎంసెట్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. గురువారం సాయంత్రం వరకు ఎంసెట్-2023కి 1,80,240 దరఖాస్తులు వచ్చినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు.
ఇందులో ఇంజనీరింగ్‌కి 1,14,989 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 65,033 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు రెండింటికి 218 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 2 వరకు స్వీకరించనున్నారు. ఎంసెట్ పరీక్షకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రూ. 500గా నిర్ణయించగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 7 నుంచి 9 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

## సహకార విద్యుత్ సంఘానికి రూ.347 కోట్ల బకాయిలు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** సహకార విద్యుత్ సరఫరా సంఘానికి కరెంటు నిమిత్తం 347 కోట్ల రూపాయల మేర బకాయిలు రావాల్సి ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ కార్యాలయాల నుండి 302 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఈ సహకార విద్యుత్ సరఫరా సంఘం పరిధిలో 255 గ్రామ పంచాయితీలు, వేములవాడ, సిరిసిల్ల మున్సిపాల్టీలు, 2.54 లక్షల వినియోగదారులు ఉన్నారు. వీరిలో నెల నెలా దాదాపు 1.60 లక్షల మంది వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లులు వసూలు అవుతాయి. గత ఏడాది బకాయిలు ఉన్న 2.91 లక్షల కనెక్షన్లకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ చేసినా సంబంధిత అధికారులు మాత్రం వాటిని పట్టించుకోలేదు. గ్రామపంచాయితీల వాటర్ వర్క్స్, వీధి లైట్ల బకాయిలు 164.94 కోట్ల రూపాయలు, వేములవాడ, సిరిసిల్ల మున్సిపాల్టీ నుండి 2 కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

# కేంద్ర గ్రాంట్లలో రాష్ట్రానికి నిరాశే

### రూ.41వేల కోట్లకు రూ.9,324 కోట్లే రాక
### రెవెన్యూ రాబడి రూ.1,33,850 కోట్లు
### వ్యయం రూ.1,55,770 కోట్లు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** కేంద్రం నుండి తెలంగాణకు వచ్చే నిధుల విషయంలో నిరాశనే మిగిల్చుతోంది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుండి రాష్ట్రానికి 41 వేల కోట్ల రూపాయల మేర వస్తాయని ప్రస్తుత వార్షిక బడ్జెట్‌లో అంచనాలు వేయగా, గత నెలాఖరు వరకూ కేవలం 4 శాతం మేర 9,324 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. ఇదే కాలానికిగాను బడ్జెట్ అంచనాల్లో 1,93,029 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేగా, ఇందులో 69 శాతానికి పైగా రాష్ట్ర ఖజానాకు చేరిన మొత్తం ఆదాయం 1,33,850 కోట్ల రూపాయలు గా నమోదైంది. ఇందులో పన్నుల ఆదాయం మాత్రం బడ్జెట్ అంచనాల్లో 90 శాతం అధికమించింది. వ్యయానికి సంబంధించి 1,55,770 కోట్ల రూపాయలుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయం, వ్యయానికి సంబంధించిన లెక్కలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ప్రభుత్వానికి సమర్పించింది.
ఈ నివేదిక ప్రకారం పన్నుల ద్వారా 1,26,606 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని వార్షిక బడ్జెట్ అంచనాల్లో పేర్కొనగా, 11 నెలల కాలానికి 89.75 శాతం మేర 1,13,634 కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానాకు సమకూరాయి. ఇందులో పన్నుల ద్వారా వచ్చే ఆదాయం గత నెలలోనే ఎక్కువగా వచ్చింది. డిసెంబరు నెలలో 11,213 కోట్ల రూపాయలు పన్నుల వసూళ్ల ద్వారా సమకూరగా, ఫిబ్రవరి నెలలో అది 11,436 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఈ విధంగా గత నెల వరకూ వచ్చిన మొత్తం పన్నుల ఆదాయం 1,26,606 కోట్ల రూపాయల్లో జీఎస్టీ ద్వారా 38,265 కోట్ల రూపాయలు, అమ్మకం పన్ను ద్వారా 27,132 కోట్ల రూపాయలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 12,843 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్ను కింద 15,913 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది.
అలాగే కేంద్ర పన్నుల్లో వాటా కింద 11,750 రూపాయలు, ఇతర పన్నుల ద్వారా 7,729 కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వానికి జమ అయ్యాయి. ఇక పన్నేతర ఆదాయానికి వస్తే వార్షిక అంచనా బడ్జెట్‌లో పేర్కొన్న దానిలో సగం కూడా సమకూరకపోవడం విశేషం. బడ్జెట్‌లో పన్నేతర ఆదాయం కింద 25,421 కోట్ల రూపాయల మేర అంచనా వేస్తే 43 శాతం చొప్పున 10,892 కోట్ల రూపాయలు వచ్చాయి. బహిరంగ మార్కెట్‌లో చేసిన అప్పుల విషయానికి వస్తే ఇబ్బడి ముబ్బడిగా రుణాలు తీసుకునే విషయంలో కేంద్రం అన్ని రాష్ట్రాలకు ఆర్థిక నియంత్రణకు ఆంక్షలు అమలు చేయడంతో ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం) పరిమితికి లోబడి ఫిబ్రవరి నెలాఖరు వరకూ 40,485 కోట్ల రూపాయలు సేకరించింది. కాగా ఖర్చులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గత నెలాఖరు వరకూ 1,55,770 కోట్ల రూపాయలు చేయగా, ఇందులో రెవెన్యూ వ్యయం 1,40,365 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. మూలధన వ్యయం 15,404 కోట్ల రూపాయలుగా నమోదయింది. రంగాల వారీగా వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటే సామాజిక రంగానికి 55,748 కోట్ల రూపాయలు, ఆర్థిక రంగానికి 54,938 కోట్ల రూపాయలు, సాధారణ రంగానికి 45,082 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఈ మొత్తం ఖర్చులో అప్పులకు అయ్యే వడ్డీల చెల్లింపుల నిమిత్తం 18,616 కోట్ల రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాల కింద 32,211 కోట్ల రూపాయలు, పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ల కింద 14,415 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ప్రభుత్వం వివిధ పథకాలకు ఇచ్చే రాయితీల నిమిత్తం 9,660 కోట్ల రూపాయలను వ్యయం చేసింది.

## ఆ దిక్కుమాలిన పార్టీ ఎందుకు? దొరగారి గడుల్లో నలిగిపోయిన న్యాయమా?

### మంత్రి కెటిఆర్, బిజెపి చీఫ్ బండి సంజయ్ మధ్య ట్విట్టర్ వార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మధ్య ట్విట్టర్ వార్ కొనసాగుతోంది. సిఎం కెసిఆర్ ఫ్యామిలీని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ఆరోపణలకు మంత్రి కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం హామీలను మోడీ ప్రభుత్వం దారుణంగా ఉల్లంఘించిందని కెటిఆర్ ట్విట్టర్‌లో విమర్శించారు. దీనికి వెన్నెముకలేని తెలంగాణ బిజెపి ఎంపిలు బాధ్యత వహించాలన్నారు. తెలంగాణకు కోచ్ ఫ్యాక్టరీ నిరాకరించిన ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌కు రూ.20వేల కోట్ల లోకోమోటివ్ కోచ్ ఫ్యాక్టరీ కేటాయించారని విమర్శించారు. గుజరాతీ బాస్‌ల చెప్పులు మోసే దౌర్భాగ్యులను ఎన్నుకున్న ఫలితంగా తెలంగాణకు ఈ దుస్థితి నెలకొందన్నారు. తెలంగాణకు కోచ్ ఫ్యాక్టరీ, పసుపు బోర్డు, మెట్రో రెండో దశ, ఐటిఐఆర్ ప్రాజెక్టు, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చేది లేదని మోడీ చెప్పారని.. మోడీ ప్రాధాన్యతలో తెలంగాణ లేనప్పుడు.. తెలంగాణ ప్రాధాన్యతలో మోడీ ఎందుకుని కెటిఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో ఆ దిక్కుమాలిన పార్టీ ఎందుకుండాలని ప్రశ్నించారు. అంతకు ముందు కెసిఆర్ ఫ్యామిలీ టార్గెట్‌గా బండి సంజయ్ ట్విట్టర్‌లో ఆరోపణలు చేశారు. దేశంలోనే అత్యధికంగా నెలకు రూ.4.1 లక్షల జీతం తీసుకుంటున్న సిఎం కెసిఆర్ అని విమర్శించారు. కెటిఆర్ ఇమేజ్ కాస్ట్ రూ.100 కోట్లయితే... కవిత ధరించిన వాచ్ విలువ రూ.20 లక్షలయితే... అత్యాచారం, ర్యాగింగ్, వీధికుక్కల దాడిలో చనిపోయిన పిల్లలు, టిఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకేజీ బాధితుల విలువ ఎంత? అని బండి సంజయ్ ప్రశ్నించారు. దొరగారి గడుల్లో నలిగిపోయిన న్యాయమా? అని బండి సంజయ్ ట్వీట్ చేశారు.

## పేపర్ లీకేజిపై విద్యార్థి ఉద్యమాల కమిటీ ఏర్పాటు చేసిన టిపిసిసి

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటి రానున్న రోజుల్లో ఉద్యమాలు చేపట్టనున్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మాజీ ఎంపి,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి చైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేసారు. కన్వీనర్లుగా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బలమూరి వెంకట్‌లు ఉండగా,సభ్యులుగా టిపిసిసి జనరల్ సెక్రటరీలు మానవతరాయ్, బాల లక్ష్మి, పిసిసి ఇన్సురెన్సు చైర్మన్ మల్లాది పవన్‌లను నియమించారు.

## విద్యుత్ ఉద్యోగులు ఏప్రిల్ 17 నుండి సమ్మె

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** అపరిష్కృతంగా ఉన్న పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ), తదితర డిమాండ్ల సాధనకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు.
ప్రధానంగా పీఆర్సీ అమలులో చేస్తున్న జప్యానికి నిరవసనగా ఏప్రిల్ 17వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ మేరకు దీనికి సంబంధించి విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు శుక్రవారం సమ్మె నోటీసు ఇవ్వనుంది. కాగా విద్యుత్ సంస్థలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తున్నట్లుగా వేతనాలను పెంచలేమని స్పష్టం చేస్తూనే, 6 శాతం మాత్రమే పెంచేందుకు విద్యుత్ సంస్థల అధికారులు సుముఖత వ్యక్తం చేశారు.
వేతన సవరణపై నియమించిన కమిటీ 5 శాతం మాత్రమే పెంపునకు సిఫార్సు చేసిందని, అయినా 6 శాతం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. కాగా ఇంతకు ముందు తాము కోరినట్లుగా వేతన సవరణ 30 శాతం పెంచాల్సిందేనని విద్యుత్ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై విద్యుత్ సంస్థల యాజమాన్యాలు 6 శాతానికి మించి పెంచ లేమని తేల్చిచెప్పడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు దిగాలని ఉద్యోగ సంఘాలు నిర్ణయయించాయి.

## పేపర్ లీకేజి కేసు.. పాస్‌వర్డ్ చోరీపై మరోసారి సిట్ ఆరా!

### శంకరలక్ష్మిని మళ్లీ ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో పలువురిని అరెస్ట్ చేశారు. ఇక తాజాగా ఈ కేసులో నిందితులు అయినటువంటి షమీమ్, రమేశ్,సురేష్ ఇళ్లల్లో సిట్ అధికారులు సోదాలు చేశారు. రెండో రోజు కస్టడీలో భాగంగా ముగ్గురిని అధికారులు హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో ప్రశ్నించారు. ఆ తర్వాత ముగ్గురిని ఇంటికి తీసుకెళ్లి సోదాలు చేశారు. షమీమ్,రమేశ్‌కి ప్రవీణ్,సురేష్,ప్రశాంత్‌రెడ్డికి... రాజశేఖర్‌రెడి గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాలిచ్చినట్లు దర్యాప్తులో తేలింది. వారు చెప్పిన వివరాల ఆధారంగా... ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. టిఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకరలక్ష్మిని మరోసారి కార్యాలయానికి సిట్ అధికారులు పిలిపించారు. ముగ్గురు నిందితులు చెప్పిన విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. టిఎస్‌పీఎస్సీ కార్యాలయంలో షమీమ్,రమేశ్ చేసే పని ఇతర వివరాలపై శంకర లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. శంకర లక్ష్మిని ఇప్పటికే సిట్ అధికారులు రెండుసార్లు ప్రశ్నించి ఆమె నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆమె చెప్పిన వివరాల ఆధారంగా ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో సాక్షిగా చేర్చారు. శంకరలక్ష్మీ తన డైరీలో రాసుకున్న లాగిన్ పాస్‌వర్డ్‌ని దొంగిలించిన ప్రవీణ్ రాజశేఖర్‌రెడ్డి సాయంతో కంప్యూటర్‌లోకి చొరబడినట్లు దర్యాప్తులో తేలింది. ప్రశ్నా పత్రాలను కాపీ చేసుకొని పెన్‌డ్రైవ్‌లో వేసుకున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఇక గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో షమీమ్‌కు 126 మార్కులు,రమేశ్‌కు 122,సురేష్‌కు 100కు పైగా మార్కులొచ్చాయని అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌ల ద్వారా ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాన్ని ముగ్గురు నిందితులు తీసుకున్నట్లు ఇప్పటికే తేల్చారు. వీరి ద్వారా ఇంకెవరికైనా ప్రశ్నాపత్రం వెళ్లిందా అనే కోణంలో సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు ముగ్గురిని వేర్వేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ లీకేజీ కేసులో ఇప్పటి వరకు పోలీసులు 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కర్‌పేటకు చెందిన తిరుపతయ్య ఉపాధి హామీ పథకం పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. డాక్యానాయక్‌తో అతడికి పరిచయాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే డాక్యానాయక్ తన వద్ద ఏఈ ప్రశ్నాపత్రం ఉందని, తిరుపతయ్యకు తెలిపాడు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు ఫరూక్‌నగర్ మండలం నేరెళ్లపల్లికి చెందిన రాజేందర్ కుమార్‌తో రూ.10లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని...రూ.5లక్షల తీసుకొని ప్రశ్నాపత్రం చేతికిచ్చేందుకు తిరుపతయ్య దళారిగా వ్యవహరించినట్లు నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో ఉద్దేశపూర్వకంగానే టెక్నికల్ సర్వీస్ నుంచి టిఎస్‌పీఎస్సీకి డిప్యూటేషన్‌పై వచ్చిన రాజశేఖర్‌రెడ్డి,సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న ప్రవీణ్,మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు రేణుకను నిందితులుగా సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు. మరోవైపు ఎల్‌బినగర్‌లోని షమీమ్ నివాసంలో సిట్ సోదాలు ముగిశాయి. షమీమ్ ఇంట్లో సిట్ అధికారులు గంట పాటు సోదాలు చేశారు. ప్రశ్నాపత్రం లీకేజీ తర్వాత ఇంటి నుంచి ఎవరెవరితో మాట్లాడిందనే వివరాలు సేకరించారు. సురేశ్,రమేశ్,షమీమ్ ఇంటికి ఎప్పుడెప్పుడు వచ్చారనే వివరాలు సేకరించారు. షమీమ్ నివాసంలో ప్రశ్నాపత్రాలకు సంబంధించిన కొన్ని కీలక ఆధారాలను సిట్ అధికారులు సేకరించారు.

## టిఎస్‌పిఎస్‌సి విషయంలో సిబిఐతో దర్యాప్తు చేయించాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** టిఎస పిఎస్‌సి లీకేజీ వ్యవహారంలో విద్యార్థులు అడుగుతున్నట్లు సిట్‌తో కాకుండా సిబిఐతో దర్యాప్తు చేయించాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకులపై ఉద్యమిస్తున్న ఓయూ, కేయూ విద్యార్థులపై సర్కార్ చేపడుతున్న అణచివేత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల్సింది పోయి లాఠీచార్జీలు, అరెస్టులు చేయడం మీ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. నోరెత్తితే కేసులు పెడతామని బెదిరిస్తున్నారంటూ మీది రౌడీల పాలన కాకపోతే మరేంటి అంటూ ప్రశ్నించారు. ఆ రోజు మా ఉద్యోగాలు మాకు అంటూ విద్యార్థులు కొట్లాడకపోతే తెలంగాణ వచ్చేదా? అంటూ ప్రశ్నించారు.
వందల మంది నిరుద్యోగుల బలిదానాల చేసుకోకపోతే రాష్ట్రం సిద్ధించేదా అన్నారు. ఉద్యమ సమయంలో పోటీ పరీక్షలు రాయొద్దని విద్యార్థులను రెచ్చగొట్టి మోసం చేసిన మోసగాడు కెసిఆర్ అన్నారు. ఉద్యమానికి విశ్వవిద్యాలయాలు ఊపిరి అని చెప్పి నీ రక్షణ సైన్యాన్ని పెట్టి నోరు ఎత్తకుండా చేస్తున్న మీ పాలన రాజరికపు పాలనకు నిదర్శనం అన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా ఊరించిఊరిచి వేసిన నోటిఫికేషన్లకు మీ నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగాలు అందలేదన్నారు. లీకులతో ఉద్యోగాలకు లాకులు పడే 30లక్షల మంది నిరుద్యోగుల జీవిగలను అంగట్లో పెట్టారన్నారు.

### అక్రెడిటేషన్ లేని మహిళా జర్నలిస్టులందరికీ

## మాస్టర్ హెల్త్ చెకప్

### సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ అరవింద్‌కుమార్

### ఏప్రిల్ 9 వరకు కొనసాగనున్న హెల్త్ చెకప్

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** అక్రెడిటేషన్ లేని మహిళా జర్నలిస్టులకు కూడా మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహించనున్నట్టు సమాచార, పౌర సంబంధాల కమిషనర్ అరవింద్‌కుమార్ తెలిపారు. ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు మహిళా జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్‌చెకప్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం కమిషనర్ కార్యాలయంలో ప్రారంభించారని గుర్తు చేశారు. గురువారం సెలవు దినం కావడంతో హెల్త్ చెకప్ పరీక్షలు నిర్వహించలేదని.. శుక్రవారం నుంచి తిరిగి యధావిధిగా పరీక్షలను నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఏప్రిల్ 9వ తేదీ వరకు(ఆదివారం మినహా) నిర్వహించనున్నట్టు తెలిపారు. హెల్త్‌చెకప్‌లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన అక్రెడిటేట్ మహిళా జర్నలిస్టులతో పాటు పత్రికా, న్యూస్ ఛానళ్లలో పనిచేస్తూ ఆర్గనైజేషన్ గుర్తింపు కార్డులు ఉన్న మహిళా జర్నలిస్టులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అరవింద్‌కుమార్ స్పష్టం చేశారు. హెల్త్ చెకప్ పరీక్షలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్టు చెప్పారు.

# మండల్ సిఫార్సుల అమలు కోసం మరో ఉద్యమం

### కేంద్రం ఇకనైనా బిసిల ఆకాంక్షలను నెరవేర్చాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** దేశంలో సగభానికిపైగా ఉన్న బిసిల సమగ్ర సామాజిక అభివృద్ధికి మండల్ కమిషన్ చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా అమలు చేయాలని బిసిల ఆకాంక్షలను ప్రధాని మోదీ గౌరవించి ,బిసిడిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బిసిలపై కేంద్రం ఇదేవైఖరి ఆవలంభిస్తే దేశంలో మరో మండల్ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈమేరకు గురువారం ఢిల్లీలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి, సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజాలను శ్రీనివాస్‌గౌడ్ తనప్రతినిధి బృందంతో కలిసి వారితో భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర సామాజిక న్యాయ సాధికారత సహాయ మంత్రి రిపబ్లికన్‌పార్టీ జాతీయ అధ్యక్షులు రాంధాస్ అథవాలేను ఆయన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా ఇరు పార్టీల నేతలకు పదిడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ దేశజనాభాలో సగభాగం ఉన్న బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమేనని ప్రత్యేకంగా బిసికులగణన,మండల్ సిఫారసుల అమలు కోసం సిపిఎం పార్టీ జాతీయ కమిటీ తరపున కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పంచడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సిపిఐ నేత డి.రాజా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఇకనైనా బిసిల విషయంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని రిజర్వేషన్ల పెంపు,ప్రత్యేక మంత్రిత్వశాఖ ,చట్టసభల్లో బిసి రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బిహార్ రాష్ట్ర మాదిరిగా అన్నిరాష్ట్ర ప్రభుత్వాలు బిసిగణన చేపట్టాలని ,బిసి ఉద్యమానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వెల్లడించారు.



కేంద్ర సామాజిక, సాధికారత మంత్రి రాందాస్ అథవాలేకు వినతిపత్రం ఇచ్చిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్నా.. బిసి గణనలో బిసిలవైపే : కేంద్రమంత్రి రాందాస్ అథవాలే**

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యమై ఉన్నప్పటికీ కేంద్రమంత్రిగా, రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులుగా బిసి కుల గణన చేపట్టాలనే న్యాయమైన డిమాండ్ వైపే తాను ఉంటానని, కేంద్రప్రభుత్వంతో ఈ విషయంలో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయని కేంద్రసామాజిక సాధికారత మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. బిసిలకు రిజర్వేషన్లు పెంచాలనే ఆలోచన కేంద్రం పరిశీలిస్తుందని, క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని 8లక్షల నుంచి 12లక్షల పెంచాలని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమపార్టీపార్టీ భారతరాజ్యాంగం ప్రకారం నడుచు కుంటుందని కనుక రాజ్యాంగం ద్వారా బిసిలకు రావాల్సిన హక్కులను తాము భరోసాగా ఉంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థిసంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, యువజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పాలనలో సామాన్యుడు సచ్చే దిన్

### కేంద్రం మందుల ధరల పెంపుపై మంత్రి హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** దేశ ప్రజల ప్రాణాలు కాపాడే ఔషధాల ధరలు 12 శాతం పెంచాలని కేంద్రం నిర్ణయించడం దారుణమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే చర్య అన్నారు. జ్వరం, ఇన్ఫెక్షన్, బీపీ, చర్మ వ్యాధులు, ఎనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతో పాటు పెయిన్ కిల్లర్లు, యాంటీ బయటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ వంటి 800కిపైగా నిత్యవసర మందుల ధరలు పెంచితే అది పేద, మధ్యతరగతి ప్రజలకి భారం అవుతుందని మంత్రి మండిపడ్డారు. సామాన్యుడిని ఇబ్బంది పెట్టడమే బీజేపీ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని మండిపడ్డారు. అవకాశం దొరికిన ప్రతిసారీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం చివరకు జబ్బుచేస్తే ప్రాణాలు కాపాడే మందుల ధరలు కూడా పెంచేందుకు సిద్ధమైందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేనా బీజేపీ చెబుతున్న అమృత్ కాల్ అని మంత్రి హరీశ్ ప్రశ్నించారు. ఇవి అచ్చే దిన్ కాదని.. సామాన్యుడు సచ్చే దిన్ అని మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేవారు. దేశంలో బీజేపీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు.

# మాస్కోలో వాల్‌స్ట్రీట్ జర్నల్ రిపోర్టర్ అరెస్ట్

**వాషింగ్టన్, మార్చి 30:** అమెరికా ప్రముఖ అగ్రశ్రేణి దినపత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ విలేకరి ఇవాన్ జెర్‌స్కోవిచ్‌ను అదుపులోనికి తీసుకున్నట్లు మాస్కోలోని సెక్యూరిటీ అధికారులు ప్రకటించారు. విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు, అనుమానాలున్నందున అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కాలంనుంచి కూడా మాస్కోలో ఉంటే గూఢచర్యం చేస్తున్నాడని రష్యా



సెక్యూరిటీ వేగులు చెపుతున్నారు. రష్యా సమాఖ్య ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ అమెరికా పౌరుడి అక్రమ కార్యకలాపాలను కట్టడిచేస్తున్నామని ప్రకటించింది. 1991లో జన్మించిన జెర్‌ష్కోవిచ్ అమెరికాన్యూస్‌పేపర్ వాల్‌స్ట్రీట్‌జర్నల్‌కు మాస్కో బ్యూరోగా పనిచేస్తున్నారు. రష్యా ఎఫ్‌ఎస్‌బి ఇవాన్ అరెస్టును ధృవీకరించింది. ఊరల్ పర్వతాల తూర్పువైపున ఉనన యెకేటేరింగ్ బర్గ్ ప్రాంతంలో జెర్‌ష్కోవిచ్‌ను అదుపులోకి తీసుకున్నట్లుప్రకటించింది. ఈప్రాంతంలో రష్యా మిలిటరీ పారిశ్రామిక కాంప్లెక్స్ ఉంది. ఇక్కడి కార్యకలాపాలపైనే ఆతడు సమాచారం సేకరిస్తున్నట్లు ఎఫ్‌ఎస్‌బి ప్రకటించింది. రష్యా విదేశాంగశాఖ ఆతనికి అక్రెడిటేషన్‌కూడా ఇచ్చింది. అయితే అమెరికా ఆదేశాలమేరకు పనిచేస్తున్నాడని, రహస్య సమాచారం సేకరిస్తున్నాడని ఆరోపించింది. ఎఫ్‌ఎస్‌బి ఆరోపణలను వాల్‌స్ట్రీట్ యాజమాన్యం తోసిపుచ్చింది. నిజాయితీ, చిత్తశుద్ధితోపనిచేస్తున్న తమ రిపోర్టర్‌ను విడుదలచేయాలని డిమాండ్‌చేసింది. విలేకరి కుటుంబానికి తాము అండగా నిలుస్తామని కూడా ప్రకటించింది.

# వెంకన్న కొలువులో శ్రీరామనవమి ఆస్థానం

## ఉదయం ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం



**తిరుమల,మార్చి 30 ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామే త్రేతాయుగంలో శ్రీరామ చంద్రమూర్తి అవతారమని పురాణాల్లో పేర్కొనబడినట్లు శ్రీరామనవమి ఆస్థానం గురువారం రాత్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆనంద నిలయంలోని బంగారువాకిలిలో రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు శ్రీరామనవమి ఆస్థానం జరిపించారు. సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లను కొలువుదీర్చి ఇక్కడ ఆగమోక్తంగా కైంకర్యాలు, నివేదనలుజరిగాయి. ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో వేదమంత్రోచ్చరణలతో స్నపన తిరుమంజనం జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, డిప్యూటీ ఇఒ పి.హరీంద్ర నాథ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం సహస్రదీపాలంకరణసేవ రద్దయ్యింది.

**నేడు శ్రీరామ పట్టాభిషేకం:**

శ్రీరామనవమి ఆస్థానం మరుసటిరోజు పట్టాభిషేకం చేయడం పరిపాటి. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత బంగారువాకిలిలో ఉత్సవమూర్తులను కొలువుదీర్చి రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# భక్తి శ్రద్ధలతో ఉపవాసదీక్షలు: ప్రారంభమైన రంజాన్



**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త:** ముస్లింలు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం ప్రారంభమైంది. పగలంతా ఉపవాసదీక్షలు పాటించి సాయంత్రం మసీదుల్లో ఉపవాసదీక్షలు విరమించారు. రంజాన్ మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు భక్తి శ్రద్ధలతో తరావీహ్‌నమాజులు ఆచరించటం,అలాగే 30రోజులు ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. రెండు సంవత్సరాల పాటు కోవిడ్ నిబంధనలతో మొక్కుబడిగా నిర్వహించిన తరువాత మసీదులు ఈ ఏడాది కళకళ లాడుతున్నాయి. రెండు సంవత్సరాలు 'కరోనా కట్టడితో' మసీదుల్లో ప్రార్థనలకు పరిమితంగా అనుతించే వారు.దాంతో రంజాన్ మాసంలో కళకళ లాడాల్సిన మసీదులు వెలవెల బోయేవి. శ్రీకాళహస్తిలోని 15 మసీదుల్లో ప్రతి రోజూ రాత్రి తరావీహ్‌నమాజులను ఆచరిస్తున్నారు. భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటించి సాయంత్రం మసీదుల్లో ప్రార్థనలతో విరమిస్తున్నారు. 30రోజుల పాటు ఉపవాస దీక్షలు, తరావీహ్ నమాజులు ఆచరిస్తారు.

దివ్యఖురాఆన్‌లోని సూరా 2-183లో ఇలా పేర్కొనబడింది.విశ్వాసం కల్గిన మానవులారా! పూర్వ ప్రవక్తల అనుయాయులకు ఏ విధంగా ఉపవాస దీక్షలు విధిగా విధించబడ్డాయో అలాగే ప్రస్తుతం ఉపవాసాలు విధిగా పాటించాలని నిర్ణయించినట్లు దీని వల్ల భయభక్తులు కల్గుతాయి. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత సామాజిక భావం కల్గినటువంటి ఉపవాసాల ముఖ్యోద్దేశ్యాల్ని, లక్ష్యాల్ని అల్లాహ్ స్పష్టంగా విశదీకరించారు.నైతిక మానవీయ విలువల్ని బాధ్యతా భావాన్ని పెంపొందించుటకే వీటిని ఫరజ్‌గా ఆదేశించారు. ఉపవాస దీక్షల్ని పాటించే వారు కొన్ని నియమ నిబంధల్ని ఆచరించాల్సి ఉంటుంది. దినమంతా ఉపవాస దీక్ష ఆచరించే వారు అబద్ధమాడరాదు.ఇతరుల్ని దూషించరాదు. ఇతరుల గురించి చెడుగా మాట్లాడరాదు. పరదూషణ చేయరాదు.దేవుని ధ్యానంలో సత్య సంధతతో నడుచుకోవాలి. మానవుడు కామ, క్రోధ, మద, మాత్సర్యాల్ని అణచుకొని దీక్షను పాటించటం వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు చేకూరుతుందని దివ్యగ్రంథాల్లో పేర్కొన్నారు.

**సహపంక్తి దీక్షల విరమణలు:**

శ్రీకాళహస్తిలోని పలు మసీదుల్లో ఆదివారం నుంచి 'ఆష్' వితరణ గావిస్తు న్నారు. సాధారణంగా ఉదయంనుంచి ఉపవాసదీక్షలు పాటించిన యువకులు, మధ్య వయస్సులు, వృద్దులు మసీదుల్లో ఉపవాసదీక్షలను పాటిస్తున్నారు. మహిళలు ఇళ్ల వద్దనే ఉపవాదీక్షలు పాటించారు. రెండేళ్ల తరువాత మసీదుల్లో భారీ సంఖ్యలో ఉపవాసదీక్షల విరమణ కార్యక్రమాలతో కళకళ లాడాయి. పట్టణంలోని జామియా మస్‌జిద్, నూర్‌మస్‌జిద్, మక్కామసీద్, ఖుబా మస్ జిద్, అక్సా మస్‌జిద్ దర్గా మస్‌జిద్, ప్రాజెక్టు వీది, అలాగే బహదూరుపేటలోని మస్‌జిద్, రాజీవ్ నగర్‌లోని మసీదుల్లో ఉపవాసదీక్షల విరమణకు భక్తులు భారీ ఎత్తున హాజరౌతున్నారు.

# రాష్ట్రంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## అంగరంగ వైభవంగా జరిగిన రాములోరి కల్యాణం

## పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** రాష్ట్ర వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. దీంతో పలు ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. భద్రాద్రిలో వైభవంగా రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణమంతా రామనామ స్మరణతో మార్మోగింది. హైదరాబాద్ సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. పాతబస్తీ ఉప్పర్‌గూడా మాదన్నపేటలోని నాలుగు శతాబ్దాల నాటి పురాతమైన రామాలయంలో కల్యాణానికి... పోలీస్ శాఖ తరఫున సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రూపేష్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

తాడ్బండ్ హనుమాన్ దేవాలయంలో వైభవోపేతంగా వేడుకలు నిర్వహించారు. కూకట్‌పల్లిలో 450 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం పునర్నిర్మాణం చేపట్టిన తర్వాత వేలాది మంది భక్తుల సమక్షంలో కమనీయమైన కళ్యాణం జరిపారు. ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మాన్‌ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయంలో... కళ్యాణ మహోత్సవానికి శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లంగర్‌హౌజ్‌లోని సంగం ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శ్రీరామనవమి సందర్భంగా ధూల్‌పేట నుంచి కోఠి వరకు శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దారిపొడవునా స్వామివారి నామస్మరణ చేశారు. ఇందులో భాగంగానే పలుచోట్ల ఏర్పాటు చేసిన చిన్నారుల పౌరాణిక వేషధారణలను ఆకట్టుకున్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రం సుభాష్‌నగర్‌లోని రామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా సాగింది. సికింద్రాబాద్ గణపతి దేవాలయంలో సీతారాముల కల్యాణం వీక్షించేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు.

ఆదిలాబాద్‌లో అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం ఆదిలాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీ, శాంతినగర్, చాందా(టి) రామాలయాల్లో వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో పంచముఃహనుమాన్ ఆలయంలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ పదావత్ సంతోష్ పల్లవి దంపతులు... మాల మార్పిడి సందర్భంగా నృత్యం చేస్తూ... వైభవంగా క్రతువు పూర్తి చేశారు. బెల్లంపల్లిలోని శ్రీకోదండ రామాలయంలో కళ్యాణంలో సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ హిమబిందు హాజరయ్యారు.

నిర్మల్‌లో హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. దేవరకోట దేవస్థానం నుంచి భారీ శ్రీరాముని విగ్రహంతో శోభాయాత్ర చేపట్టారు. భైంసాలోని పురాణ బజార్ గోశాల నుంచి హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముని శోభాయాత్రను...బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మంచిర్యాలలో మార్వాడి ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో... శ్రీరాముని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల పౌరాణిక వేషధారణలను ఆకట్టుకున్నాయి.

**నవమి వేడుకల్లో హరీశ్, ఈటల, బండిల సందడి**

సిద్దిపేట గణేశ్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమంతుడికి గద, పట్టు వస్త్రాలను మంత్రి హరీశ్‌రావు సమర్పించారు. సీతారాముల కళ్యాణంలో మంత్రి పాల్గొన్నారు. మెదక్ శ్రీకోదండ రామాలయంలో ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లోని కోదండ రామాలయంలో శ్రీసీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలను మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమర్పించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం పోచారంలో జరిగిన కళ్యాణానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు.

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంటలో కళ్యాణానికి... ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కరీంనగర్‌లోని శ్రీమహాశక్తి ఆలయంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరయ్యారు. వరంగల్ జిల్లా రాయపర్తిలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతులు హాజరయ్యారు.

## సిట్టింగ్ సీట్లకు ఎసరు..

# నేతల్లో గుబులు?

**ఏప్రిల్‌లో నెల్లూరు జిల్లాకు చంద్రబాబు**

**ఇరుపార్టీలకు కొత్తనీరు..**

**అయోమయంలో సీనియర్లు**

**నెల్లూరు, మార్చి30, ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వివిధ రాజకీయ పక్షాల నేతల్లో కంగారు ఏర్పడింది. మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల అదిష్టానం కొత్తవారిని తెరపైకి తీసుకువస్తున్నారు. దీంతో నిన్నా, మొన్నటిదాకా నియోజకవర్గాల్లో తిరుగులేని అధిక్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్న అధికార, విపక్ష నేతల్లో భారీ మార్పులు చోటు చేసుకొనడంతో వారిలో ఆందోళన నెలకొంది. వైఎస్సార్సీ, టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు జిల్లాలో మారిన సమీకరణలో భాగంగా పలువురికి సిట్టింగ్ సీట్లకు ఎసరు ఏర్పడింది. దీంతో ఆయా రాజకీయపక్షాల నేతలు తమతమ అదిష్టాన పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నారు. తమ రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకోవడంతో భరోసా కోసం ప్రయత్నిస్తున్నారు.

అధికార వైఎస్సార్సీలో జిల్లాలో ఏకంగా ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బహిష్కరణకు గురవ్వడంతో ఆ ప్రభావం ప్రతిపక్షమైన తెలుగుదేశం పైన కూడా పడిందనే భావన నెలకొంది. ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తమ రాజకీయ ప్రయాణం ఎటువైపు మల్లుతుందో పూర్తిగా జిల్లా రాజకీయ స్వరూపే మారబోతోంది. వారు ప్రతిపక్ష పార్టీలోకి వెళ్తే ఇప్పటివరకు స్థానికంగా టిడిపిలో ఉన్న కొందరు నేతలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమే. ఆయా ప్రాంత నేతల్లో ఈపాటికే అలజడి మొదలైంది. ఇందుకోసం పలువురు నేతలు అధినేత చంద్రబాబు వద్దకు క్యూ కడుతున్నారు. మరికొందరు నేతలు జిల్లా పెద్దలతో సంప్రదించి అధినేతను కలవడం కూడా జరిగింది. మారిన రాజకీయాల వల్ల టిడిపిలో ఉన్న జిల్లా పెద్దలు బీదా రవిచంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో చంద్రబాబుతో మాట్లాడటం కూడా జరిగింది. అజీజ్ అయితే హైదరాబాద్‌లో అధినేత చంద్రబాబును కలిసి తన రాజకీయ భవిషత్తుపై ప్రస్తావించడం జరిగింది. దీనిపై చంద్రబాబు అజీజ్‌కు భరోసా కల్పించినట్లు కూడా ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆనం, కోటంరెడ్డి, మేకపాటి చేరికలపై తెలుగుదేశం నేతల్లో ఇంకా క్లారిటీ రాలేదు. అదిష్టానం ఆయా ప్రాంతాల కార్యకర్తల అభిప్రాయాలు, వేగుల ద్వారా సేకరిం చిన సమాచారం, జిల్లానేతల అభిప్రాయం పూర్తిస్థాయిలో తెలుసుకుని ఒక నిర్ణయానికి రావాలని చంద్రబాబుతో పాటు ఆ పార్టీ పెద్దలు ఆలో చన చేస్తున్నారు. ఉన్నపలంగా కొత్తవారిని తీసుకుంటే రాబోయే రోజుల్లో ఏర్పడే పరిణామాలు క్షేత్రస్థాయి కార్యకర్తల పరిస్థితిని గుర్తించి వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానిస్తారని టిడిపి నేతలు చెబుతున్నారు. 10 స్థానాల్లో ఇన్‌చార్జిలు ఉన్నా ఆనం పార్టీలోకి వస్తే ఆయన కోరిన చోట టికెట్టు ఇవ్వాల్సి ఉంటుంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరుడు ఈ పాటికే టిడిపిలో చేరిపోయారు. ఇక కోటంరెడ్డి అధికారకంగా తీర్థం పుచ్చుకోవాల్సి ఉంది. ఈ లోగా ఆయా నియోజకవర్గ పరిస్థితులను గమనించి సమాచారం సేకరించాలని రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వానికి సూచించింది. ఇందులో భాగంగా అధినేత చంద్రబాబునాయుడు ఏప్రిల్ మొదటి వారంలో నెల్లూరు రానున్నారు. జోనల్ సమావేశాలు నిర్వహించి రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం పార్టీ బలగాన్ని సిద్ధం చేయనున్నారు. ఆ తదుపరే కొత్తవారికి చోటు కల్పించవచ్చునని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో అధికార పార్టీకి ధీటైన అభ్యర్థులను నిలబెట్టడానికి ఆనం రామానారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల టిడిపిలో చేరిక కొంత బలాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. అయితే సామాజిక సమీకరణలో భాగంగా ఒక బిసి, ఒక కమ్మ, ఒక మహిళలుచోటు కల్పించడంతో రెడ్డి సామాజక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదిష్టానం యోచిస్తోంది. ఇది ఇలా ఉంటే అధికార వైఎస్సార్సీలో ఏర్పడిన ప్రతిష్టంబన ఇంకా కొనసాగుతూ ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అధికార పార్టీ గత ఎన్నికల్లో 10సీట్లు సాధించింది. వీరిలో ముగ్గురిపై బహిష్కరణ వేటు పడినది విధితమే. ఈ అనిశ్చితిని తొలగించేందుకు వైఎస్సార్సీ పెద్దలు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వెంకటగిరిలో ఆనం స్థానంలో రామ్‌కుమార్‌రెడ్డిని నియమించడం జరిగింది. ఆయనే ఎన్నికల్లో పోటీ చేస్తారని వైఎస్సార్సీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి స్థానంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పారు. ఆయన పూర్తిస్థాయిలో నియోజక వర్గంలో ఇప్పటివరకు తిరగలేదు. రానున్న రోజుల్లో పూర్తిగా దృష్టి పెట్టి కోటంరెడ్డిపై కాలుదువ్వేందుకు రంగం సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. ఉదయగిరిలో మాత్రం ఇంకా అనిశ్చితి ఏర్పడి ఉంది. అక్కడి ఎవ్వరినీ మేకపాటి స్థానంలో నియమించలేదు.

ఇద్దరు, ముగ్గురు పేర్లను అదిష్టానం పరిశీలిస్తోంది. అలాగే మేకపాటి రాజమోహన్‌రెడ్డికుటుంబానికి చెందిన మరొకరిని రంగంలోకి దించాలని యోచించారు. ఈలోగా కావలి మాజీ శాసనసభ్యుడు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కూడా పావులు కదుపుతున్నారు. వీనితో పాటు మరికొందరి పేర్లు పరిశీలనలోకి తీసుకున్నారు. వారం రోజుల్లో ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెపుతారని ప్రచారం సాగుతోంది. నెల్లూరు జిల్లాలో రాజకీయ పర్యవేక్షణ కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మంతనాలు జరుపుతున్నారు. అఘాదాన్ని పూడ్చి రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలనే లక్ష్యంతో దిద్దుబాటు చర్యలు చేపట్టారు .ఏకంగా సజ్జల రామకృష్ణారెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతోపాటు కొత్తగా నెల్లూరులో విలీనమైన కందుకూరు ఎమ్మెల్యేలతో ఆయన సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. పార్లమెంట్ పరిధిలోని 7స్థానాల్లో 4చోట్ల కొత్తవారిని బరిలో దించాలనే ఆలోచన వైఎస్సార్సీ అధినేత ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటిదాకా ఒకరిద్దరు ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నవారిని గుర్తించి వారిని పిలిపించి మాట్లాడటంతో కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయ సమస్య తొలగిపోయినట్లు వైఎస్సార్సీ నేతలు పేర్కొంటున్నారు. రెండు ప్రధాన పార్టీలలో రాబోయే ఎన్నికలు కొత్త ముఖాలు బరిలోదిగనున్నాయనేది జిల్లా నేతలు అడపాదడపా సంభాషించుకోవడం గమనార్హం.

## సిద్దరామయ్యపై యెడియూరప్ప

# తనయుని పోటీ!

## కర్ణాటకలో ఎన్నికల పోరు

**బెంగళూరు, మార్చి 30:** కర్ణాటకలోని వారుణ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిపైనే ఇపుడు సర్వత్రా చర్చ కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి శాసనసభా పక్ష నేత సిద్దరామయ్య పోటీచేస్తున్నారు. దీనితో బిజెపి ఈసీటు ఎలాగైనా గెలుచుకునేదిశగా పావులు కదుపుతోంది. మైసూరు జిల్లాలోని వారుణ నియో జకవర్గంనుంచి ఈసారి మాజీ సిఎం యెడియూ రప్ప కుమారుడు విజేయంద్రను పోటీకి దించేం దుకు తండ్రి శతవిధాలా పావులు కదుపుతు న్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇతర హైకమాండ్ పెద్దలవద్ద ఇప్పటికే పస్తావించినట్లు సమాచారం. ఇటీవల తన నివాసానికి ఆహ్వానించిన అమిత్‌షా వద్దకూడా యెడియూరప్ప ఇదే అంశం ప్రస్తావించినట్లు బిజెపి వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర ఈస్థానంనుంచి గత ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఈసారి సిద్ధరామయ్యే ఇక్కడినుంచి బరిలోకి దిగుతారని అంచనా. సిద్ధరామయ్యకు తాను ఓటమి అంచుకువెళుతున్నట్లు తెలుస్తున్నదని వారుణ నుంచి గెలవడం అంత సులువేమీ కాదని మేం కూడా సరైన మంచి అభ్యర్థిని పోటీకి దించేందుకు చర్చలుజరుపుతున్నామని, గట్టిపోటీకూడా ఇస్తామని ఏంజరుగుతుందో చూడాలని యెడియూరప్ప పేర్కొన్నారు.

ప్రస్తుతం బిజెపిరాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఉన్న విజయేంద్రకు టికెట్ వస్తే పోటీచేస్తారా అన్న ప్రశ్నపై యెడియూరప్ప మాట్లాడుతూ హైకమాండ్ ఏంనిర్దేశిస్తే అదే ఆచరించాల్సి ఉంటుందని బదులి చ్చారు. ఇదే విషయమై సిద్ధరామయ్య కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ తనపై ఎవరుపోట చేస్తారనే అంశం ఆలోచించాల్సిన అవసరం లేదని వారుణ స్థానం మాదేనని ఆయన అన్నారు.

# ఇక వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు

**రాష్ట్రంలో 6 లక్షల ట్రాన్స్‌ఫార్మర్లు**

**మీటర్లకు అంచనా వ్యయం రూ.100 కోట్లు**

**తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల ఏర్పాట్లు**


**ఇప్పటికే పలుమార్లు వాయిదా**

**టిఎస్ విద్యుత్ నియంత్రణ కమిషన్ అసంతృప్తి**

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** వ్యవసాయ బోర్ల వద్ద మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (టిఎస్ డిస్కంలు) వాటికి ప్రత్యమ్నాయంగా వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏర్పాటు చేయనున్నాయి. రైతు సంఘాల నుండి విమర్శలు రాకుండా ఉండేందుకు డిస్కంలు ట్రాన్స్‌ఫర్మర్ల స్థాయిలో విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. విద్యుత్ డిమాండ్, సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్వహించేందుకు ఈ ప్రతిపాదనను అమలు చేసేందుకు ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నాయి. దీనిపై ఇప్పటికే పలుమార్లు వాయిదా వేసుకొస్తున్న పంపిణీ సంస్థల వైఖరిపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ ఈఆర్సీ) తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ట్రాన్స్‌ఫర్మర్ల వద్ద మీటర్లు బిగించాలని నియంత్రణ కమిషన్ వత్తిడి తెస్తున్నా దాన్ని డిస్కంలు ఖాతరు చేయడం లేదు. దీంతో మీటర్ల ఏర్పాటు పలుమార్లు వాయిదా వడుతూ వస్తోంది. కాగా ఉత్తరాది, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల (ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్) పరిధిలో దాదాపు 30 లక్షల వరకూ వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. వ్యవసాయానికి వినియోగించే విద్యుత్‌కు సంబంధించి ప్రస్తుతం డిమాండ్, సరఫరాలో కేటగిరీల వారీగా ఖచ్చితమైన డేటా పంపిణీ సంస్థల వద్ద లేదు. డిస్కంలు దేశీయ, వాణిజ్య రంగాల నుండి విద్యుత్ డిమాండ్, సరఫరాపై నిర్దిష్ట సమాచారం ఉన్నా, వ్యవసాయ రంగంలో 24 గంటల విద్యుత్ సరఫరా, వినియోగం విషయంలో మాత్రం డిస్కంల వద్ద సరైన డేటా అందుబాటులో లేదు. వ్యవసాయానికి విద్యుత్ వినియోగంపై కేవలం అంచనాలతోనే సరిపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వినియోగం అవుతున్న మొత్తం విద్యుత్‌లో 36 శాతం వ్యవసాయ రంగానికి ఉపయోగిస్తున్నట్లు లెక్కకడుతున్నాయి. తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ఎస్పీడీసీఎల్ (డిస్కం)) 2021-22 సంవత్సరంలోని నాల్గవ త్రైమాసికం ఫలితాలను పరిశీలిస్తే ట్రాన్స్‌మిషన్ చార్జీలతో సహా విద్యుత్ కొనుగోళ్లకు 8,531.96 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చూపిస్తుండగా, వినియోగదారుల నుండి మాత్రం 7,599.21 కోట్ల రూపాయల మేర ఆదాయం వచ్చినట్లు లెక్కలు వేసింది. అయితే విద్యుత్ సరఫరా, వసూల చార్జీల వాస్తవాన్ని నిర్ధారించడంలో విఫలమైనందున ఎస్పీడీసీఎల్ భారీ నష్టాలను చవిచూశాయి. వ్యవసాయ కనెక్షన్ల వద్ద మీటర్లు అమర్చినట్లయితే పంపిణీ నష్టాలు, విద్యుత్ చౌర్యాన్ని గుర్తించే అవకాశం ఉంటుందని ఎస్పీడీసీఎల్ అధికారులు భావిస్తున్నా అందుకు ముందుకు రాలేదు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగాన్ని నిర్ధారించడానికి ట్రాన్స్‌ఫార్మర్ స్థాయిలో మీటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గత ఏడాదే టిఎస్‌ఈఆర్సీ రాష్ట్రంలోని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌కు సూచించింది. కానీ వివిధ కారణాల వల్ల ట్రాన్స్‌ఫర్మర్ల వద్ద మీటర్ల ఏర్పాటు విషయంలో ఎటువంటి పురోగతి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6 లక్షల వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా, మీటర్ల నిమిత్తం దాదాపు 100 కోట్ల రూపాయల వరకూ వ్యయం చేయాల్సి ఉంటుందని అంచనా. ఈ నెల 31వ తేదీ లోపు ప్రతీ వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ వద్ద మీటర్లు పెట్టాల్సిందేనని ఈఆర్సీ నాలుగు నెలల క్రితమే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా వాటిని పక్కనపెట్టాయి. దీంతో ఈఆర్సీ డిస్కంలపై అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో చివరకు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మీటర్లను ఏర్పాటు చేసేందుకు డిస్కంలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

## తైవాన్‌తో తెగతెంపుల తర్వాత

# చైనాలో హోండురాస్ చీఫ్ పర్యటన



**తెగుచిగల్పా(హోండురాస్), మార్చి 30:** హోండురాస్ దేశ అధ్యక్షురాలు షియోమారా క్యాస్ట్రో చైనాలో పర్యటించనున్నట్లు ఆదేశ విదేశాంగశాఖ ప్రకటించింది. అయితే ఎలాంటి నిర్దిష్టమైన తేదీలను మాత్రం ప్రకటించలేదు. గత వారంలోనే హోండురాస్ విదేశాంగమంత్రి చైనాలో పర్యటించారు. తైవాన్‌తో సంబంధాలను తెంచుకున్న తర్వాత హోండురాస్ తాము చైనాతో సంబంధాలు పెంచుకునేందుకు సిద్ధమేనని ప్రకటించింది. సెంట్రల్ అమెరికా దేశం దశాబ్దాలపాటు తైవాన్‌తో కొనసాగించిన సంబంధాలను పూర్తిగా తెంచేసుకుంది. హోండురాస్ విదేశాంగ మంత్రిపర్యటన తర్వాతనే ఇపుడు షియోమారా క్యాస్ట్రో బీజింగ్ పర్యటన ఖరారుచేస్తున్నట్లు విదేశాంగశాఖప్రకటించింది. హోండురాస్‌తో ఉన్న సంబందాలతో చైనాకు ఇపుడు లాటిన్ అమెరిక ఆప్రాంతంలో పట్టుపెంచుకుంటున్నట్లుగా స్పష్టం అవుతోంది. చైనా కూడా హోండురాస్ అధ్యక్షురాలిపర్యటనను స్వాగతించింది. విదేశాంగ ప్రతినిధి మావోనింగ్ మాట్లాడుతూ ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పెంచుకునేందుకు ఈపర్యటన దోహదం చేస్తుందన్నారు. పరస్పర అవగాహన, సహకారంతోపాటు ఉన్నతస్థాయి దౌత్యసంబంధాలు కొనసాగిస్తామని మావోనింగ్ తెలిపారు. ఇదిలా ఉంటే తైవాన్‌కు ఇపుడు 13 దేశాలతో మాత్రమే దౌత్యసంబంధాలున్నాయి. హోండురాస్ తమతో సంబందాలను తెంచుకునే ముందు భారత ఎత్తున అంచనాలకు అందని సొమ్ములు డిమాండ్‌చేసిందని కాదనడంతో సంబంధాలు తెంచుకుందని తైవాన్ ఆరోపించింది.

# చంద్రబోస్‌పై 'మెగా' ఆసక్తికర పోస్ట్

ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయరచయిత చంద్రబోస్‌పై మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికర పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది.. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో రాసిన నాటు నాటు పాటకు గాను చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకున్న సంగతి విదితమే.. 95 ఏళ్లలో ఆస్కార్ అవార్డు వేదికపై తెలుగు పదాలతో మీరు అందించిన అద్భుతమైన అనుభూతి.. మీ ద్వారా ఆ క్షణాలను పొందటం ఆనందంగా ఉంది.. ఆస్కార్‌కు 95కి విజయవంతమైన మార్చ్ తర్వాత ఇంటికి స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.





# నేటి నుంచి ఫైట్ సీక్వెన్స్!

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో యంగ్‌టైగర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ ఎన్టీఆర్ 30.. ఈచిత్రానికి ఇంకా టైటిల్‌ను ఖరారు చేయాల్సి ఉంది.. ఇటీవల పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. హీరో ఎన్టీఆర్, డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో జనతా గ్యారేజ్ తర్వాత వస్తున్న చిత్రమిది.. దీంతో భారీ అంచనాలు నెలకొన్నా యి..ఈచిత్రంలో స్టంట్స్, మరియు విజువల్ ఎఫెక్ట్స్ నిర్వహించటానికి హాలీవుడ్ నుంచి కొంత మంది ప్రముఖ సాంకేతిక నిపుణులను టీం తీసుకుంది.. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఫైట్ సీక్వెన్స్‌తో శుక్రవారం షూటింగ్ ప్రారంభం కానుందని తెలిసింది.. బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాపలై హరికృష్ణ, మిక్కిలినేని సుధాకర్ నిర్మిస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.




# దూసుకొస్తున్న 'రామబాణం'

లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్ సినిమాల తర్వాత మాచోస్టార్ గోపీచంద్, టాలెంటెడ్ దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్నచిత్రం రామబాణం... ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల భారీస్థాయిలోనిర్మిస్తున్నారు.. ఇందులో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తున్నారు. ఈచిత్రంలో జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. హిట్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావటంతో రామబాణంపై ప్రేక్షకులుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఫస్ట్‌లుక్



పోస్టర్, గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. శ్రీరామనవమి సందర్భంగా పండుగ శుభాకాంక్షలు చెబుతూ,ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పండుగ వాతావరణాన్ని ప్రతిభింబిం చేలా గుడి ఆవరణలో పంచెకట్లు, నుదుటన బొట్టుతోగోపీచంద్, జగపతిబాబు కన్పించారు.. తెలుగు దనం ఉట్టిపడేలా ఎంతో అందంగా ఉంది.. ఈసందర్భంగా ప్రత్యేక వీడియోను కూడ యూనిట్ విడుదల చేసింది.. ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు సామాజిక సందేశం కూడ మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రంగా తెలుస్తోంది.. గోపీచంద్‌కు ఇది 30వ సినిమా.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్2'

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం నిర్మిస్తున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్2.. గతంలో వచ్చిన పొన్నియిన్ సెల్వన్1కి ఇది కొనసాగింపు.. చోళుల గురించి తెలియజేసే సినిమా ఇది.. అత్యద్భుతమైన విజువల్స్‌తో రూపొందింది.. భారీ తారాగణం నటిస్తోంది.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. తెలుగు, తమిళ,



హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రంపై ఉన్న అంచనాలను పెంచేలా తాజాగా ట్రైలర్‌ను శుక్రవారం గురువారం విడుదల చేశారు.. ఇందులో ఐశ్వర్యరాయ్ బచ్చన్, విక్రమ్, జయం రవి, కార్తి, త్రిష, ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. ఈచిత్రంలో శరత్‌కుమార్, ప్రభు, లాల్, కిశోర్, అశ్విన్ కాకమాను,. ఐశ్వర్యలక్ష్మి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.. చెన్నైలో ట్రైలర్‌తోపాటు ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నటీనటులు సహా యూనిట్ మొత్తం పాల్గొన్నారు.. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది..

# 'ఏజెంట్ నరసింహా 117'



నవ్యసాయి ఫిల్మ్స్ బ్యానర్‌పై బి.నరసింహారెడ్డి నిర్మించిన చిత్రం ఏజెంట్ నరసింహా 117, తాజాగా తెలుగు ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రీరిలీజ్ ట్రైలర్‌ను తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసి రెడ్డి లాంచ్ చేశారు. అనంతరం సినిమా గురించి మాట్లాడారు.. నరసింహారెడ్డి వ్యయ ప్రయా సలకోర్చి చాలా అద్భుతంగా నిర్మించారని అన్నారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరు కుంటున్నానని అన్నారు. ఆ తర్వాత టి. ప్రసన్నకుమార్‌రెడ్డి, హీరో కీర్తి కృష్ణ, హిరిహిన్ నిఖిత, మధుబాల మాట్లాడారు. ఈనెల 31న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు..

# 'మధురం' ఫస్ట్‌లుక్ రిలీజ్



శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఉదయ్, వైష్ణవి హీరోహీరోయిన్లుగా ప్రొడ్యూసర్ బంగార్రాజు అలాగే రాజేష్ చికిలే డైరెక్టు చేసిన చిత్రం మధురం.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ విడుదల చేశారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. పోస్టర్ చూడటానికి చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. ఈచిత్రాన్ని చూడాలని ఆశగా ఎదురుచూస్తున్నానని అన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటు న్నానని అన్నారు. దర్శకుడురాజేష్ మాట్లాడుతూ, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత బంగార్రాజు మాట్లాడుతూ, మా చిన్న ప్రయత్నాన్ని చాలా పెద్దమనసుతో అడగ్గా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన విశ్వక్‌సేన్‌కు ధన్యవాదాలు అని అన్నారు.

**నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి.. నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది...శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మించారు. ఈనెల 30 ఈచిత్రం విడుదలైంది.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడారు.**



## నిజాయితీగా తీసిన సినిమా

**దసరా కథ ఆలోచన ఎపుడు వచ్చింది?**

దసరా నేను చిన్నప్పటి నుంచి విన్న కథ.. నిజజీవితంలో జరిగిన ఒక సంఘటనని ఆధారంగా చేసుకుని ఈ కథను రాసుకున్నా. తర్వాత నాని అన్న వచ్చారు. దసరాలో కన్పించే వీర్లపల్లి మా నానమ్మ గారి ఊరు.. నాబాల్యం అక్కడే గడిచింది.. సెలవుల్లో అక్కడే గడిపేవాడిని, ఆ ఊరి ప్రభావం నాపై చాలా ఉంది.. అక్కడ జరిగిన ఓ సంఘటన ఆధారంగా అల్లుకున్న కథ ఇది.. నేను సుధాకర్‌గారికి చెప్పా. అయితే నాని అన్నకు చెప్పమ న్నారు. అలా దసరా కాంబినేషన్ కుదిరింది.

**ఈచిత్రం తెలంగాణ నేపథ్యం. కీర్తి సురేష్‌తో ఆ యాస చెప్పించటం కష్టంగా అన్పించలేదా?**

లేదు.. కీర్తి సురేష్ గారిది సూపర్ బ్రెయిన్ పవర్.. ఏదైనా చెబితే ఐదు నిముషాల్లో పట్టేస్తుంది.. పెద్ద ఒత్తిడి కూడ తీసుకోదు.. ఇంత త్వరగా నేర్చుకుంటుంటే నేనే షాక్ అయ్యా. డబ్బింగ్ కూడ అద్భుతంగా చెప్పింది.

**నాని గెటప్‌కి అల్లు అర్జున్ పుష్ప పాత్ర స్ఫూర్తి ఏమైనా ఉందా?**

లేదండి..2018 దసరా రోజు నాని అన్నకు ఈ కథ చెప్పాను.. అపుడే ఈసినిమా టైటిల్ దసరా అని చెప్పాను.. అప్పటికీ పుష్ప ఫస్ట్‌లుక్ బయటికి రాలేదు.. సుకుమార్‌గారు ఏం చేస్తున్నారో నాకు తెలీదు..లాంగ్ హెయిర్, గెడ్డం పెంచమని నాని అన్నకు చెప్పాను. పుష్ప వచ్చినపుడు ధరణి లుక్‌ని మనం ముందే అనుకున్నాం కదా అని భావించాను. ఈ రెండింటికీ పోటీ పెడతారని మాత్రం అనుకోలేదు.

**మీ గురువు సుకుమార్‌కు సినిమా చూపించారా?**

ఇంకా లేదండి.. ట్రైలర్, టీజర్ చూశారు. ఆయనకి చాలా నచ్చింది

**కొత్త ప్రాజెక్టులు గురించి?**

కొన్ని కథలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం దృష్టి అంతా దసరాపైనే ఉంది.

# విశ్వక్‌సేన్ బర్త్‌డే కానుకగా కొత్త చిత్రం

యువ సంచలనం, మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం21గా ఒక చిత్రం రూపొంద నుంది. ప్రసిద్ధ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మించనుంది.. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్, గోపీ సహనిర్మాతలు. ప్రతిభ గల దర్శకుడు కృష్ణచైతన్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. హీరోగా విశ్వక్‌సేన్‌కు ఇది 11 వ చిత్రం. తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రాన్ని అధికారి కంగా ప్రకటించారు.. ఈసందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం రాజ మండ్రి పరిసరాల్లోని చీకటి సామ్రాజ్యం నేపథ్యంలో రూపొందనున్న పీరియాడిక్ ఫిల్మ్ అని తెలుస్తోంది..పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కబోతున్న ఈ చిత్రం మరో ఘన విజయాన్ని అందుకో వటం ఖాయమని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. కాగా విశ్వక్‌సేన్‌కు యువతలో మంచి క్రేజ్ ఉందనే సంగతి తెలిసిందే. ఇపుడు అగ్రనిర్మాణ సంస్థ బ్యానర్‌లో ఆయన అవకాశం దక్కించు కున్నారు. త్వరలో ఈచిత్రం షూటింగ్



# 'నారాయణ అండ్ కో' టీజర్



యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.. చిన్న పాపిశెట్టి దర్శకత్వం వహి స్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్ తో కలిసి సుధాకర్ కూడా ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు. తాజాగా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల విడుదల చేశారు. టీజర్ నారాయణ, అతని తిక్కల్ ఫ్యామిలీని పరిచయం చేస్తుంది.. నారాయణ ఒక సాధారణ మధ్య తరగతి వ్యక్తి.. అతని భార్య ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతుంది.. అతని పెద్దకొడుకు బెట్టింగ్‌పై ఆసక్తి చూపుతుండగా, అతని చిన్న కొడుకు ఫొటోగ్రాఫర్ కావాలను కుంటున్నాడు.. ఒక యువకుడు ఒక స్థానిక డాన్, రాజకీయ నాయకుడు కావాలని అనుకుంటారు. కొందరు బక్రాల కోసం వెదుకు తుండగా నారాయణ కుటుంబాన్ని ట్రాప్ చేస్తారు. ఇది కామెడీ ఆఫ్ ఎంట్రీని జనరేట్ చేస్తుంది.. సుధాకర్ కోమాకుల మాట్లాడుతూ, ఈచిత్రంలో ఒక నిర్మాతగా ఉన్నానని అన్నారు.. దర్శకుడు చాలా మంచి కథతో వచ్చారన్నారు. దేవీ ప్రసాద్, ఆమనిగార్లు అద్భుతంగా నటించారన్నారు. కార్యక్రమంలో ఆమని, సురేష్ బొబ్బిలి, చిన్నా పాపిశెట్టి మాట్లాడారు

# సుమన్‌చే 'రంగస్వామి' ట్రైలర్

నరసింహాచారి డాక్టర్ సకారం మారుతి, భాస్కరెడ్డి, చిత్రం శ్రీను, మీనాక్షి రెడ్డిన, పల్సర్ బైక్ ఝాన్సీ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం రంగస్వామి. డ్రీమ్ సినిమా పతాకంపై స్వీయ దర్శక,నిర్మాణంలో నరసింహాచారి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇటీవల ఈచిత్రాన్ని సీనియర్‌నటుడు సుమన్ వీక్షించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. యువత డ్రగ్స్ ఉపయోగించినపుడు ఎంత



ఆనందిస్తున్నారో ఆ తర్వాత ఎంతగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ఇందులో చక్కగా చూపించారని అన్నారు.. యువతకు చక్కటి సందేశాన్ని ఇస్తుందన్నారు. చాలా రోజుల తర్వాత చక్కటి సందేశంతో కూడిన థ్రిల్లర్ చూసిన భావన కల్గిందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇలాంటి కథలు రావటం ఈ సమాజానికి చాలా అవసరం అన్నారు. కార్యక్రమంలో సకారం మారుతి మాట్లాడుతూ, దర్శకుడు చెప్పింది తాము చేశామని, మా నుంచి

# సహజంగానే సౌందర్యం !

చర్మసౌందర్యాన్ని కేశ సంపదను కాపాడుకోవడానికి మార్కెట్లో దొరికే పలు రకాల ఉత్పత్తులను వాడటానికి నేటి యువత అధిక ప్రాధాన్యమిస్తోంది. కానీ వీటివల్ల ఒక్కోసారి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. కాబట్టి ఇలా కాకుండా మన పూర్వీకులు ఉపయోగించిన కొన్ని సహజసిద్ధమైన సౌందర్య ఉత్పత్తులను వినియోగిస్తే అపురూప సౌందర్య రాశిగా మెరిసిపోవచ్చు. అలాంటి కొన్ని పదార్థాలు, అవి కలిగించే ప్రయోజనాలు.. మొదలైన అంశాల గురించి తెలుసుకుందాం..



**పసుపు....** పసుపు మేనిఛాయను పెంచడంతో పాటు అవాంఛిత రోమాలను సైతం తగ్గిస్తుంది. ఇది చర్మంపై ముడతలను నివారిస్తుంది. దీనికోసం కొద్దిగా బియ్యప్పిండిలో పచ్చిపాలు, టొమాటో రసం కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దీనికి కొద్దిగా పసుపుని కూడా జత చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పూర్తిగా అరిన తర్వాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**తులసి....** అటు ఆధ్యాత్మిక పరంగా.. ఇటు ఆరోగ్యపరంగా భారతీయులు తులసికిచ్చే ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. ఇది అందం విషయంలోనూ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఔషధ గుణాలు మొటిమలను నివారించి చర్మాన్ని మృదువుగా, సున్నితంగా మారేలా చేస్తాయి. కొన్ని తులసి ఆకులను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. దీనికి కొద్దిగా పాలు కలిపి ముఖానికి అప్లై చేసుకొని ఆరిన తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇది మెటిమలను నివారించి చర్మ సంరక్షణకు తోడ్పడుతుంది.



**ఉసిరి....** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే ఉసిరి చర్మంపై చేరిన బ్యాక్టీరియాను నశింపచేస్తుంది. ప్రత్యేకించి కేశసంరక్షణ విషయంలో దాని ప్రాధాన్యం ఎనలేనిది. ఇది కుదుళ్లను దృఢంగా చేసి పొడవుగా అయ్యేలా చేస్తుంది. అంతేకాకుండా తెల్ల జుట్టు రాకుండా నివారిస్తుంది. రెండు చెంచాల ఉసిరి రసాన్ని తీసుకొని అంతే మోతాదులో నిమ్మరసానికి జతచేయాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు అప్లై చేసి పూర్తిగా అరనివ్వాలి. ఆ తర్వాత వేడినీళ్లతో తలస్నానం చేస్తే సరిపోతుంది.



**కుంకుమ పువ్వు ...** ప్రాచీన కాలం నుంచి భారతీయులు పాటించే సౌందర్య చిట్కాల్లో కుంకుమ పువ్వుకి విశిష్టమైన స్థానం ఉంది.



- రాత్రిపూట పాలల్లో కుంకుమ పువ్వును నానబెట్టి మరుసటి రోజు మెత్తగా చేసి ట్యాన్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.
- పాలల్లో కొద్దిగా కుంకుమ పువ్వు వేసి ముప్పై నిమిషాల పాటు నాననిచ్చి దానిలో రెండు చెంచాల గంధం పొటిని కలపాలి. దాన్ని ముఖానికి అప్లై చేసుకొని ఇరవై నిమిషాల తర్వాత కడిగేస్తే మెరిసే చర్మం సొంతమవుతుంది. అయితే ఇవన్నీ సహజసిద్ధమైన పదార్థాలే అయినప్పటికీ ఒక్కోసారి కొంతమందికి పడకపోవచ్చు. ఈ క్రమంలో వీటిని ఉపయోగించే ముందు చర్మతత్వాన్ని బట్టి అవసరమైతే వ్యక్తిగత సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# మెదడు పనితీరు మెరుగ్గా ..

**తానెంతగానో ప్రేమించే తండ్రి చివరి రోజుల్లో కుటుంబంలో ఎవరినీ గుర్తుపట్టకుండా మరణించడం ఆమెను కదిలించింది. ఈ పరిస్థితికి కారణం అల్జీమర్స్. తన తండ్రిలా మరెవరూ కాకూడదనుకొంది. ఈ పరిస్థితికి కారణం అల్జీమర్స్ తన తండ్రిలా మరెవరూ కాకూడదనుకొంది. అందరిలో ఈ వ్యాధిపట్ల అవగాహనతోపాటు మెదడు పనితీరును మెరుగ్గా ఉంచుకొనే విధానాలను నేర్పుతున్నారు జ్యోతి గాంధీ.**



డిమెన్షియా, అల్జీమర్స్ వంటి వ్యాధులు మెదడరు పనితీరును క్షీణింపచేస్తాయి. ఈ సమస్యలున్న వారికి తమ ఎదుట ఏం జరుగుతోందనేది అవగాహన ఉండదు. జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అత్యంత సన్నిహితులనూ మర్చిపోతుంటారు. ఏళ్ల తరబడి ఉన్న జ్ఞాపకాలు దూరమవుతాయి. ప్రస్తుతం 44 లక్షలమంది ఈ సమస్యకు గురైనవారిలో ఉండగా, మరో 28 సంవత్సరాలకు ఈ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. ఈ అంశాలే జ్యోతిని కలవరపరిచాయి.

**బ్రెయిన్ జిమ్..** మానసికారోగ్యంపై చాలామందికి అవగాహన లేకపోవడంతో ఈ తరహా అనారోగ్యాలు మరింత వేగంగా పెరుగుతున్నాయంటారు జ్యోతి. మెదడుకు నిత్యం ఉత్తేజ పరిచే వ్యాయామాలివ్వాలి. లేదంటే దాని పనితీరు క్రమేపీ కుంటుపడుతుంది. దీన్కొక సాధనగా అందరూ పాటించాలి. ఈ రకమైన అనారోగ్యాలపై అందరిలో అవగాహన కల్పించాలి. మెదడుకు వ్యాయామాలు నేర్పించాలి. ఈ రెండు అంశాలే నా లక్ష్యాలు. నాన్న అల్జీమర్‌కు గురై, మా అందరినీ మర్చిపోయారు. ఆయన మెదడు నుంచి తుడిచిపెట్టినట్లు అన్నీ పోయాయి. ఆ తర్వాత తను మాకు శాశ్వతంగా దూరమయ్యారు. తట్టుకోలేకపోయా. ఈ తరహా సమస్యను ముందుగానే గుర్తించలేకపోతున్నారు.

అసలెందుకిలా జరుగుతోంది. ఎలా జరుగుతోందనేదానికి కారణాలు. తెలుసుకోవాలనిపించింది. అల్జీమర్స్‌పై పరిశోధన ప్రారంభించా. దీనికి సంబంధించిన కొన్ని కోర్సులను పూర్తి చేసిన తర్వాత ఈ వ్యాధి గురించి అవగాహన వచ్చింది. నేను తెలుసుకున్న వివరాలను అందరికీ చెప్పాలనుకున్నా. అలా 2019లో 'బ్రెయిన్ జిమ్' ప్రారంభించా. వెబినార్స్, కన్సల్టేషన్ల ద్వారా అందరికీ అల్జీమర్ గురించి వివరిస్తున్నా. ఇప్పటివరకు దాదాపు 45వేలమందికి దీని గురించి పాఠాలు చెప్పగలిగా. కొన్నిచోట్ల నేను మాట్లాడే అంశానికి ప్రాముఖ్యతనిచ్చేవారు కాదు. దీని గురించి మాట్లాడటానికి ఆసక్తి చూపేవారు కాదు. మరికొందరైతే తమకెటువంటి చెడు అలవాట్లు లేవు. మెరుగైన జీవనశైలి అనుసరిస్తున్నాం. కాబట్టీ అల్జీమర్స్ వంటివి తమకు రావనే అపోహలో ఉండేవారు. శారీరకారోగ్యానికి సంబంధించిది కాదు. మానసికారోగ్యానికి సంబధించింది. ఆందోళన, ఒత్తిడి ఎక్కువైనప్పుడు ఎప్పుడైనా ఈ వ్యాధి వచ్చే అవకాశాలెక్కువగా ఉంటాయి' అంటారామె.

**సవాళ్లు.....** కార్పొరేట్ కార్యాలయాలకు, పాఠశాలలకెళ్లి అల్జీమర్స్‌పై అవగాహన కలిగించి, మెదడుకు సంబంధించిన వ్యాయామాలను వివరించేవారీమె. మానిసికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పేవారు. అయితే కొవిడ్ తర్వాత అన్నీ మూతబడటంతో ఈ అవగాహనా కార్యక్రమాల నిర్వహణ వీలుకాలేదు. అంతేకాదు. కొవిడ్ చాలామందిలో మానసికాందోళన పెంచింది. దాంతో గూగుల్ మీట్‌ను వేదికగా చేసుకొని ఆన్‌లైన్‌లో అవగాహన కల్పించారు. ప్రస్తుతం పాఠశాలలు, కార్యాలయాల్లో బ్రెయిన్ జిమ్ తరగతులు నిర్వహిస్తూనే, మరోవైపు 'టీచ్ ది ట్రైనర్స్' పేరుతో కోర్సు ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా దీనిద్వారా ఒక అతిపెద్ద బృందాన్ని తయారుచేస్తున్నారీమె మానసికారోగ్యం ప్రాముఖ్యతపై ఈ బృందసభ్యులంతా బ్లాగర్స్, యూట్యూబర్స్‌గా అందరిలోనూ అవగాహన కలిగించడానికి కృషి చేస్తున్నారు. ❑

# మ్యాగీ వడ..

**మ్యాటీ అంటే ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. రెగ్యులర్‌గా న్యూడుల్స్ కాకుండా మ్యాగీతో వడ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం..**



**కావాల్సినవి :** మ్యాగీ-3 (రెండున్నర స్లైస్‌లను ముందుగానే ఉడికించి, నీళ్లు వడకట్టి పక్కన పెట్టుకోవాలి. మిగిలింది చిన్న చిన్న ముక్కల్లా చేసుకుని పక్కన పెట్టుకోవాలి) క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, ఉల్లిపాయ ముక్కలు-కొన్ని చొప్పున. కారం, పసుపు, గరం మసాలా- 1 టీస్పూచొప్పున, పెరుగు - ఒక టేబుల్ స్పూన్, మొక్కజొన్న పిండి-2 టేబుల్ స్పూన్లు, మైదాపిండి- 4 లేదా 5 టేబుల్ స్పూన్లు (నీళ్లపోసి.. తోపులా చేసుకోవాలి'), నూనె- డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో ఉడికిన మ్యాగీ (చల్లారిన తర్వాత), క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, పచ్చిమిర్చి ముక్కలు, మొక్కజొన్న పిండి, కొత్తిమీర తురుము, ఉల్లిపాయ, ముక్కలు కారం, పసుపు, గరం మసాలా, పెరుగు అన్నీ జోడించి బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. మైదా తోపులో ముంచి, మ్యాగీ ముక్కల్లో దొర్లించి నూనెలో దోరగా వేయించుకోవాలి. ❑

# కార్పొరేట్ నైపుణ్యాలు పెంచుకోవాలి..



విద్యార్థి దశ నుంచి ఒక్కసారే కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టడమంటే కొంత బడుదొడుకులెదురవుతాయి. కార్పొరేట్ సంస్థలో బాధ్యతలు చేపట్టాలంటే కొన్నిరకాల నైపుణ్యాలు తెలుసి ఉండాలి. వీటినే కార్పొరేట్ సర్వైవల్ స్కిల్స్ అంటున్నారు నిపుణులు.

కెరియర్‌లోకి అడుగుపెట్టేటప్పుడు తెలియనివారు. గతంలో పరిచయం లేరంటూ ఎదుటపడిన వ్యక్తిలను దాటి ముందుకెళ్లకూడదు. గతంలో ముఖపరిచయం లేని వ్యక్తులతో కూడా మాట కలపడం నేర్చుకోవాలి. ఓ పలకరింపు అవతలివారి గురించి తెలుసుకోవడానికి మార్గం అవుతుంది. తెలియనివారితోనూ సునాయసంగా మాటకలపడం కొత్త సామర్థ్యమే. ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలియని వ్యక్తులతో ఏర్పాటు చేసే సమావేశాల్లో ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. కార్పొరేట్ కార్యాలయంలో విధులు నిర్వహించాలంటే చేపట్టాల్సిన బాధ్యతలపై అవగాహన ఉంటే సరిపోదు. సహోద్యోగులతో మెలగడం, ఉన్నతాధికారితో మాట్లాడే విధానంలో మెలకువలు తెలిసుండాలి.

**అనుసంధానం...** ఆఫీస్‌లో సహబృందంతో పరస్పర అనుబంధం. ప్రాజెక్ట్ వివరించడం లాంటివి తేలిక చేస్తుంది. ఒకరినొకరికి పరిచయం చేయడానికి ముందుగా బృందంలో ప్రతి ఒక్కరూ తెలుసుండాలి. ఇలా జరగాలంటే వారితో విడివిడిగా మాట్లాడటానికి ప్రయత్నించాలి. దీంతో ముందుగానే అందరి గురించి వివరాలు తెలుస్తాయి. ఆ తర్వాత బృంద నేతృత్వంలో అందరి మధ్య అనుబంధాన్ని ఏర్పరిచి విజయవంతంగా ప్రాజెక్ట్ పూర్తి చేయించొచ్చు.

**వినాలి..** ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడానికి ప్రయత్నించాలి. అవసరమైతే చర్చించడానికి ఆసక్తి చూపించాలి. స్థాయి ఏదైనా.. విజయం చిన్నదైనా.. పెద్దదైనా.. దానికి కారణమైనవారిని గుర్తించి ప్రశంసించాలి. అవతలివారు అపజయంతో నిరుత్సాహంగా ఉన్నప్పుడు.. మరోసారి ప్రయత్నించమంటూ ప్రోత్సహించాలి. అవసరమైతే సలహా ఇవ్వాలి. అంతేకాదు, ప్రాజెక్ట్ సొంతదైనా.. అనుకున్న సమయానికి పూర్తి చేయలేకపోయినా, దానిపై సరైన అవగాహన లేకపోయినా సహాయం అడగడానికి వెనకాడొద్దు. ❑

# సోదరుల అనుబంధం..



**మనమంతా అపురూపంగా** భావించే రామాయణంలో మూడు తెగల సోదరులు కనిపిస్తారు. శ్రీరామ సోదరులది ఆదర్శ అనుబంధం. తండ్రి ఆనతి మేరకు రాముడు ఆడవులకెళ్లాడు. తోడుగా లక్ష్మణుడు వస్తానంటే తల్లిదండ్రుల సేవచేస్తూ భరతుడికి రాజ్యపాలనలో సహకరించమన్నాడు. కానీ తానూ వెంట వెళ్లి అన్నావదినలను తల్లిదండ్రుల కంటే మిన్నగా ఆరాధించాడు సౌమిత్రి.



అడవిలో సీతాపహరణం జరిగింది. ఆమె వదిలేసిన ఆభరణాలను హనుమంతుడు చూపించబోతే రాముడు వాటిని చూడలేక తమ్ముణ్ణి చూడమన్నాడు. లక్ష్మణుడు కాలి అందెలను మాత్రమే గుర్తించాడు. నిత్యం సీతమ్మకు పాదాభివందనం చేస్తాడు కనుక అవి మాత్రమే సుపరిచితం. రామ, భరతుల అనుబంధమూ స్ఫూర్తిదాయకమే. ఒకసారి భరతుడి విషయంలో లక్ష్మణుడు ఆవేశపడగా భరతుడి మంచితనాన్ని గుర్తుచేసి నచ్చజెప్పాడు. అది అపార సోదరప్రేమ. రామరావణ యుద్ధం ముగిసిన తర్వాత హనుమను ఆలింగనం చేసుకుని 'హనుమా! నా హృదయంలో భరతుడికి ఏ స్థానం ఉందో నీకూ అదే స్థానం ఉంది' అన్నాడు రాముడు. దీన్ని బట్టి రాముడు లక్ష్మణుడి కంటే భరతుణ్ణే ఎక్కువగా ప్రేమించాడని అర్థమౌతుంది. రామపాదుకలకు పట్టాభిషేకం చేసి వాటినే రాజుగా భావించి పాలన సాగించాడు భరతుడు. కలలో కూడా తాను రాజునని భావించలేదు. వాళ్లది ఆదర్శ భ్రాతృప్రేమ. వాలి సుగ్రీవులు దీనికి భిన్నమైన సోదరులు. సుగ్రీవుడి భార్యను అపహరించాడు వాలి. ఒకరినొకరు చంపుకోవాలన్నంత సోదరద్వేషం వీరిది. రావణ, విభీషణ, కుంభకర్ణులది శ్రేయాదాయక ప్రేమ. విభీషణుడు రావణుడి శ్రేయస్సు కోరి సీతను రాముడికి అప్పజెప్పమన్నాడు. అది రుచించక రాజ్యబహిష్కరణ చేశాడు. దర్మరక్షణకై రావణుడి మరణ రహస్యం రాముడికి వెల్లడించాడు విబీషణుడు. రావణ సంహారం జరిగింది. ఇలా మూడు తెగల అన్నదమ్ముల అనుబంధాలను రామాయణంలో చూడవచ్చు. ❑

ఆధ్యాత్మికం

# పిల్లలకు ఇవి చెబుతున్నారా ?

**నచ్చినవి చేసి పెట్టడం, అడగకుండానే అన్నీ సమకూర్చడం అంతెందుకు తప్పు చేసినప్పుడు వేసే దెబ్బ.. ప్రతిదీ మనం పిల్లలపై చూపే ప్రేమే! కానీ ఈ తరం చిన్నారులకు ఈ తరహా ప్రేమ అర్థమవుతుందా? అందుకే చూపడం కాదు.. మాటల్లో చెప్పమంటున్నారు నిపుణులు.**



◆ బోసినవ్వుల నుంచి వాళ్లు చెప్పే కబుర్ల వరకు ప్రతీదీ అపురూపంమే ! అది మన మనసులో అనుకుంటే సరిపోదు. ' నా జీవితంలో సంతోషం నింపావు. నా బంగారు కొండవి' అంటూ చెప్పేయండి వాళ్ల సంబరం మీకే అర్థమవుతుంది. అర్థం చేసుకునే వయసు లేకపోయినా 'అమ్మ ఆనందుగా' ఉన్నదైనా తెలుస్తుంది.

◆ మనం కోపంగా ఉన్నప్పుడు చుట్టేసుకోవడం. పనిలో సాయం చేయడం.. ఇవీ వాళ్ల ప్రేమను మీకు చేపే మార్గాలే. చెప్పిన మాట విన్నా.. బుద్ధిగా నడుచుకున్నా మెచ్చుకోండి. భవిష్యత్తులో మెప్పు కోసమైనా కొనసాగిస్తారు. స్నేహతులొచ్చినప్పుడు వాళ్ల పిల్లలను పొగడటం.. మనవాళ్ల తప్పులు ఎంచడం చేస్తుంటాం కదా! అలా చేయకుండా వాళ్ల నైపుణ్యాలు, అర్థం చేసుకునే తీరు వంటివి చెప్పండి. ఇవీ వాళ్లను మంచి మార్గంలో నడిచేలా చేసేవే.

◆. మౌనంగా చేసుకుంటూ వెళ్లడం కాదు. 'చూడు.. నీకిది ఇష్టమని గుర్తుంచుకొని మరీ తెచ్చా. నువ్వంటే నాకు చాలా ఇష్టం. అందుకే నీతోనే ఉండాలని ఆడుతోంటే చూడటానికి వచ్చా' అంటూ ప్రేమని మాటల్లో చెప్పండి. భద్రతే కాదు. అన్నీ మనసు విప్పి పంచుకోవడమూ అలవాటు చేసిన వారవుతారు. ◆ చిన్నగా ఉన్నప్పుడు బుగ్గలు గిల్లి ముద్దు చేయడం, ఆడటం లాంటివి చేస్తాం. పెద్దయ్యాక ప్రేమగా దగ్గర కూర్చోబెట్టుకొని మాట్లాడటమే మనేస్తాం. పెద్దవాడివయ్యావ్, ఇంకా చిన్నపిల్లవా అని మనం అన్నా.. చిన్నగా ఉన్నప్పుడే ప్రేమ, పెద్దయ్యాక అమ్మానాన్నలకు నచ్చం అనే అభిప్రాయానికి వస్తారట. రూపురేకలపైనా అసంతృప్తి ఏర్పడుతుందట అప్పుడప్పుడైనా మెచ్చుకుంటూ ఉండటం మరవొద్దు. ❑

# మొక్కలనూ ప్రేమగా..

**పిల్లలనే కాదు. మొక్కలనూ ప్రేమగా పెంచాలంటున్నారు నిపుణులు. ఆరోగ్యంతోపాటు మనసుకు సాంత్వన కలిగించే** ఇండోర్ మొక్కలను పెంచడానికి ఇప్పుడు హ్యాగ్గింగ్ ప్లాంటర్స్ వస్తున్నాయి. అవేంటో చూద్దాం.

మొక్కల పెంపకం మనసుకు హత్తుకొనే అభిరుచిలాంటిది. అందుకే గుండెలకు దగ్గరగా ఉండేలా తొట్టెల తయారీ ఈ ప్లాంటర్స్‌లో కనిపిస్తుంది. స్నేహానికి ప్రతీకగా ఉండే టెడ్డీబేర్ చేతుల్లో తొట్టె కలిసి ఉంటుంది. ఇందులో మట్టి నింపి ఇండోర్‌ప్లాంట్ పెంచాలి. చూడముచ్చటగా ఉండే ఈ తొట్టెను ఇంట్లో ఏ గదిలోనైనా టేబుల్‌పై ఉంచితే చాలు. ఆ గదంతా ప్రేమతో నిండినట్లు అనిపిస్తుంది.


ఒకరికొకరుగా.. తల్లిదండ్రుల ప్రేమను ఆస్వాదిస్తూ పెరిగే పిల్లల్లా ఇరువురి చేతుల మధ్య గాజుతొట్టె అమర్చడం చూడటానికి ప్రత్యేకంగా ఉంటుంది. ఇందులో నీటిని నింపి మనీప్లాంట్ వంటి మొక్కను పెంచాలి. రీడింగ్ టేబుల్ లేదా పడకగదిలో కిటికీకెదురుగా ఎండపడేలా టీపాయిపై ఉంచితే చాలు. ఇరువురి చేతుల్లో ఈ మొక్క ప్రేమతో పెరిగే చిన్నారిలా అనిపించి మనసుకు ఆహ్లాదాన్ని అందిస్తుంది.

సంతోషంతో.. లాఫింగ్‌బుద్ధను పోలి ఉండే ఈ బొమ్మ చేతుల్లో తొట్టె అపురూపంగా కనిపిస్తుంది. ఏదైనా ఇండోర్‌ప్లాంట్‌ను ఇందులో పెట్టి గది మధ్యలో టీపాయిపై ఉంచి చూడండి. ఇల్లంతా సంతోషంతోపాటు సానుకూలత నిండినట్లు ఉంటుంది. ❑



## చెలి చిట్కా

**బొద్దింకలు, పురుగులు తిరిగే చోట లవంగాలను ఉంచితే.. అవి దూరమవుతాయి.**



# క్యాన్సర్లకు అవీ కారణమే !



క్యాన్సర్ రోగుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం అల్ట్రా ప్రాసెస్ట్ ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకోవడమే అని ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్‌కు చెందిన పరిశోధకులు చెబుతున్నారు. ఇందుకోసం వీళ్లు లండన్‌లో రెండు లక్షల మందిని పరిశీలించినప్పుడు-వాళ్లు తీసుకునే ప్రాసెస్డ్ పదార్థాలకీ క్యాన్సర్‌కీ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ప్యాకింగ్ పదార్థాల్లో వాడే ప్రిజర్వేటివ్‌లూ రంగులూ ఫ్లేవర్లూ అన్నీ కలిసి క్యాన్సర్‌కి కారణమవుతున్నాయట. ముఖ్యంగా వీటిల్లో ఉప్పు, పంచదార, కొవ్వులు వంటివి ఎక్కువ ఉంటున్నాయట. అంతేకాదు, ప్యాకేజింగ్‌లోని మైక్రోప్లాస్టిక్ క్యాన్సర్ల సంఖ్య పెరుగుతున్నట్లు గుర్తించారు. అంతేకాదు. అధిక ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన ఆహారపదార్థాల వల్ల కూడా అండాశయ, ఎండోమెట్రియల్ క్యాన్సర్లు వస్తున్నట్లు తేలింది. దీనికితోడు ఇవి ఎక్కువగా తినేవాళ్లు ఆరోగ్య కరమైన గింజలూ పండ్లూ పప్పు ధాన్యాలూ తక్కువగా తింటున్నారు. మొత్తంగా ప్రాసెస్డ్‌ఫుడ్స్ ఎంత ఎక్కువ తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం అంతగా పెరుగుతుంది అంటున్నారు సదరు పరిశోధకులు. ❑

# వంటింట్లో జాగ్రత్తలు

- వంటింటి తలుపు, కిటికీలు వీలైనంత ఎక్కువసేపు తెరిచి ఉంచి గాలీ వెలుతురూ లోనికి ప్రసరించేట్లు చూడండి. లేదంటే బొద్దింకల్లాంటి జీవాలను అవాసమవుతుంది. చెద పురుగు చేరే అవకాశమూ ఉంది.
- వంట నూనెల వల్ల ఏర్పడే జిడ్డు కారణంగా వంటింట్లో దుమ్ము పేరుకుపోతుంది. ఎప్పటికప్పుడు శుభ్రపరచకుంటే ఆనక ఆ మురికి వదిలించడం కష్టమే.
- సామను పెట్టే కప్‌బోర్డ్స్‌లో, వంట గట్టు కింది భాగంలో,సింక్ మూలల్లో తడి చేరకుండా, దుమ్మూ బూజూ పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయండి. లేదంటే క్రిమి కీటకాలూ చేరతాయి.
- సింక్ మూలల్లో, అరల్లో నీటి చెమ్మ ఉందేమో గమనించుకోండి. మూలల్లో సిలికా జెల్ ప్యాకెట్లు ఉంచండి. బొగ్గు ముక్కలను చిన్న మూటలా కట్టి ఉంచినా ఫలితం ఉంటుంది.
- ఖాళీ అయిన పాత్రలను సింక్‌లో నిలవ ఉంచితే అపరిశుభ్రంగా కనిపించడమే కాదు, బొద్దింకలూ వస్తాయి. ఎప్పటికప్పుడు శుభ్రపరిచి తడి లేకుండా ఆరబెట్టేయండి. ఈ మాత్రం సూత్రాలు పాటిస్తే ఇక వంటిల్లు హాయిగా ఉండటం తథ్యం. ❑

# క్యాష్‌రిచ్ లీగ్‌కు దూరం అవుతున్న స్టార్‌క్రికెటర్లు!




**న్యూఢిల్లీ:** అత్యంత అట్టహాసంగా ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023 సీజన్‌లో కొంతమంది స్టార్ ఆటగాళ్లు ఈసీజన్‌లో అదృశ్యం కావడం ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. గత సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ అయిన రిషభ్‌పంత్ రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలయ్యాడు. ఈసీజన్‌కు ఆతడు దూరం అవుతున్నాడు. ఆతని స్థానంలో డేవిడ్‌వార్నర్ కెప్టెన్‌గా వస్తున్నాడు. ఇక వెన్నునొప్పి కారణంగా టీమిండియా స్టార్‌పేసర్ ఆరునెలలుగా దూరంగా ఉన్నాడు. ఆతని స్థానంలోముంబయి జట్టుజోఫ్రా ఆర్చర్ సేవలు అందుకుంటున్నది. వెన్నుగాయంతోనే కోల్‌కత్తాజట్టుకు దూరంగా ఉంటున్న శ్రేయస్ స్థానంలో నితీష్ రాణాను తాత్కాలిక కెప్టెన్‌గా కెకెఆర్ జట్టునియమించింది.

ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకున్న శ్రేయస్ రిస్క్‌చేయదలుచుకలేదు. అందుకే దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇంగ్లండ్ వికెట్‌కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో కాలికి సర్జరీ కారణంగా ఐపిఎల్‌కు దూరం అవుతున్నాడు. పంజాబ్‌జట్టు ఆతడిస్థానంలో మాథ్యూ షార్ట్‌ను ఎంపికచేసింది. ఇక రాజస్థాన్ పేసర్ ప్రసిద్‌కృష్ణకు కూడా వెన్నునొప్పి సమస్య బాధిస్తోంది. ఆతనిస్థానంలో సందీప్‌శర్మను జట్టులోకి తీసుకున్నారుర. అద్భుత సెంచరీతో గత ఏడాది ఆకర్షించిన రజత్‌పటీదార్‌కు ఎడమ మడమ గాయం కారణంగా ఈసీజన్ తొలిమ్యాచ్‌లకు రావడంలతేదు. బెంగళూరులోని ఎన్సీఎలో ప్రస్తుతం శిక్షణలో ఉన్నాడు.

చెన్నై యువపేసర్ ముఖేష్‌చౌదరికూడా గాయాలే బాధిస్తున్నాయి. ఈసీజన్‌కు మిస్సయ్యే ఛాన్స్‌లే ఎక్కువ. జోష్ హేజిల్‌వుడ్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి కూడా దూరం అయ్యాడు. ఐపిఎల్ ఫస్టాఫ్‌కు సైతం రాలేదని అంచనా. ఆర్సీబీ పేసర్స్‌లో ఈతడు కీలక బౌలర్. కివీస్ పేసర్ కైల్ జెమీసన్‌కు కూడా వెన్నుగాయం వేధిస్తోంది. తొమ్మిదినెలలుగా ఆటకు దూరంగా ఉన్నాడు. చెన్నై జట్టు ఆతడిస్థానంలో దక్షిణాఫ్రికా పేసర్ సిసిందాతో ఒప్పందంచేసుకుంది. మోకాలి గాయంతో గ్లెన్‌మాక్స్‌వెల్‌కూడా కొన్ని మ్యాచ్‌లకు రాలేని పరిస్థితి ఉంది.

భారత్‌తో వన్డేసిరీస్‌లోనూ జట్టుతో ఉన్నా రెండు వన్డేల్లోకి రాలేదు. ఆసీస్‌కోచ్‌కూడా వన్డేప్రపంచకప్ నేపథ్యంలో మాక్స్‌వెల్ రిస్క్‌చేయడం మంచిది కాదని వ్యాఖ్యానించాడు. దీనితో ఆతడు సైతం ఐపిఎల్‌కు దూరం అవుతాడని అంచనా.

## ఆరెంజ్ ఆర్మీకి కెప్టెన్‌గా భువనేశ్వర్‌కుమార్



**ముంబయి:** క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్నఐపిఎల్ 2023 సీజన్‌కు మరో 24 గంటల్లో తెరలేస్తోంది. మార్చి 31న అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌తో ఈ ధనాధన్ లీగ్‌ప్రారంభం అవుతోంది. ఐపిఎల్ తొలిమ్యాచ్‌లకు దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాళ్లు దూరం అవుతున్నారు. దక్షిణాఫ్రికా నెదర్లాండ్ జట్లమధ్య వన్డేసిరీస్‌నేపథ్యంలో ప్రొటీస్ స్టార్ ఆటగాళ్ల మార్‌క్రమ్, డేవిడ్ మిల్లర్, రబాడ, మగాల, డికాక్, నోర్జేలు ఐపిఎల్ తొలిమ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చేవీలులేదు. ఈ ఏడాది ఐపిఎల్ సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా ఐడెన్‌మార్‌క్రమ్ ఎంపికయిన సంగతి తెలిసిందే. అయితే ఎస్సార్‌హెచ్ తొలి మ్యాచ్‌కు మార్‌క్రమ్ దూరం కానున్నాడు. ఐపిఎల్ 2022లో ఎస్సార్‌హెచ్ తమ తొలిమ్యాచ్‌లో ఏప్రిల్‌రెండున హైదరాబాద్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. ఈమ్యాచ్‌కు మార్‌క్రమ్ గైర్హాజరు నేపథ్యంలో ఎస్సార్‌హెచ్‌కెప్టెన్‌గా వెటరన్‌పేసర్ భువనేశ్వర్‌కుమార్ కెపన్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. గతంలోకూడా కొన్ని మ్యాచ్‌ల్లో ఆరెంజ్ ఆర్మీ సారథిగా భువీ వ్యవహరించాడు. అలాగే గత కొన్ని సీజన్‌లనుంచి ఎస్సార్‌హెచ్‌జట్టులో కీలక సభ్యుడుగా భువీ కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ఆతడికి జట్టుపగ్గాలు అప్పగించేందుకు ఆరెంజ్‌టీమ్ మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.

## తొలిమ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌కు మొత్తం రంగం సిద్ధం అయింది. శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న గుజరాత్ టైటాన్స్ చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌తో ఈ క్యాష్‌రిచ్‌లీగ్‌కు తెరలేవనుంది. అయితే తొలిమ్యాచ్‌కు ముందు చెన్నై సూపర్‌కింగ్స్ ఊహించని షాక్ తగిలింది. ఆజట్టు కెప్టెన్ ఎంఎస్‌ధోనీ గుజరాత్‌జట్టుతోజరిగే తొలి మ్యాచ్‌కు గాయం కారణంగా దూరం కానున్నట్లు వార్తలొస్తున్నాయి. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ధోనీ ఎడమకాలికి గాయమైనట్లు తేలింది. ఈక్రమంలో ఆతడికి తొలిమ్యాచ్‌కు విశ్రాంతి ఇవ్వాలని సిఎస్కే వైద్యబృందం సూచించింది. ఒకవేళ ధోనీ దూరం అయితే బెన్‌స్టోక్స్ లేదా రుతురాజ్ గైక్వాడ్‌లలో ఒకరిని చెన్నై కెప్టెన్‌గా తొలిమ్యాచ్‌కు నియమించే అవకాశం ఉంది. సీనియర్ అయిన బెన్‌స్టోక్స్‌కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సిఎస్కే తుదిజట్టులో డేవాన్‌కానేఉ్వ కీపర్‌గా వ్యవహరిస్తారు. రుతురాజ్ గైక్వాడ్, అజింక్య రహానె, మొయిన్ ఆలీ, శివందూబే, అంబటిరాయుడు, బెన్‌స్టోక్స్, రవీంద్రజడేజా, దీపక్ చాహర్, ముఖేష్ చౌదరి, మతీషా పతిరనాలు ఉంటారు.

## ద్రోన్లసాయంతో ఐపిఎల్ లేజర్ షో చిత్రాలు

### ఆరంభ వేడుకలకోసం భారీ ఏర్పాట్లు



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ఆరంభ వేడుకలకోసం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ ఈస్టేడియంలో భారీ ఎత్తున ఏర్పాట్లుజరుగుతున్నాయి. శుక్రవారం ఇదే స్టేడియంలో గుజరాత్, చెన్నై జట్ల తొలిమ్యాచ్‌జరుగుతోంది. ఈమ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభం అవుతున్నది. ఈ మ్యాచ్‌కంటేముందే సాయంత్రం ఆరుగంటలకు ఐపిఎల్ వేడుకలు ప్రారంభం అవుతాయి. వేడుకల్లో స్టార్ హీరోయిన్ తమన్నా భాటాయి మెరుపులు మెరిపిస్తోంది. డ్రోన్లసాయంతో ఐపిఎల్ ట్రోఫీ చిత్రం ఆకాశంలో కనిపించేలా ఏర్పాట్లుచేస్తున్నారు. ఇపుడు ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది. ఈ విడియోచూసిన ఫ్యాన్స్ ఆరంభవేడుకలపై ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. రెండేళ్ల తర్వాత మళ్లీ ఐపిఎల్ హోం, అవే పార్మాట్లలోజరుగుతోంది. కరోనా కారణంగా 2019తర్వాత ఈఫార్మాట్‌లో అసలు మ్యాచ్‌లు జరగలేదు. యుఎఇలోని కొన్ని మ్యాచ్‌లు జరిగి తేగత ఏడాది కేవలం ఎంపికచేసిన రెండుమూడు వేదికల్లోనే సీజన్ అంతా జరిగింది. అలాంటిది ఇపుడు మళ్లీ ఆయా జట్లన్నీ తమ హోం స్టేడియాలకు చేరడంతో అభిమానులు సంబరపడుతున్నారు. చెన్నై, ఆర్సీబీ తదితర జట్లుకూడా సొంత స్టేడియాల్లోప్రాక్టీస్ సెషన్లునిర్వహించగా చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఆరంభ వేడుకల్లో బాలివుడ్ స్టార్లుమెరుస్తారని అంచనా. స్టార్‌స్పోర్ట్స్‌ఓపాటు జియోసినిమాలోకూడా ప్రత్యక్షప్రసారం అవుతున్నాయి.



## ఐపిఎల్ కెప్టెన్లందరూ ఒకే వేదికపైకి!


**అహ్మదాబాద్:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 సీజన్‌ప్రారంభానికి ముందురోజు గురువారం మోతేరా స్టేడియంలో మొత్తం పది మ ందిజట్ల కెప్టెన్లుమీడియాకు కనిపించారు. సన్‌రైజర్స్ కెప్టెన్ ఆడెన్‌మార్‌క్రమ్, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మలు ఈ మీడియా మీట్‌కు రాలేదు. దక్షిణాఫ్రికా టి20 జట్టుకెప్టెన్‌గా ఉన్న మర్‌క్రమ్ సొంతగడ్డపై వెస్టిండీస్‌తో మూడు టి20ల సిరీస్ ఆడాడు. ఐపిఎల్‌లో ఫస్టాఫ్ కొంత ఆలశ్యంగా వస్తాడని అంచనా. ఆతని స్థానంలో వైస్‌కెప్టెన్ భువనేశ్వర్‌కుమార్ వచ్చాడు. చెన్నై కెప్టెన్ మహీంద్రసింగ్‌ధోనీ, ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్‌డుప్లెసిస్, ఎల్‌ఎస్జీ కెప్టెన్ కెఎల్‌రాహుల్; గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్య, రాజస్థాన్ రాయల్స్ జట్టుకెప్టెన్ సంజూశాంసన్; పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్, కెకెఆర్‌కెప్టెన్ నితీష్‌రాణా, ఎస్సార్‌హెడ్ కెప్టెన్‌గా భువనేశ్వర్‌కుమార్, ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్లతో బిసిసిఐ, ఐపిఎల్ నిర్వాహకులు సమావేశం ఏర్పాటుచేసారు. అనంతరం కెప్టెన్లందరూ మీడియాకు ఫోజులిచ్చారు.

## కామెంట్రీ బాక్స్‌లోకి డికె ఎంట్రీ!



**ముంబయి:** టీమిండియా వెటరన్ వికెట్‌కీపర్ దినేష్‌కార్తీక్‌కు బంపర్ ఆఫర్ వచ్చింది ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో వ్యాఖ్యాతగా వ్యవహరించే ఛాన్స్ వచ్చింది. ఈ ఏడాదిజరిగే ఈసిరీస్‌కోసం స్కై క్రికెట్ ఛానెల్ తరపున కార్తీక్ వ్యాఖ్యా బాక్స్‌లో ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ విషయం డికెనే స్వయంగా వెల్లడించాడు. ఈసిరీస్‌లో కార్తీక్‌తో పాటు ఇయాన్‌మోర్గాన్, కెవిన్ పీటర్సన్; రిక్కీపాంటింగ్; మార్క్ టేలర్,కుమారసంగక్కర, మెల్‌జోన్స్, ఇయాన్‌వార్డ్, నాసిర్ హుస్సేన్, అథెర్టన్,మార్క్‌బౌచర్, ఆండ్రూ స్ట్రాస్ వ్యాఖ్యాతలుగా ఉన్నారు. కాగా భారత్‌నుంచి ఈ సిరీస్‌లో కామెంట్రీ చేయబోతున్నది కార్తీక్ ఒక్కడే. దీనిపైదినేష్ స్పందిస్తూ2023 యాషెస్‌కామెంట్రీ ప్యానెల్‌లో భాగం అవుతున్నానని, దిగ్గజాలతో కలిసి వ్యాఖ్యాతగా వ్యవహరించే ఛాన్స్ రావడం సంతోషంగా ఉందని, స్కైక్రికెట్‌కు ధన్యవాదాలని కార్తీక్ ట్వీట్‌చేసాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో కూడా కార్తీక్ కామెంటేటర్‌గా వ్యవహరించాడు. జాతీయ జట్టులో కాకుండా వ్యాఖ్యాతగా కొనసాగుతూ ప్రస్తుతం ఐపిఎల్‌కు సిద్ధం అవుతున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గత సీజన్‌లో ఫినిషర్‌గా కార్తీక్ చెలరేగాడు. ఆర్సీబీ తొలిమ్యాచ్‌లో బెంగళూరు వేదికగా ముంబయి ఇండియన్స్‌తో ఏప్రిల్ రెండోతేదీ పోటీపడుతుంది.

## ఉద్యోగుల పెట్టుబడులపై కేంద్రం కొత్త ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, మార్చి 30:** అఖిల భారత సర్వీస్‌లలో ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఒక కేలండర్ ఇయర్‌లో స్టాక్స్, షేర్లు, ఇతర పెట్టుబడి సాధనాల్లో చేసే లావాదేవీల విలువ ఆరు నెలల మూల వేతనం కంటే అధికంగా ఉంటే ఆ వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అఖిల భారత సర్వీసు నిబంధనలలోని రూల్ 16(4) ప్రకారం యేటా వెల్లడించే వివరాలకు తాజాగా సమర్పించాల్సిన సమాచారం అదనమని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిబంధనలు ఐఎఎస్, ఐపిఎస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లలో ఉన్న వారందరికీ వర్తిస్తాయని తెలిపింది. రూల్ 14(1) ప్రకారం, అఖిల భారత సర్వీసుల్లో ఉన్న ఏ వ్యక్తీ స్టాక్, షేర్, ఇతర ఇన్వెస్ట్‌మెంట్ సాధనాలపై ఊహాజనిత పెట్టుబడులు పెట్టడం సరికాదని గుర్తుచేసింది. తరచూ స్టాక్స్, షేర్లు, ఇతర సెక్యూరిటీల్లో క్రమవిక్రయాలు ఊహాజనిత మదుపుగానే భావించాల్సి ఉంటుందని తెలిపింది. మరో వైపు షేర్లు, సెక్యూరిటీలు, డిబెంచర్లు వంటివి చరాస్తుల కిందకు వస్తాయని గుర్తుచేసింది. వీటిలో వ్యక్తిగత లావాదేవీల విలువ రెండు నెలల మూల వేతనం కంటే అధికంగా ఉంటే ఆ వివరాలను కూడా రూల్ 16(4) ప్రకారం, సంబంధిత అధికారులకు తెలియ చేయాలని తెలిపింది. లావాదేవీ పూర్తయిన నెల రోజుల వ్యవధిలో సమాచారం అందచేయాల్సి ఉంటుందని పేర్కొంది.

## అన్‌ఎకాడమీలో మళ్లీ లేఆఫ్‌లు


**ముంబై, మార్చి 30:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార మంద గమనం వల్ల దిగ్గజ కంపెనీలు కూడా అల్లాడి పోతున్నాయి. వారి వద్ద బిలియన్ల కొద్ది డాలర్ల నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ ఖర్చులు తగ్గింపు కోసం చర్యలు చేపడుతూ ఉద్యోగులను ఇళ్లకు పంపిస్తున్నాయి. ఇదే క్రమంలో స్టార్టప్ కంపెనీల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. దేశంలోని స్టార్టప్ కంపెనీలు నిధుల కొరతనను భారీగా ఎదుర్కొంటున్నాయి. ఫండింగ్ వింటర్ కారణంగా వెంచర్ కేపిటలిస్ట్స్ నుంచి నిధులు నిలిచిపోగా, ఉన్న నిధులను



వీలైనంత ప్రభావవంతంగా ఉపయోగించాలని స్టార్టప్ కంపెనీలు ఆలోచిస్తున్నాయి. వీటన్నింటి కంటే ముఖ్యమైనది వ్యాపారాలను లాభదాయకంగా మార్చాలని పెట్టుబడిదారుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి కంపెనీలకు కఠిన నిర్ణయాల వైపు నడుపుతున్నాయి. ఈ క్రమంలో ఎడ్‌టెక్ స్టార్టప్ అన్ ఎకాడమీ గురువారం మరో రౌండ్ లేఆఫ్‌లను ప్రకటించింది. తాజా రౌండ్ ద్వారా 12శాతం మంది ఉద్యోగులను సంస్థ తగ్గించింది. తన ప్రధాన వ్యాపారాన్ని లాభదాయకంగా మార్చేందుకు ప్రతిఅడుగు సరైన దశలో వేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం ఉన్నది సరిపోదని, మరిన్ని చర్యలు అవసరమని తెలిపింది. ఈ క్రమంలో దురదృష్టవశాత్తు మరొక కష్టమైన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందంటూ 12శాతం ఉద్యోగుల తొలగింపుపై కంపెనీ సహవ్యవస్థాపకుడు గౌరవ్‌ముంజాల్ నోట్ ద్వారా తెలిపారు. గత యేడాది కంపెనీ ఆగస్టులో 350 మందిని తొలగించింది. కరోనా సమయంలో బాగా కొనసాగిన ఆన్‌లైన్ ఎడ్‌టెక్ కంపెనీల వ్యాపారం పరిస్థితులు తిరిగి నార్మల్ కావడంతో గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. జూన్‌లో 150మందిని, ఏప్రిల్‌నెలలో కాంట్రాక్ట్‌ప్రాతిపదికన నియమించబడిన 600 మంది ఉద్యోగులను కూడా తొలగించింది. ఇటీవల తొలగించబడిన ఉద్యోగులకు రెండు నెలల జీతాన్ని పరిహారంగా చెల్లించడంతో పాటు యేడాది పాటు హెల్త్ ఇన్సూరెన్స్, ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ సపోర్ట్ వంటి ప్రయోజనాలను అందించింది.

## పనిచేయని పిఎఫ్ ఖాతాల్లో రూ.4,928 కోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 30:** ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నమోదైన ఖాతాల్లో ఇన్‌యాక్టివ్ స్థితిలో ఉన్న వాటిలో పెద్దఎత్తున నిధులు పేరుకు పోయాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. అలా 2022 మార్చి 31 నాటికి దాదాపు రూ.4,927.7 కోట్లు పోగుపడ్డాయని లోక్‌సభలో ఓ ప్రశ్నకు బదులిస్తూ వెల్లడించారు. అయితే ఇన్‌యాక్టివ్ ఖాతాలన్నింటికీ కచ్చితమైన హక్కుదారులున్నారని పేర్కొన్నారు. ఇపిఎఫ్ కింద నమోదైన ఉద్యోగులు తమ వేతనంలో 12 శాతాన్ని పిఎఫ్ ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ ఖాతాల్లో వరుసగా 36 నెలల పాటు ఎలాంటి జమలు లేకపోతే, వాటిని ఇన్‌యాక్టివ్ ఖాతాలుగా పరిగణిస్తారు. పనిచేసే కంపెనీ నుంచి నిష్క్రమించిన తర్వాత మూడేళ్ల వరకు నిధులను ఉపసంహరించుకోకపోయినా, ఆ ఖాతాలను కూడా ఇన్‌యాక్టివ్‌గా గుర్తిస్తారు. అయితే ఖాతాల్లో ఉండే నిధులకు మాత్రం వడ్డీ జమ అవుతూనే ఉంటుంది.



## హోండా నుంచి రెండు ఎలక్ట్రికల్ స్కూటర్లు

**న్యూఢిల్లీ, మార్చి 30:** హోండా మోటార్ సైకిల్‌అండ్ స్కూటర్ ఇండియా సంస్థ ఇప్పటి వరకు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లోకి అడుగుపెట్టలేదు. పోటీ సంస్థలైన టివిఎస్, బజాజ్ చేతక్, హీరో మోటోకార్ప్, ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తున్నాయి. మారుతున్న వినియోగధోరణులకు అనుగుణంగా హోండా కూడా ఎలక్ట్రిక్‌టూవీలర్లను తీసుకొచ్చే ప్రాజెక్టుపై పనిచేస్తోంది. 2023-24లో రెండు ఎలక్ట్రిక్ టూవీలర్లను భారతమార్కెట్లోకి ప్రవేశపెట్టనున్నట్లు హోండామోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రకటించింది. ఈ రెండూ స్వాపబుల్ బ్యాటరీతో వస్తాయని తెలిపింది. అంటే ఇంట్లో గంటల తరబడి రీచార్జ్ పెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. బ్యాటరీ చార్జింగ్ చివరికి వచ్చినప్పుడు సమీపంలోని కేంద్రం వద్దకు వెళ్లి రీచార్జ్ అయిన బ్యాటరీతో మార్చుకోవచ్చు. భారత్‌లో తాము మధ్య శ్రేణి ఎలక్ట్రిక్ టూవీలర్లను తెస్తామని హోండా తెలిపింది. 2030 నాటికి యేటా 10 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సామర్థ్యాన్ని చేరుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. కర్ణాటకలోని నరసపురలోని ప్లాంట్‌లో ఎలక్ట్రిక్‌వాహనాలను తయారు చేయనుంది. వీటిని దేశీయ మార్కెట్‌తోపాటు, విదేశీ మార్కెట్లకూ ఎగుమతి చేయనుంది. స్వాపబుల్ బ్యాటరీతో స్కూటర్లను తెచ్చినప్పటికీ, వాటిని ఇంట్లో చార్జ్ చేసుకునే ఆప్షన్ కూడా ఉంటుంది.



## సిఇఒల తయారీ 'ఫ్యాక్టరీగా ఇన్ఫోసిస్'!

**ముంబై, మార్చి 30:** ప్రతీ కంపెనీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకత్వ పాత్రలో ఉండేవారు కీలక పాత్ర పోషిస్తుంటారు. సంస్థ ఎదుగుదలకు వారు తీసుకున్న నిర్ణయాలు చాలా కీలకమైనవిగా ఉంటాయి. పైగా సిఇఒ శక్తి సామర్థ్యాలను ఉపయోగించే తీరు ఆ కంపెనీ భవితవ్యాన్ని నిర్దేశిస్తుంది. చాకుల్లాంటి సిఇఒలను ప్రపంచ కంపెనీలకు అందించే ఒక మెగా ఫ్యాక్టరీగా భారత టెక్ కంపెనీ ఇన్ఫోసస్ ఇటీవల అవతరిస్తోంది. ఈ కంపెనీలో కీలక పాత్రలను నిర్వహించిన సీనియర్ ఉద్యోగులు ప్రస్తుతందేశవిదేశాల్లోని చాలా కంపెనీలకు రథసారధులుగా మారడం కంపెనీకి కూడా మంచి పేరును తెచ్చిపెడుతోంది. ఈ నెల ప్రారంభంలో ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి టెక్ మహీంద్రా సిఇఒ పదవీని చేపట్టడానికి రాజీనామా చేసిన విషయంవిదితమే. దీనికిముందు జనవరిలో కంపెనీ మాజీ ప్రెసిడెంట్ రవి కుమార్ కాగ్నిజెంట్ సిఇఒ అయ్యేందుకు కంపెనీని వీడారు. ప్రస్తుతం కంపెనీ సిఇఒగా ఉన్న సలీల్ పరేఖ్ కాంట్రాక్టును ఇన్ఫోసిస్ మరో 5యేళ్ల పాటు పొడిగించింది. అయితే ఈ పొడిగింపుకు ముందు కంపెనీని వీడిన ఇద్దరు సీనియర్లు గతంలో ఇన్ఫోసిస్ సిఇఒ పదవికీ అర్హులుగా రేసులో ఉన్నారు. గతంలో కూడా కంపెనీని వీడిన సీనియర్లు చాలా మంది ప్రత్యర్థి సంస్థలకు సారధ్యం వహిస్తున్నారు. ఉత్తమ మేనేజ్‌మెంట్, మంచిపరిపాలన కంపెనీలో ఉన్నందున ఇన్ఫోసిస్‌నుంచి ఎక్కువసంఖ్యలో మంచి లీడర్లు తయారవుతున్నారు. జోషి, కుమార్ విస్తృత స్థాయి పాత్రలను నిర్వహించినప్పటికీ, దానిని భర్తీ చేయడానికి ఇన్ఫోసిస్‌కు 'బలమైన నాయకత్వ బెంచ్' ఉందని నిపుణులు గమనించారు. ఇన్ఫోసిస్‌లోని లీడర్‌షిప్ టాలెంట్‌ను పరిశ్రమ బాగా గుర్తించింది.

## ఫండ్స్‌పై సెబి కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, మార్చి 30:** పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు సెబి ఎప్పుడూ ప్రయత్నిస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా నిబంధనలు మారుస్తూ, పలు కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువస్తుంది. ఈ మధ్య మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో వాటికి సంబంధించిన ఓ విషయంపై సెబి అప్‌డేట్ ఇచ్చింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇన్వెస్టర్స్ సాధారణంగా ఇ-వాలెట్లను వినియోగిస్తుంటారు. అయితే ఇవి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన కెవైసి నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సెబి ఆదేశించింది. మే 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ ప్రకటించింది. మే 8, 2017న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఓ సర్క్యులర్ జారీ చేసింది. మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసేందుకు ఇ-వాలెట్లను అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఒక ఆర్థిక సంవత్సరంలో 50వేలలోపు వీటి ద్వారా పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. యువతను సేవింగ్స్ వైపు ఆకర్షించడానికి, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి చేపట్టిన చర్యల్లో ఇదొక భాగం. మ్యూచువల్ ఫండ్స్ అనేవి అనేక మంది పెట్టుబడిదారుల నుంచి నిధులు సేకరిస్తాయి. వీటిని తిరిగి స్టాక్స్, బ్యాండ్స్, మనీ మార్కెట్ వంటి ఇన్వెస్ట్‌మెంట్ సాధనాల్లో పెట్టుబడులుగా పెడతాయి. తద్వారా సంపదను పెంచుకుంటాయి. అయితే గృహాల్లోని సేవింగ్స్‌ను కూడా మార్కెట్లోకి తరలించే విధంగా ప్రస్తుత విధానాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సెబి భావిస్తోంది.

## వాణిజ్యం

### ఏప్రిల్ 1 నుంచి మారనున్న పన్ను రూల్స్

**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2023 ప్రకారం ఆదాయపు పన్ను వ్యవస్థలో కొన్ని కీలక మార్పులు రాబోతున్నాయి. ఇవి ఏప్రిల్ 1, 2023నుంచి అమల్లోకి వస్తాయి. పన్ను చెల్లింపుదారులు ఈ కీలక మార్పుల గురించి తప్పక తెలుసుకోవాల్సి ఉంది. బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పన్ను లిమిట్స్ శ్లాబ్ రేట్ల విషయంలో మార్పులను ప్రకటించింది. అలాగే కొత్త పన్ను విధానం కింద రూ.7 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. దీనికి తోడు రూ.7 లక్షలు దాటి స్వల్పంగా ఆదాయం పొందినప్పుడు కూడా ఊరట లభించే



విధంగా కూడా ఇటీవల ప్రకటించింది. అన్నింటి కంటే ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే కొత్త పన్ను విధానాన్ని కేంద్రం డీఫాల్ట్ టాక్స్ ఫైలింగ్ సిస్టమ్‌గా మార్చుతున్నట్లు ప్రకటించింది. రూ.15.5 లక్షల కంటే ఎక్కువ వార్షికఆదాయం కలిగి ఉంటేవారికి రూ.52,500 స్టాండర్డ్ డిడక్షన్ కింద లభించనుంది. అలాగే కొత్త పన్ను విధానంలో పన్ను రహిత ఆదాయం శ్లాబ్ రేటును రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. రూ.15 లక్షల కంటే ఎక్కువ వార్షిక వేతనం ఉన్నవారికి 30శాతం పన్ను రేటు, జీతం ఉన్న ఉద్యోగులకు టిడిఎస్ తగ్గింపు వంటివి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇదే సమయంలో పాత పన్ను విధానం కూడా పన్ను చెల్లింపుదారులకు అందుబాటులోనే ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించారు. భౌతిక బంగారాన్ని ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్‌గా మార్చుకోవడం లేదా రిసీట్‌లను గోల్డ్‌గా మార్చుకోవడాన్ని సెబి అధీకృత వ్యాల్ట్ మేనేజర్ ద్వారా చేసినట్లయితే వాటిపై ఏప్రిల్ 1 నుంచి ఎలాంటి పన్ను ఉండబోదు. రూ.5 లక్షల కంటే ఎక్కువ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం నుంచి వచ్చే ఆదాయం కూడా పన్ను పరిధిలోకి వస్తుంది. సాధారణ నివాసితులు రూ.50వేల కంటే ఎక్కువ బహుమతులు పొందితే అవి పన్ను పరిధిలోకి వస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.